ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

26.6.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 26 | పేజీలు : 19 Pages : 19 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana




రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789

# నేటి నుంచి బోనాల సందడి

## నెలరోజుల పాటు బోనాల జాతర

జంటనగరాల్లో తొలిబోనం గోల్కొండతో ప్రారంభం




# తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం

- అదనపు కలెక్టర్లు పాఠశాలలను సందర్శించాలి
- కొత్తగా చేరుతున్న పిల్లలకు అనుగుణంగా సౌకర్యాల కల్పన
- అధికారులకు సూచించిన సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ :** తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాల్యంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు.

మిగతా 2 లో

# సెప్టెంబర్ 30 డెడ్‌లైన్





## స్థానిక సంస్థల ఎన్నికలపై తొలగిన అనిశ్చితి


తెలంగాణలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 90 రోజుల్లో ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 30 రోజులు సమయం కావాలని ప్రభుత్వం కోరింది.. ఎలక్షన్ కమిషన్ 60 రోజుల సమయం కోరింది. ఈ సందర్భంగా ప్రభుత్వం, ఎన్నికల సంఘం అభ్యర్థనలను పరిగణలోకి తీసుకున్న జస్టిస్ మాధవి బెంచ్ ధర్మాసనం మూడు నెలల్లో ఎన్నికలను నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొంది.

### మూడు నెలల్లో ఎన్నికల నిర్వహణ పూర్తి చేయండి

### రాష్ట్ర ఎన్నికలసంఘానికి తెలంగాణ హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్ :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న అ నిశ్చితి తొలగింది. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సెప్టెంబర్ 30లోగా తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. కొంత కాలంగా గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ స్థానాలకు ఎన్నికలు జరగ కపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తపరు స్తున్నారు. ఈ అంశంపై ఆరుగురు మాజీ సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు. వా రు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అనంతరం హైకోర్టు ఈ తీర్పును వెల్లడించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వ తరఫున న్యాయవాదులు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడానికి కనీసం మరో 30 రోజుల గడువు అవసరం అని తెలపడంతో హైకోర్టు ఆ అభ్యర్థనని పరిగణనలోకి తీసుకుంది. దీనితో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఎన్నికల నిర్వహణకు మరో 60 రోజులు కావాలన్న రాష్ట్ర ఎన్నికల సంఘం అభ్యర్థనకు కూడా కోర్టు అంగీకారం తెలిపింది. దీనివల్ల కలిపి గరిష్ఠంగా 90 రోజుల లోపుల ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనితో, 2025 సెప్టెంబర్ 30వ తేదీ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై పడనుంది.

మిగతా 2 లో



### హైకోర్టు తీర్పు మేరకు ఎన్నికలు నిర్వహించాలి

- ఇంతకాలం ఎన్నికలు దాటవేయడం సరికాదు
- బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్



02

### ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కొత్త విషయాలు

- ఏకంగా 4013 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్
- అందులో 618 మంది పొలిటికల్ లీడర్లు
- త్వరలో మరింత మందికి సిట్ నోటీసులు



02




### కేసీఆర్ దమ్ముపై మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు

ఎమ్మెల్సీ కవిత

03

### బహిరంగ చర్చకు ఎక్కడికి రావాలి

సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్

03




# ఇదొక 'ఫేక్ న్యూస్' ముఠా!

- 'నేటి సాక్షి'ని ఇరికించబోయి.. ఇరుక్కున్న 'బ్లాక్ మెయిల్ టీం'?
- 'నేటి సాక్షి' యాజమాన్యానికి 'బెదిరింపు కాల్'
- 'ఎడిటర్'కు, నేటి సాక్షిలో పనిచేయని విలేకరి పేరిట 'లీగల్ నోటీసు'లు
- రూ.10 లక్షల దావా.. రంగంలోకి దిగిన 'ఎడిటర్ టీం'
- తనదైన శైలిలో విచారణ.. పలువురు ఫేక్‌గాళ్ల గుర్తింపు
- 'కాగజ్ నగర్' పోలీసులకు ఎడిటర్ ఫిర్యాదు


05

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
2 హైదరాబాద్ గురువారం 26 జూన్ 2025

# డెడ్‌లైన్ సెప్టెంబర్ 30

మొదటి పేజీ తరువాయి

స్థానిక పాలన లోపిస్తున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ప్రజాప్రతినిధులు లేని పాలన వల్ల గ్రామీణాభివృద్ధి ఇబ్బందిగా మారుతుందని పిటీషనర్లు కోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలలో నూతన అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం, పథకాల అమలు జాప్యం కావడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారు కోర్టుకు విన్నపించుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. గ్రామపంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డుల విభజన పక్రియ పూర్తి చేయాలని ఆదేశిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం తీర్పు వెలువరించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు 2024 జనవరి 30వ తేదీతో ముగిసినా ఎన్నికల నిర్వహణలో జాప్యం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ప్రశ్నించింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడాన్ని సవాలు చేస్తూ పలువురు మాజీ సర్పంచులు దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన జస్టిస్ టి.మాధవిదేవి తీర్పు ఇచ్చారు. తొలుత పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసినా.. ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించింది. ఇది రాజ్యాంగ, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధం. ప్రత్యేక అధికారులు ఇతర విధుల్లో ఉండటంతో ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులు సమకూరు స్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో పలువురు సర్పంచులు సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారు. ప్రస్తుతం ఆ నిధులు అందక ఇబ్బందులుపడుతున్నారు. వివిధ పథకాల కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడంలేదు. వెంటనే ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి. లేకుంటే పాత సర్పంచులకే బాధ్యతలు అప్పగించాలి‘ అని కోరారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల పక్రియ చేపట్టాల్సి ఉందన్నారు. ఈ పక్రియ పూర్తికావడానికి మరో నెల రోజుల గడువు అవసరమని కోరారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఎన్నికల నిర్వహణపై గతంలో ఒకసారి హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది పూర్తికాగానే ఎన్నికల పక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపాక.. పక్రియ పూర్తి చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున... ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. న్యాయవాది సమాధానమిస్తూ.. రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు.




## ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కొత్త విషయాలు

**హైదరాబాద్, జూన్ 25:** ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకు కొత్త విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా 2023 నవంబర్ 15 నుంచి నవంబర్ 30 వరకు భారీగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఏకంగా 4013 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ చేసినట్లుగా ప్రణీత్ రావు అండ్ టీమ్ అంగీకరించారు. అందులో 618 మంది పొలిటికల్ లీడర్ల ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలుస్తోంది. 618 మందిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ , పారిశ్రామిక వేత్తలు, జర్నలిస్టులు ఉన్నారు. రేవంత్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు, బండి సంజయ్ ఆయన కుటుంబ సభ్యులు, ఈటెల రాజేందర్ ఆయన కుటుంబ సభ్యులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన కుటుంబ సభ్యులతో పాటు అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు గుర్తించారు. త్వరలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం , మర్రి శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి , మర్రి జనార్ధన్ రెడ్డి, తాటి కొండ రాజయ్యలకు సిట్ నోటీసు ఇవ్వనుంది. ఐఏఎస్‌లు రోనాల్డ్ రాస్, గౌతంల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయి. మొత్తం 618 మంది స్టేట్‌మెంట్లను కూడా పోలీసులు రికార్డ్ చేయనున్నారు. ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్ రికార్డింగ్‌లు పూర్తి అయ్యాయి. ఇప్పటి వరకు కేవలం 2023 నవంబర్ నెలకు సంబంధించిన ఫోన్ ట్యాపింగ్ డాటా మాత్రమే విచారణ అధికారుల వద్ద ఉంది. మిగిలిన డాటా మొత్తం కూడా ధ్వంసం అయిన విషయం తెలిసిందే. 618 మంది ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి ఆధారాలను బట్టి ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్లను రికార్డు చేయగా.. మరికొంత మంది స్టేట్‌మెంట్లను కూడా రికార్డు చేయనుంది సిట్. ఇంతటి సంచలనమైన కేసును సీబీఐకు అప్పగించాలని, సీబీఐ విచారణలోనే అసలు వాస్తవాలు బయటకు వస్తాయని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ కేసులో ఎవరి పాత్ర ఉన్నా వదిలిపెట్టేది లేదని, విచారణలో ఎవరి ప్రమేయం ఉన్నా అరెస్ట్ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అయితే ఇప్పటి వరకు అధికారుల వరకు మాత్రమే విచారణ, అరెస్టులు జరుగగా.. అధికారుల వెనక ఉన్న అప్పటి బీఆర్ఎస్ నేతలు ఎవరనేది మాత్రం దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది. మరోవైపు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, డీసీసీ లీగల్ సెల్ చైర్మెన్ దేవరాజు గౌడ్‌కు సిట్ బృందం నుంచి ఫోన్ వచ్చింది. దీంతో ఈరోజు బుధవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన పీఏ కరుణాకర్ రెడ్డి, డ్రైవర్ అశోక్, కాంగ్రెస్ నాయకులు అరవింద్ సిట్ ముందు వాంగ్మూలం ఇవ్వనున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో పలుమార్లు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఇంటిపై పోలీసుల రైడింగ్ కూడా జరిగింది.

## మెట్రోపై కేంద్రం నిర్లక్ష్యం

### కేబినేట్‌లో చర్చించకపోవడం విచారకరం

### ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**న్యూఢిల్లీ, జూన్ 25:** హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. అనేక పర్యాయాలు కేంద్రమంత్రులను, ప్రధానిని కలిసి సిఎం విన్నవించినా ఆమోదం దక్కకపోవడం విచారకరమన్నారు. తాజాగా కేబినేట్‌లో ఈ అంశం చర్చించక పోవడం తెలంగాణకు తీరని అన్యాయమని భావిస్తున్నామని అన్నారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ముగ్గురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు కుమారస్వామి, పీయూష్ గోయల్, శ్రీపాద యశోనాయక్‌లను కలిసిన శ్రీధర్‌బాబు.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించిన భూముల అంశంపై చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రధాని, కేంద్రమంత్రిని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్‌లో మెట్రోకు అనుమతి వస్తుందని భావించామన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

## సురక్షితంగా తిరిగొచ్చిన ఫాల్కన్-9

**న్యూఢిల్లీ, జూన్ 25:** ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి నలుగురు వ్యోమగాములను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి తీసుకెళ్లిన స్పేస్‌ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ భూమికి సురక్షితంగా తిరిగి వచ్చింది. ప్రయోగం చేపట్టిన ఎనిమిది నిమిషాల్లోనే ఈ రాకెట్ భూమికి చేరింది. వ్యోమగాములతో కూడిన క్రూ డ్రాగన్ క్యాప్సూల్ ఐఎస్ఎస్‌కు వెళ్లే మార్గంలో నిర్ణీత సమయానికి ఫాల్కన్ 9 రాకెట్ నుంచి విడిపోయింది. అనంతరం ఫాల్కన్ రాకెట్ తిరిగి సురక్షితంగా భూమికి చేరింది. ఈ క్యాప్సూల్ దాదాపు 28 గంటల పాటు ప్రయాణించి రేపు సాయంత్రం 4 గంటల ప్రాంతంలో భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఐఎస్ఎస్ కు చేరుకుంటుంది. సాయంత్రం 4:30 గంటలకు ఐఎస్ఎస్‌తో అనుసంధానమవుతుందని స్పేస్‌ఎక్స్ శాస్త్రవేత్తలు తెలిపారు. స్పేస్‌ఎక్స్ కంపెనీ తయారుచేసిన ఈ ఫాల్కన్ 9 రాకెట్ ప్రపంచంలోనే తొలి ఆర్బిటల్-క్లాస్ పునర్వినియోగ రాకెట్. భారతీయులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత వ్యోమగామి శుభాన్షు శుక్లారోదసి యాత్ర ఎట్టకేలకు ప్రారంభమైంది. 'యాక్సియం-4' మిషన్‌లో భాగంగా శుభాన్షుతోపాటు మరో ముగ్గురు వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి బయల్దేరి వెళ్లారు. వీరు ప్రయాణిస్తున్న ఫాల్కన్-9 రాకెట్ ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12:01 గంటలకు ఈ ప్రయోగం జరిగింది. ఈ వ్యోమనౌక గురువారం సాయంత్రం 4:30 గంటలకు ఐఎస్ఎస్‌తో అనుసంధానం కానుంది. 14 రోజులపాటూ వ్యోమగాములు అంతరిక్షంలో ఉండనున్నారు. నాసా సహకారంతో శుక్లా ఐఎస్ఎస్‌లో వివిధ శాస్త్రీయ పరిశోధనలు చేయనున్నారు. ఈ మిషన్‌కు శుక్లా పైలట్‌గా వ్యవహరిస్తున్నారు.

## తెలంగాణ లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి

### సిఎం రేవంత్ రెడ్డికి టోనీ బ్లెయిర్ లేఖ



హైదరాబాద్, జూన్ 25: తెలంగాణ రైజింగ్-2047ను ప్రశంసిస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ రాశారు. .ఇటీవల దిల్లీ పర్యటన సందర్భంగా టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ రైజింగ్ విజన్ 2047గురించి ఆయనకు వివరించిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో లక్ష్యాల గురించి ఆయనతో చర్చించారు. ఈ నేపథ్యంలో టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్, తెలంగాణ మధ్య అవగాహన ఒప్పందం కుదరగా.. రైజింగ్ విజన్ రూపకల్పన, అమలుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఇరువైపుల ప్రతినిధులు మార్చుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రైజింగ్ 2047 తనను ఆకట్టుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన టోనీ ఈ విజన్‌కు సహకరిస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047పై సీఎం రేవంత్ రెడ్డిని టోనీ ప్రశంసించారు. రే తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశిరచుకున్న 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ, పెట్టుబడుల సాధన, రైతులు, మహిళా, యువ సాధికారిత, మౌలిక వసతుల కల్పన, ఐటీ, ఇతర రంగాల అభివృద్ధి లక్ష్యాలను, చేరుకునే మార్గాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన అమలుకు సంబంధించి లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్నారు టోనీ బ్లెయిర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ , తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లోని స్పష్టత నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయంటూ టోనీ ప్రశంసలు కురిపించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ఇండియాలోని ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తారని టోనీ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎంవోకు ఏవైనా సందేహాలు ఉంటే ఎటువంటి సంకోచాలు లేకుండా తమ ÷ఃఎఉఅ భారత ప్రతినిధిని సంప్రదించాలని సీఎం రేవంత్ రెడ్డికి టోనీ÷-లబెయిర్ సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు టోనీ÷-లబెయిర్ తెలిపారు.

## హైకోర్టు తీర్పు మేరకు స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### ఇంతకాలం ఎన్నికలు దాటవేయడం సరికాదు

### బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్



**న్యూఢిల్లీ, జూన్ 25:** తెలంగాణ హైకోర్టు తీర్పు మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను రేవంత్ ప్రభుత్వం నిర్వహించాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30వ తేదీలోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా రేవంత్ సర్కార్ చోద్యం చూస్తోందని విమర్శించారు. బుధవారం ఢిల్లీ వేదికగా మీడియాతో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. సర్పంచ్‌ల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సర్పంచ్‌లు అప్పులు చేసి గ్రామాల్లో పనులు చేశారని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, తప్పించుకోవద్దని అన్నారు. పార్టీల పరంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రేవంత్‌రెడ్డి అనడం బీసీలను మోసం చేయడమేనని విమర్శించారు. కులగణన పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. తూతూమంత్రంగా బీసీ కులగణన చేశారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేందప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 2 వేల కోట్ల నిధులు ఆగిపోయాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లపై రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ కులగణనలో 90 శాతం ముస్లింలను బీసీల్లో చేర్చి, నిజమైన బీసీలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు అమ్మకుండా చూడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల భూములను వెనక్కి అడుగుతున్న తెలంగాణ ప్రభుత్వం వాటిని అమ్మాలని భావిస్తుందా అని నిలదీశారు. ముందుగా తెలంగాణ ప్రభుత్వం భూముల అమ్మకాన్ని మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ భూముల అమ్మకాన్ని అడ్డుకొని తీరుతామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హెచ్చరించారు. బీసీ కులగణన హైదరాబాద్‌లో జరగలేదని రేవంత్ ప్రభుత్వం చెబుతోందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే పరిశీలిస్తుందని సూచించారు. కాళేశ్వరం కమిషన్ సీరియల్‌గా నడుస్తోందని ఆరోపించారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర పూర్తి అయిందని గుర్తుచేశారు. ఫోన్ ట్యాపింగ్ తాను బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి జరిగి ఉండొచ్చని.. తాను అప్పుడు పెద్దగా పట్టించుకోలేదని అన్నారు. ఫార్ములా ఈ రేసు, ఫోన్ ట్యాపింగ్ కేసులు ఏడాది కాలం నుంచి సాగదీస్తున్నారని విమర్శించారు. అసలు ఈ కేసులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఈ ఫార్ములా రేస్ కేసులను సీబీఐ లాంటి దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం

మొదటి పేజీ తరువాయి

పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పిం చాలని, గ్యాస్.. కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు సోలార్ కిచెన్లు ఏర్పాటుపై వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణలవుతున్న విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. పదోతరగతి ఉత్తీ ర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరే లా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై సీఎం అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డిని కలిసిన సమాచార కమిషనర్



**హైదరాబాద్, జూన్ 25:** సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రియాంక రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు వెల్లడించారు.

# సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

**అందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**పోలీసులు కఠినంగా అణచివేయాలి**

**యాంటీ డ్రగ్స్ డే ర్యాలీలో మంత్రి పొన్నం**



**హైదరాబాద్, జూన్ 25:** డ్రగ్స్ నుంచి భవిష్యత్‌లో సమాజాన్ని కాపాడటానికి తెలంగాణ ప్రభుత్వం సంకల్పం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాదక ద్రవ్యాల కేసులు వస్తే కఠినంగా వ్యవహరించాల్సిందే అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు జాబ్స్‌తో బిజీగా ఉంటున్నారని.. ఈ క్రమంలో పిల్లలు చెడుకు బానిసలు అవుతున్నారన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్ జలవిహార్ వద్ద యాంటీ డ్రగ్స్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సినీ హీరో నిఖిల్ హాజరయ్యారు. డ్రగ్స్ వాడకంపై వ్యతిరేకంగా మంత్రులు, టీజీ న్యాబ్ ఉన్నతాధికారులు షార్ట్ ఫిలింను రిలీజ్ చేశారు. అలాగే డ్రగ్స్ నివారణపై పోస్టర్లను మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. డ్రగ్స్ ఎవరు తీసుకున్నా ప్రభుత్వానికి , పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొద్ది రోజుల క్రితం తెలంగాణ పోలీసులు గోవా వెళ్లి డ్రగ్స్ ముఠా చైన్ కూడా బ్రేక్ చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ అమ్మేవారిని సమాజం నుంచి బహిష్కరించాలన్నారు. మాదక ద్రవ్యాలు తెలంగాణలో కనబడవద్దు అనే నినాదంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రపంచంలో తెలంగాణ పోలీస్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రగ్స్ నివారణపై పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. డ్రగ్స్ నివారణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మంత్రి కోరారు. వారం రోజుల పాటు డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కోవిడ్ తర్వాత , కోవిడ్ సమయంలో లాక్ డౌన్ ఎఫెక్ట్‌తో యువత నిర్బంధానికి గురి అయ్యారని.. ఆ సమయంలో ఫ్రెండ్స్ గ్రూప్స్‌గా ఏర్పడి డ్రగ్స్‌కు అలవాటు పడ్డారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ నివారణపై చాలా సీరియస్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ నివారణపై ప్రతీసారి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. డ్రగ్స్ అమ్మేవారిని, రవాణా చేసేవారిని గుర్తించి అరెస్ట్ చేస్తున్నామన్నారు. డ్రగ్స్‌కు బానిస అయిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. 7, 8 తరగతి స్టూడెంట్స్ కూడా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని తెలిపారు. డ్రగ్స్ కంట్రోల్ చేస్తున్న లిస్ట్‌లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని సీపీ ఆనంద్ వెల్లడించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటే జీవితం సంతోషంగా ఉంటుందని సినీ హీరో నిఖిల్ అన్నారు. చిన్నప్పుడు నుంచి సిగరెట్, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం వల్లే తన జీవితం సంతోషంగా ఉందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. జీవితంలో హీరో, డాక్టర్, యాక్టర్, సైంటిస్ట్ అవ్వాలి అంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలని హీరో నిఖిల్ పేర్కొన్నారు. కాగా.. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు వివిధ కళాశాల విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



# కేసీఆర్ దమ్ముపై మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు : కవిత




**హైదరాబాద్, జూన్ 25:** మాజీ సీఎం కేసీఆర్ దమ్ము గురించి మాట్లాడే అర్హత సీఎం రేవంత్‌రెడ్డికి లేదని.. ఆయన దమ్మేంటో కాంగ్రెస్ పెద్దలకు తెలుసునని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళలకు రూ. 2500, పెన్షన్ల మొత్తం పెంపుపై ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. ఆరు గ్యారెంటీల అమలు, మహిళలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసంపై అసెంబ్లీలోనే చర్చిద్దామన్నారు. రేవంత్ రెడ్డి చంద్రబాబును పిలిచి హైదరాబాద్ బిర్యాని పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్‌గా ఇచ్చారు. 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదు. రేవంత్ రెడ్డికి అబద్దాలు ఆడడం అలవాటైంది. గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించడం సరికాదు. యస్.. అసెంబ్లీ పెడుదాం ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసినదానిపై చర్చిద్దామన్నారు కవిత. రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించాలి. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరు అని కవిత పేర్కొన్నారు. ఇక ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు రాశారు. అబిడ్స్ జీపీవోలో ఎమ్మెల్సీ కవిత, జాగృతి కార్యకర్తలు పోస్ట్ కార్డులను పోస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. వృద్ధులకు రూ. 2 వేల పెన్షన్‌ను, రూ. 4 వేలు చేస్తామన్న హామీని కాంగ్రెస్ విస్మరించింది. వికలాంగుల పెన్షన్‌ను రూ. 4 వేల నుంచి రూ. 6 వేలకు పెంచకుండా కాంగ్రెస్ మోసం చేసింది. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్న హామీ ఏమైంది..? గ్యారెంటీలపై సోనియా గాంధీ సంకతం పెట్టిన గ్యారెంటీ కార్డులను ఇంటింటికి పంచారు. సోనియాగాంధీ ముఖం చూసి ఓట్లేసిన మహిళలను, వృద్ధులను, వికలాంగులు మోసం చేశారు. అందుకే సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు పంపించాము. పెన్షన్ల మొత్తాన్ని పెంచాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలివ్వాలని సోనియా గాంధీని కోరామని కవిత పేర్కొన్నారు.

# రైతు భరోసా ఎందుకు సంబరాలు : డీకే అరుణ



**హైదరాబాద్, జూన్ 25:** స్థానిక సంస్థలకు వెళ్లే ధైర్యం కాంగ్రెస్‌కి లేదని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. రెండు ఎకరాలు ఉన్నవారికి కూడా రైతు భరోసా ఇంకా రాలేదని.. అలాంటప్పుడు రైతు భరోసా పేరుతో సంబురాలు ఎందుకు చేసుకుంటున్నారో కాంగ్రెస్ నేతలకే తెలియదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్‌లో బీజేపీ నాయకులందరూ బాధితులేనని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ప్రభుత్వం ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని నిలదీశారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ చేయించాలని కోరారు. బుధవారం నల్లగొండలో ఎంపీ డీకే అరుణ పర్యటించారు. బీజేపీ నేతలతో పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. జూన్ 25వ తేదీ దేశ చరిత్రలో చీకటి రోజని తెలిపారు ఎంపీ డీకే అరుణ. ఎమర్జెన్సీ పేరుతో కాంగ్రెస్ చేసిన అరాచకాల గురించి ప్రజలందరికీ తెలియాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. ఆనాడు పేదలపై అరాచకాలు చేశారని.. ఈనాడు సామాజిక న్యాయం అంటూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ తన అజెండాను దేశంపై రుద్దేందుకు రాజ్యాంగ సవరణలు చేపట్టిందని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం గురించి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రపంచ వ్యాప్తంగా లభిస్తోన్న ఖ్యాతిని చూసి రాహుల్ గాంధీ ఓర్వలేక పోతున్నారని ధ్వజమెత్తారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత శక్తి ఏంటో పాకిస్థాన్‌కి చూపించామని తెలిపారు. ప్రధానిని విమర్శించే సీఎం రేవంత్‌రెడ్డి ఎమర్జెన్సీ గురించి ముందుగా మాట్లాడాలని ఎంపీ డీకే అరుణ హితవు పలికారు.

# డ్రగ్ కేసులో మాజీ మంత్రి అరెస్టు



**పంజాబ్, జూన్25:** పంజాబ్ రాష్ట్రానికి సంబంధించిన 2021 నాటి డ్రగ్స్ కేసులో శిరోమణి అకాలీదళ్ సీనియర్ నాయకుడు, ఆ రాష్ట్ర మాజీ మంత్రి విక్రమ్ సింగ్ మజీతియా అరెస్టయినట్లు తెలుస్తోంది. బుధవారం తెల్లవారుజామున విజిలెన్స్ అధికారులు అమృత్‌సర్‌లోని మజీతియా నివాసంలో ఆకస్మిక సోదాలు చేశారు. విక్రమ్ మజీతియా శిరోమణి అకాలీదళ్ పార్టీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌కు సొంత బావ. ఆయన గతంలో పంజాబ్ రాష్ట్రమంత్రిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం ఆయన భార్య గనీవే కౌర్ మజీతియా ఎమ్మెల్యేగా ఉన్నారు. 2021 నాటి డ్రగ్స్ కేసులో విక్రమ్ మజీతియా నిందితుడిగా ఉన్నారు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన సిట్.. మజీతియాకు, ఆయన కుటుంబానికి సంబంధించిన కంపెనీల్లో అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించింది. ఈ క్రమంలో ఇవాళ విజిలెన్స్ బ్యూరో అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మజీతియా ఇంటిపైకి రైడింగ్‌కు రావడం స్థానికంగా సంచలనం రేపింది. ఈ సందర్భంగా మజీతియా, మరికొందరిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. కేసులో ఎవరినైనా అరెస్ట్ చేశారా? అన్న ప్రశ్నకు అమృత్‌సర్ ఆర్పీఎస్ సంధూ అవునని చెప్పారు. అరెస్టయిన వాళ్లను ఇక్కడ నుంచి తీసుకెళ్లామని తెలిపారు. ప్రస్తుతం ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని అన్నారు.



# అంతరిక్షంలోకి అడుగుపెట్టిన శుభాంశు శుక్లా

**కెనడీ స్పేస్ సెంటర్ నుంచి అంతరిక్ష ప్రయోగం సక్సెస్**

**స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా మరో ముగ్గురితో కలసి ప్రయాణం**

**న్యూఢిల్లీ, జూన్ 25:** భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, ఆక్సియం–4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి విజయవంతంగా దూసుకెళ్లారు. దీంతో అతను మరో చరిత్ర సృష్టించారు. శుభాన్షు కక్ష్యకు చేరుకున్న రెండవ భారతీయుడు , అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకి ప్రయాణించిన మొదటి భారతీయుడు అయ్యారు. ఈ ప్రయోగం బుధవారం ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా జరిగింది. ఆక్సియం–4 మిషన్ ఒక ప్రైవేట్ అంతరిక్ష విమాన వెంచర్. శుక్లాతో పాటు మరో ముగ్గురు అంతర్జాతీయ వ్యోమగాములు అంతరిక్షంలో చేరారు. శుభాన్షు అంతరిక్షయాత్ర భారతదేశ అంతరిక్ష కార్యక్రమంలో ఓ ముఖ్యమైన ఘట్టం. 41 సంవత్సరాల తర్వాత ఒ భారతీయుడు అంతరిక్షంలోకి ప్రయాణించడం ఇదే మొదటిసారి. 1984లో భారత వైమానిక దళ అధికారి, స్క్వాడ్రాన్ లీడర్ రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి దూసుకెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. కజకిస్తాన్ నుంచి సోవియెట్ అంతరిక్ష నౌకలో సోయెజ్ –టి–11 అంతరిక్ష నౌకద్వారా అంతరిక్షంలోకి దూసుకెళ్లిన భారతీయుడు అయ్యాడు. నాలుగు దశాబ్దాల తర్వాత మరో అద్భుతం ఇది. శుభాన్షు శుక్లా కక్ష్యలోకి దూసుకెళ్లడం ద్వారా భారత అంతరిక్షచరిత్రలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాడు. అలాగే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం( ఐఎస్ ఎస్ ) ప్రయోగాలు చేస్తున్న మొదటి భారతీయపౌరుడిగా రికార్డులకు ఎక్కాడు, రాకేశ్ శర్మ చారిత్రాత్మక అంతరిక్షయాత్ర జరిగిన తర్వాత ఒక సంవత్సరానికి 1985లో జన్మించిన శుక్లా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కెప్టెన్, ప్రస్తుతం వ్యోమగామి. ఆక్సియమ్ స్పేస్ యాక్స్ –4 మిషన్లో భాగంగా ఎ÷–లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి స్పేస్ ఎక్స్ డ్రాగన్ అంతరిక్షనౌకను ప్రయోగించారు. బుధవారం ఫాల్కన్ –9 లోని మెర్లిన్ ఇంజన్లు నిప్పులు చిమ్ముకుంటూ స్పేస్ ఎక్స్డ్రాగన్ ను ఎర్త్ ఆర్బిట్ లోకి తీసుకెళ్లింది. నిర్దేశిరచిన ఖచ్చితత్వంతో ఫాల్కన్–9 డ్రాగన్ ను కక్ష్యలో ప్రవేశపెట్టింది. రెండోదశలో డ్రాగన్ మరింత ముందుకు దూసుకెళ్లి అంతరిక్ష ప్రయోగశాల వైపు సాగింది. ప్రయోగం ప్రారంభం కావడానికి ఓ గంటముందు శుక్లా, ఇతర వ్యోమగాములు తమతమ కుటుంబ సభ్యులకు వీడ్కోలు పలికారు. శుక్లా భార్య,పిల్లలు కూడా శుభాకాంక్షలు చెప్పారు. విఘ్నాలతో ఆలస్యమైన అంతరిక్ష ప్రయాణం కొన్ని విఘ్నాల కారణంగా మే 28నే జరగాల్సిన ఈ ప్రయోగం ఆలస్యం అయింది. సాంకేతిక లోపాలు,ఫాల్కన్ –9, డ్రాగన్ అంతరిక్ష నౌక, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వాతావరణ పరిస్థితులు, ఇలా ఎన్నో కారణాల వల్ల జాప్యం జరిగింది. నలుగురు వ్యోమగాములు దాదాపు నెల్లాళ్లపాటు నిర్బంధంలో ఉండాల్సివచ్చింది. స్పెస్ ఎక్స్, ఆక్సియమ్, నాసా, ఇస్రో నిపుణులు లోపలన్నింటినీ విజయవంతంగా చక్కదిద్దారు. ఎట్టకేలకు బుధవారంనాడు విజయవంతంగా ప్రయోగం జరిగింది. అంతరిక్ష ప్రయాణంలో విఘ్నాలు ఓ భాగం, మిషన్ ఆలస్యం అయినా యాక్స్–4 సిబ్బంది ఉత్సాహంగా అంతరిక్ష కేంద్రానికి సురక్షితమైన,విజయవంతమైన ప్రయాణంకోసం ఎదురు చూశారని మిషన్ కమాండర్ పెగ్గి విట్సన్ తెలిపారు. ఎఎక్స్ ? సిబ్బందితో డ్రాగన్ అంతరిక్ష నౌక ప్రస్తుతం భూమి నుంచి 400 కిలోమీటర్ల ఎత్తులోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని కలిసేందుకు నిర్దేశిరచిన భూ కక్ష్యలో తిరుగుతోంది. మిశన్ పైలట్ అయిన శుక్లా అంతరిక్ష కేంద్రానికి సాగుతున్న ప్రయాణాన్ని పరిశీలిస్తారు. గతంలో మిగ్ –21, మిగ్ –29, డోర్నియర్, ఎఎన్– 32, సుఖోయ్ –30వంటి పలు విమానాల టెస్ట్ పైలెట్ అయిన శుక్లా డ్రాగాన్ అంతరిక్ష నౌక పైలట్ గా కీలకపాత్ర వహిస్తున్నారు. భారతీయ వ్యోమగామి శుభాన్షు శుక్లాను ఆయన అంతరిక్ష సహచరులు షక్స్ అని వ్యవహరిస్తారు. శుక్లాతో పాటు ఎఎక్స్– 4 మిషన్ కు నాయకత్వం వహిస్తున్న అమెరికన్ వ్యోమగామి డాక్టర్ పెగ్గీ విట్సన్. అంతరిక్షంలో 675 రోజులు గడిపిన అనుభవజ్ఞుడు ఉన్నారు. మిగతా ఇద్దరు మిశన్ నిపుణులు పోలెండ్ కు చెందిన సవోస్జ్ ఉజ్నాన్స్కి, హంగేరికి చెందిన డిబోర్ కాపు. డ్రాగన్ మిషన్లు 1,000 కంటే ఎక్కువ సైన్స్, పరిశోధన ప్రాజెక్టులను ప్రారంభించాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో శుభాన్షు శుక్లా భారతీయ శాస్త్రవేత్తలు రూపొందించిన ఏడు అత్యాధునిక ప్రయోగాలను నిర్వహిస్తారు. సుక్ష్మ గురుత్వాకర్షణ( మైక్రో గ్రావిటీలో) జీవశాస్త్రం, ఆహారం, వైద్యం, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన ప్రయోగాలు నిర్వహిస్తారు.

# బహిరంగ చర్చకు ఎక్కడికి రావాలో చెప్పండి

**బనకచర్ల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు**

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్**



**సిద్దిపేట, జూన్ 25 :** బనకచర్ల ప్రాజెక్ట్ గురించి కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి 18 నెలల పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి, కావాలని ప్రజలు అంటున్నారని తెలిపారు. మళ్లీ పదేళ్ల దాకా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా రేవంత్‌రెడ్డి చేశారని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని హరీష్‌రావు ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే నిర్వహించడం లేదని ఆరోపించారు. బుధవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ బీఆర్ఎస్‌లో చేరారు. ప్రశాంత్ పాటిల్‌కి హరీష్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హరీష్‌రావు వెంట ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అబద్దాల్లో సీఎం రేవంత్‌రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీపడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదామని అంటున్నారని.. ఎక్కడికి రమ్మంటారో చెప్పాలని.. తాను సిద్ధమని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రతి సవాల్ విసిరారు. ఏ టీవీలో కూర్చుందామో, ఎక్కడ మాట్లాడుదామో చెప్పు తాను రెడీ... రేవంత్‌రెడ్డి వస్తారో, మహేష్ కుమార్ గౌడ్ వస్తారో చెప్పాలని ప్రతి సవాల్ చేశారు. అసెంబ్లీ నిర్వహించడం చేతగాక రేవంత్‌రెడ్డి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. మళ్లీ ఎన్నికల్లో కచ్చితంగా గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు పూర్తిగా అధికారంలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ ఎన్నికల కోసం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అందరం కలసి ఐక్యతతో ముందుకు పోతేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సాధ్యమని హరీష్‌రావు పేర్కొన్నారు.

# కొనసాగుతున్న ఆపరేషన్ 'సింధు'

**న్యూఢిల్లీ, జూన్ 25:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వార్ కారణంగా అక్కడ చిక్కుకున్న భారతీయుల్ని రప్పించేందుకు కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' కొనసాగుతోంది. తాజాగా ఇజ్రాయెల్ నుంచి 224 మంది భారతీయులతో కూడిన భారత వాయుసేనకు చెందిన విమానం ఢిల్లీకి చేరుకుంది. వారికి పాలెం విమానాశ్రయంలో అధికారులు స్వాగతం పలికారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి ఇప్పటి వరకూ 818 మందిని కేంద్రం స్వదేశానికి తరలించింది. మరోవైపు ఇరాన్ నుంచి 11వ విమానం ఇవాళ తెల్లవారుజామున ఢిల్లీలో ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. 282 మంది భారతీయులు క్షేమంగా స్వదేశానికి తిరిగొచ్చారు. ఇప్పటి వరకూ ఇరాన్ నుంచి 2,858 మందిని స్వదేశానికి తీసుకొచ్చాం' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఇందులో పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంకకు చెందిన వారు కూడా ఉన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...
4 హైదరాబాద్ గురువారం 26 జూన్ 2025




# అప్రకటిత ఎమర్జెన్సీలో ప్రజాస్వామ్యం!

ఎమర్జెన్సీ చీకటి రోజులు పోయాయి. 50 ఏళ్ల క్రితం నాటి ఘటనలు తలచుకుంటూ నాటి ప్రధాని ఇందిరను దునుమాడుతున్నారు. అప్పటికీ ఇప్పటికీ పెద్దగా తేడా కనిపించడం లేదు. ఎమర్జీన్సీలో లేము అన్నదే కనిపిస్తుంది తప్ప..ప్రజలు అప్రకటిత ఎమర్జెన్సీలో కాలం గడుపుతున్నారు. ప్రస్తుత పాలకుల్లో ఇది బాగా కనిపిస్తోంది. పార్లమెంటులో సమస్యలపై చర్చ ఉండదు. వారు తీసుకున్న నిర్ణయాలే అమలవుతాయి. ఇష్టానుసారం ఎన్‌కౌంటర్లతో నక్సల్స్‌ను తుదముట్టించే నిరంకుశ విధానం నడుస్తోంది. అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులు గళమెత్తకుండా చేస్తున్నారు. విమర్శలను తట్టుకునే స్థితిలో నేటి పాలకులు లేరు. విపక్షాలు కూడా అధికారమే పరమావధిగా ఎత్తులు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇదో గేమ్. ధరలు తగ్గించాలని అడగవద్దు, ఉద్యోగాలు కావాలని రోడ్డెక్కవద్దు. చదువులు కావాలని కోరుకోవద్దు. మంచి ఆరోగ్యం కావాలని డిమాండ్ చేయవద్దు. జిఎస్టీ వాతలు తగ్గించాలని ఎలుగెత్తకూడదు. వారి దయా దాక్షిణ్యాల మేరకు బతకాల్సిన దుస్థితిలో భారత ప్రజాస్వామ్యం నడుస్తుందని గుర్తించాలి. పాలకులు మాత్రమే మంచి జీవితం గడుపుతున్నారు. విమానాల్లో తిరుగుతున్నారు. ప్రజలు మాత్రం నేటికీ అర్ధాకలి, నిరుద్యోగం తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఎమర్జెన్సీని నిందిస్తూ మనం సాధించిన ప్రగతి ఏమిటో నేతలు చర్చించాలి. నేటికీ అధికార పక్షం, విపక్షం తమకు తోచిన విధంగా నిరంకుశ విధానాలే అవలంబిస్తున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. అందుకే ప్రస్తుతం దేశంలో కొత్తగా చీకటి రోజులు తాండవిస్తున్నాయి. నేతలు తమ నిరంకుశ విధానాలతోనే నేటికీ రాజ్యమేలుతున్నారు. పేరుకే ప్రజాస్వామ్యంగా మనమంతా ఘనంగా చెప్పుకుంటున్నా.. స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదు. స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేవు. ప్రభుత్వాలను విమర్శించే అవకాశం ఉండడం లేదు. ప్రభుత్వాలను విమర్శించే వేదిక లేకుండా పోయింది. పత్రికలు బాకాలుగా మారాయి. ప్రజా ఉద్యమాలను అణచివేయడంలో ఇందిరను మించి పోయారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ వల్ల కేవల రాజకీయ నాయకులే జైలుకు వెళ్లారు. ఇది తప్పే. ఎమర్జెన్సీ చీకటి రోజులను నిందించాల్సిందే. అయితే ఆనాడు మనమంతా గుర్తించని మరోకోణం కూడా ఒకటి ఉంది. ఎమర్జెన్సీలో వ్యవస్థలన్నీ పక్కాగా నడిచాయి. గ్రామస్థాయిలో కూడా ఆఫీసులు సమయానికి నడిచాయి. ఉద్యోగులు సక్రమంగా పనిచేశారు. లంచం పుచ్చుకోవాలంటేనే వణికిపోయారు. కల్తీల బెడద తొలగింది. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉన్నాయి. బ్లాక్ మార్కెటర్ల భరతం పట్టారు. వేళకు బస్సులు, ట్రైన్‌లు నడిచాయి. ఇన్ని మంచి పనులు జరిగినా ఇవన్నీ ఎప్పుడూ ప్రచారంలోకి రాలేదు. ఎందుకంటే ప్రచారకర్తలు రాజకీయ నాయకులే కనుక వీటి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఈనాడు అలాంటి పరిస్థితి ఎందుకు లేదో ప్రజలు చర్చించాలి. అందుకే ఆనాటి ఎమర్జెన్సీని తలదన్నేలా నేటి పాలకులు తమ విధానాలను కొనసాగిస్తున్నారు. మనదేశంలో ప్రజాస్వామ్యం వల్ల రాజకీయ నేతలు బాగుపడ్డారే తప్ప ప్రజలు బాగుపడలేదని 78 స్వాతంత్ర్యం వల్ల తెలిసింది. కొన్ని కుటుంబాలే బాగుపడుతున్నాయి. ప్రతి ఎన్నికల్లో నూ ప్రజలు ఓడిపోతున్నారు. రాజకీయ నాయకులు గెలుస్తున్నారు. నిరంకుశం పైకి కనపించకుండా అప్రకటిత ఎమర్జెన్సీ విధానాలు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా వారసత్వ రాజకీయాలదే పెత్తనంగా మారింది. మళ్లీమళ్లీ తామే గెలవాలన్న కుటిల వ్యూహంతో చేస్తున్న విన్యాసాలు, పథకాలు, ప్రయత్నాలు దేశాన్ని పురోగమించడానికి అడ్డుపడుతున్నాయి. భారతదేశం బ్రిటిష్ వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైందన్నది ముమ్మాటికీ నిజం. అంతకు ముందు అంటే బ్రిటిషర్ల కన్నా ముందు కూడా మొఘలులు, ఖల్జీలు, నిజాంలు ఇలా ఎందరో దేశాన్ని పాలించి భారత దేశాన్ని దోచుకున్నారు. బ్రిటిషర్లు కూడా దోచుకున్నారు. వీరంతా నిరంకుశంగానే దోచుకున్నారు. ఆ తరవాత స్వాతంత్రం ఉద్యమం జరిగి, దేశం ముక్కలుగా విభజించబడిన తరవాత దోపిడీ కొత్త రూపంలో ప్రవేశించింది. ఆనాడు రాజులు రాజ్యమేలితే ఇప్పుడు కుటుంబాలు రాజ్యమేలుతున్నాయి. నెహ్రూ వారసత్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని కాంగ్రెస్ నేతలు నిత్యం స్మరిస్తూనే ఉంటారు. వందలాది ప్రతిపక్ష నేతలను, వేలమంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు ఎమర్జెన్సీ పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్ర తకు కూడా క్లళెం వేయడానికి ప్రయత్నించింది. ఎమర్జెన్సీ ప్రకటించి ఇవన్నీ చేసిన ఇందిరనే మళ్లీ ప్రజలు ఎన్నుకున్నారు. ఆమె తనయుడినే మళ్లీ ప్రధానిగా ఎన్నుకున్నారు. ఇప్పుడు ఆయన తనయుడు రాహుల్ ప్రధాని కావాలంటూ కోసం శపథం తీసుకున్నారు. ప్రజలకు విద్య, వైద్యం అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా చేస్తున్న పాలన కారణంగా ప్రజలు చైతన్యం కావడం లేదు. ఓటు బ్యాంక్ రాజకీయాల్లో ప్రజలు ఓడిపోతున్నారు. ప్రజాస్వామ్యం ముసుగులో నిరంకుశ నేతలు రాజ్యమేలు తున్నారు. యాభై సంవత్సరాల క్రితం మన ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించిన అత్యయిక స్థితి నేటి తరానికి చరిత్ర. దీనిగురించి తెలుసుకోవాల్సిందే. నేడు జరుగుతున్న పాలనా తీరును కూడా చర్చించాలి. నిజానికి ఆనాడు జనతా పార్టీ విజయం అత్యయిక స్థితికి ముగింపు పలికింది. ప్రజాస్వామ్య విలువలు గెలిచాయి. ఆ చీకటి కాలం నుంచి మనం నేర్చుకున్న పాఠాలను భారతదేశ ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి. ఇది రాజకీయ నాయకుల వల్ల కాదని తేలిపోయింది. ప్రజాస్వామ్య సూత్రాలను కాపాడ టానికి, పౌర స్వేచ్ఛను రక్షించడానికి, అధికార సమతౌల్యం ఉండేలా పటిష్ఠమైన వ్యవస్థ మనగలగడానికి ప్రజలు గట్టిగా నిలబడాలి. అప్పుడే మనమంతా స్వేచ్ఛగా బతకగలం. పాలకులు కూడా ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయగలరు. ఎమర్జీన్సీని వ్యతిరేకిస్తూనే, రాజకీయ నేతల అప్రకటిత ఎమెర్జెన్సీ కార్యక్రమాలను నిదీయాలి. అప్పుడే దేశానికి మంచిరోజులు వస్తాయని గుర్తించాలి.

# ఎమర్జెన్సీ బాధలు, అనుభవాలపై పుస్తకం

## ఎక్స్ వేదికగా వెల్లడించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 25:** దేశంలో ఎమర్జెన్సీ విధించి జూన్ 25తో 50 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆనాడు ఎదురైన పరిస్థితులు, ఇబ్బందులపై 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో ప్రత్యేక పుస్తకాన్ని తీసుకొస్తున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా మోడీ వెల్లడించారు. అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు తాను ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ఉన్నట్లు తెలిపారు. ఆ సమయంలో తన ప్రయాణం ఎలా సాగిందో డైరీలో ఉందని చెప్పుకొచ్చారు. ఎమర్జెన్సీ కాలంలో చాలామందికి అనుభవాలు ఉన్నాయని.. ఎన్నో కుటుంబాలు బాధపడ్డాయని గుర్తుచేశారు. ఆనాటి పరిస్థితుల్ని యువతకు అవగాహన కల్పించాలని కోరారు. చీకటి రోజులను సోషల్ మీడియా ద్వారా పంచుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో 1975 నుంచి 1977 వరకు చీకటి రోజులుగా మోడీ అభివర్ణించారు. ఆనాటి పరిస్థితులపై మోడీ తొలి రాజకీయ జీవితంపై బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ 'ది ఎమర్జెన్సీ డైరీస్–ఇయర్స్ దట్ ఫోర్జ్డ్ ఎ లీడర్' పేరుతో కొత్త పుస్తకాన్ని ఆవిష్కరించింది. మోడీ వ్యక్తిగత జీవితం..రాజకీయ ప్రస్థానం..రాజకీయ నిరంకుశత్వాన్ని ప్రతిఘటించడం లో.. ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో మోడీ పాత్ర ఏంటన్న విషయాలు ఈ పుస్తకంలో పొందిపరిచారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయంలో ఎమర్జెన్సీని ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా మోడీ ఎలా ఎదుర్కొన్నారో.. వాటి గురించి వివరణాత్మకంగా పుస్తకంలో ఉన్నాయని బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ వెల్లడించింది. ఇక మోడీతో సన్నిహితంగా మెలిగిన వ్యక్తుల అభిప్రాయాలను కూడా ఇందులో పొందిపరిచారు. దేశంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి గురించి ఇలా పుస్తకం ముద్రించడం మొదటి ప్రయత్నంగా పేర్కొంది.






# ఇరాన్ న్యూక్లియర్ వ్యవస్థను దెబ్బతీసాం

## కావాలనే కొందరు దీనిని తక్కువ చేసే యత్నం

## అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్, జూన్ 25 :** ఇరాన్‌పై జరిగిన అమెరికా వైమానిక దాడులు ఆ దేశ న్యూక్లియర్ సౌకర్యాలను పూర్తిగా ధ్వంసం చేశాయని డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నారు. కానీ పలు మీడియా నివేదికల నేపథ్యంలో ఇరాన్.. న్యూక్లియర్ కార్యక్రమాన్ని కొన్ని నెలలు మాత్రమే వాయిదా వేశాయని చెబుతున్నాయి. ఈ నివేదికలను ట్రంప్ నకిలీ వార్తలని తోసిపుచ్చారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఎ÷–లాట్‌ఫామ్‌లో ఒక పోస్ట్‌లో ఇలా పేర్కొన్నారు. ఈ వార్తలు ప్రచురించే సీఎన్ఎన్, న్యూయార్క్ టైమ్స్‌లు కలిసి ఈ చారిత్రక విజయవంతమైన సైనిక దాడిని చిన్నబుచ్చే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇరాన్‌లోని న్యూక్లియర్ సౌకర్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ మీడియా సంస్థలు ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాయని ట్రంప్ తెలిపారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా ఈ నివేదికలను పూర్తిగా తప్పు అని తిరస్కరించారు. ఈ నివేదికలు ట్రంప్‌ను అవమానించేందుకు చేసిన ప్రయత్నమని ఆమె అన్నారు. 14 లక్షల కిలోల బాంబులను ఖచ్చితంగా లక్ష్యంపై వేస్తే ఏమవుతుందో అందరికీ తెలుసని అన్నారు. డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (ఆఎం) నివేదిక ప్రకారం, జూన్ 22న అమెరికా ఇరాన్‌లోని మూడు న్యూక్లియర్ కేంద్రాలైన ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లపై దాడులు జరిపింది. అయితే ఈ దాడుల్లో ఇరాన్ న్యూక్లియర్ ప్రధాన భాగాలను ధ్వంసం కాలేదని , కేవలం కొన్ని నెలల తర్వాత వాయిదా వేశారని ఈ నివేదిక చెబుతోంది. ఈ సౌకర్యాలకు నష్టం జరిగినప్పటికీ, ఇరాన్ న్యూక్లియర్ మౌలిక సౌకర్యాలు చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని తెలుస్తోంది. ఈ షయంపై సమాచారం ఇచ్చిన ఇద్దరు వ్యక్తులు, గుర్తింపు వెల్లడించకుండా, ఈ దాడులు ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ సౌకర్యాలకు నష్టం కలిగించినప్పటికీ, వాటిని పూర్తిగా ధ్వంసం చేయలేకపోయాయని చెప్పారు. ఇరాన్‌లోని అత్యంత సుసంపన్నమైన యురేనియం కొన్ని స్థలాల నుంచి దాడులకు ముందే తరలించబడి సురక్షితంగా ఉందని, సెంట్రిఫ్యూజ్‌లు కూడా చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని వారు తెలిపారు. ఫోర్డోలోని లోతైన భూగర్భ యురేనియం శుద్ధి కర్మాగారం వద్ద ప్రవేశ ద్వారం కూలిపోయింది. మౌలిక సౌకర్యాలకు నష్టం జరిగింది. అయితే, భూగర్భంలోని ప్రధాన నిర్మాణాలు ధ్వంసం కాలేదని ఒక వ్యక్తి తెలిపారు. గతంలో జరిగిన అంచనాలు కూడా ఈ ఫలితాన్ని హెచ్చరించాయని ఆ వ్యక్తి చెప్పారు. ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ దాడులు పూర్తి విజయవంతమయ్యాయని చెప్పినప్పటికీ, డిఐఏ నివేదిక వారి వాదనలను ఖండిస్తోంది. ఈ దాడులు ఇరాన్ న్యూక్లియర్ కార్యక్రమాన్ని గణనీయంగా దెబ్బతీసినప్పటికీ, దానిని పూర్తిగా నాశనం చేయలేకపోయాయని నివేదిక స్పష్టం చేస్తోంది. ఇది అమెరికా, ఇజ్రాయెల్ నాయకుల వాదనలకు విరుద్ధంగా ఉంది. ఈ వివాదం ప్రస్తుతం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

# తేజేశ్వర్ కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు



**హైదరాబాద్, జూన్ 25 :** తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసులో ట్విస్టుల మీద ట్విస్టులు, ఊహించని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అయితే ఈ కేసులో ప్రధాని నిందితుడైన బ్యాంక్ మేనేజర్ తిరుమలరావును పోలీసులు బుధవారం శంషాబాద్ ఎయిర్‌ఫోర్ట్ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గద్వేల్‌కు చెందిన సర్వేయర్ తేజేశ్వర్‌ను పెళ్లైన నెల రోజులలోపే భార్య ఏకంగా ఐదు సార్లు హత్య చేసేందుకు ప్రయత్నించింది. ఫైనల్‌గా ఆరోసారి ఆమె అనుకున్నది సాధించింది. ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన తేజేశ్వర్ భార్య ఐశ్వర్య.. నెల రోజుల క్రితం తేజేశ్వర్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. కానీ, అంతకంటే ముందు ఐశ్వర్యకు కర్నూల్‌లోని ఓ బ్యాంక్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న తిరుమలరావు అనే వ్యక్తితో సంబంధం ఉంది. తిరుమలరావు పనిచేసే బ్యాంక్‌లో ఐశ్వర్య తల్లి పనిచేసేది. ఈ క్రమంలోనే ఆమెకు, బ్యాంక్ మేనేజర్ తిరుమలరావుకు శారీరక సంబంధం ఏర్పడింది. ఆ తర్వాత తిరుమలరావుకు ఐశ్వర్యతో కూడా పరిచయం అయింది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. తిరుమలరావుకి అప్పటికే వివాహం అయినా అతనికి పిల్లలు లేరు. దీంతో.. ఐశ్వర్యను రెండో వివాహం చేసుకోవాలని తిరుమలరావు భావించాడు. అందుకే ఐశ్వర్య కూడా ఒప్పుకుంది. ఇలా ఏకకాలంలో తల్లీ కూతుళ్లతో తిరుమలరావు సంబంధం కొనసాగించాడు. కానీ, గద్వేల్‌కు చెందిన సర్వేయర్ తేజేశ్వర్‌ను ఐశ్వర్య పెళ్లి చేసుకుంది. కానీ పెళ్లైన కొన్ని రోజులకే తిరుమలరావుతో ఐశ్వర్య మళ్లీ టచ్‌లోకి వెళ్లింది. ఎలాగైనా తేజేశ్వర్‌ను వదిలించుకొని నీతో వచ్చేస్తానంటూ అతనికి చెప్పింది. దీంతో తిరుమలరావు, ఐశ్వర్య కలిసి తేజేశ్వర్ హత్యకు ప్లాన్ వేశారు. తిరుమలరావు తేజేశ్వర్‌ను హత్య చేసేందుకు కొంత మందికి 75 వేల సుపారీ ఇచ్చాడు. అతడి వద్ద డబ్బు తీసుకున్నవారిలో ప్రధాన నిందితుడైన మనోజ్ అనే వ్యక్తి. తేజేశ్వర్ సర్వేయర్ కావడంతో సర్వే పేరుతో అతణ్ని బయటకు తీసుకెళ్లాడు. ఈనెల 17న తేజేశ్వర్ ను ల్యాండ్ సర్వే పేరుతో నగేష్, పరశురాం, రాజు అనే ముగ్గురు వ్యక్తులు ఇంట్లోంచి బయటకు పిలిచారు. కారులో ఎక్కించుకొని తీసుకెళ్లారు. ముందు సీట్లో కూర్చున్న తేజేశ్వర్ మెడ పట్టుకొని రాజు, పరశురామ్ కత్తితో పొడిచారని తెలిపారు పోలీసులు. ఆ తరువాత డ్రైవర్ సీట్లో ఉన్న నగేష్ తేజేశ్వర్ కడుపులో కత్తితో పొడిచాడన్నారు. చనిపోయిన తరువాత కర్నూలు శివారులో మృతదేహాన్ని పడేశారు. డెడ్‌బాడీని చూసిన తరువాత సుపారీ బ్యాచ్ కి రూ.2లక్షలు ఇచ్చాడు తిరుమలరావు. మర్డర్‌కు ముందు బ్యాంక్ నుంచి తిరుమలరావు రూ.20 లక్షల లోన్ తీసుకున్నాడు. ఆ హత్య తరువాత ఐశ్వర్యతో కలిసి లడఖ్ వెళ్లేందుకు తిరుమలరావు ప్లాన్ వేసుకున్నాడు. అయితే తేజేశ్వర్ కనిపించడం లేదంటూ అతని తమ్ముడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని.. తేజేశ్వర్ ఫోన్ లోకేషన్ ఆధారంగా గద్వేల్ పోలీసులు కర్నూల్‌కు వెళ్లి ఓ చెరువు వద్ద తేజేశ్వర్ మృతదేహాన్ని కనిపెట్టారు. మృతదేహంపై అమ్మ అనే పచ్చబొట్టు ఆధారంగా అది తేజేశ్వర్ మృతదేహంగా నిర్ధారించారు.

# నేటి నుంచి నగరంలో బోనాల సందడి

## తొలిబోనం గోల్కొండతో ప్రారంభం

## నెలరోజుల పాటు బోనాల జాతర

**హైదరాబాద్, జూన్ 25 :** నేటి నుంచి ఆషాడం ప్రవేశంతో జంటనగరాల్లో బోనాల సందడి మొదలు కానుంది. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బోనాల ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా ప్రకటించినది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని అలయాల్లో ఉన్న అమ్మవార్లకు భక్తులు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకోనున్నారు. నెల రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లను చేసింది. గోల్కొంట కోటలో బోనాలు మొదట ప్రారంభించే సంప్రదాయం వస్తుంది. దీంతో గోల్కొండ బోనాలతో సందడి మొదలు కానుంది. గురువారం మొదలు కానున్న ఈ సందడిలో భాగంగా ఆదివారం గోల్కొండ బోనాలు జరగనున్నాయి. బోనాలు సంప్రదాయం ప్రకారం ప్రసిద్ధి చెందిన గోల్కొండ కోటలోని శ్రీఎల్లమ్మ (జగదాంబిక) ఆలయంలో ప్రారంభం కావడం ఆనవాయితీ. ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో ఆమావాస్య తర్వాత వచ్చే గురువారం,



లేదా ఆదివారం బోనాలు ప్రారంభవవుతాయి. అయితే, ఈ నెల బుధవారం అమవాస్య కావడంతో ఆ తర్వాత రోజు గురువారం బోనాల జాతర మొదలుకానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు అందజేస్తుంది. బోనాలు ఉత్సవాలకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీజగదాంభిక ట్రస్టు బోర్డు ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఇప్పటికే మంత్రి పొన్న ప్రభాకర్ సమీక్ష చేశారు. గురువారం నుంచి జూలై 24వతేదీ వరకు తెలంగాణలో బోనాల జాతర జరుగనుంది. నెలరోజుల పాటు ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు రానున్నారు. వీరికోసం గోల్కొండ కోటలోని అక్కన్న మాదన్న కార్యాలయాలు, బాడిగార్డ్స్ లైన్స్ ప్రాంతాలు సిద్ధం చేస్తున్నారు. పూజల ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి రోజు లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహిస్తారు. చోటాబజార్‌లోని ఆలయం పూజారి ఇంటి నుంచి అమ్మవారి విగ్రహం, ఘట్టం ఊరేగింపు, బంజారాదర్వాజ నుంచి మొదటి బోనం ఊరేగింపు నిర్వహిస్తారు. ఇవన్నీ గోల్కొండ కోటపైకి చేరిన తర్వాత ఆలయం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, బోనం అమ్మవారిక సమర్పిస్తారు. కోటలో బోనాల జాతర జరుగనుండ డడంతో గోల్కొండ కోట పాలన చూస్తున్న కేంద్ర పురావస్తు శాఖ పలు మార్పులు చేయనుంది. బోనాలు జరిగే ఆదివారం, గురువారం రోజుల్లో ఉచిత ప్రవేశం కల్పించారు. కోటలో ప్రతీ రోజు రాష్ట్ర పర్యాటక సంస్థ రెండు లైట్ అండ్ సౌండ్ షోలు నిర్వహిస్తుంది. ఆదివారం, గురువారాలు మొదటి షోను రద్దు చేస్తారు. రెండవ షో 8 గంటల నుంచి యధావిధిగా ఉంటుంది.




నేటి సాక్షిలో వార్త వచ్చినట్లు క్రియేట్ చేసి, వైరల్ చేస్తున్న న్యూస్ క్లిప్ ఇదే..



అదే వార్త మరో పత్రికలో సేమ్ టు సేమ్ ప్రచురించి, ఆ పత్రిక లోగోతో వైరల్ అవుతున్న మరో క్లిప్..



నేటి సాక్షి ఎడిటర్ పేరిట వచ్చిన లీగల్ నోటీసు కాపీ



## లీగల్ అడ్వకేట్లకు రిప్లై నోటీసులు

వెంటనే 'నేటి సాక్షి' తరపున కోనేరు లడ్డు బాపు పెట్టుకున్న 'లీగల్ అడ్వకేట్లకు' ఎడిటర్ 'రిప్లై' నోటీసులు పంపారు. మీరు ఆరోపిస్తూ పంపిన లీగల్ నోటీసులో పేర్కొన్నట్టుగా 'నేటి సాక్షి'లో ఆ వార్త రాలేదు. వస్తే ఏం పేజీలో వచ్చిందో ఆ 'క్లిప్పింగ్ లింక్' పంపాలని పేర్కొన్నారు. అలాగే, 'రతన్' అనే రిపోర్టర్.. తమ వద్ద పనిచేయట్లేదని, అతనెవరో కూడా తమకు తెలీదని.. తాము చేయని తప్పునకు.. తామెందుకు బలికావాలని పేర్కొంటూ 'రిప్లై' ఇచ్చారు.

# ఇదొక 'ఫేక్ న్యూస్' ముఠా!

తెలంగాణ రాష్ట్రంలోని 'ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో.. 'ఒక కొత్త రకం దందా' ఆనవాళ్లు వెలుగు చూశాయి. 'సిర్పూర్-కాగజ్ నగర్' ప్రాంతం వేదికగా ఓ 'ఫేక్ న్యూస్ మేకింగ్ ముఠా' యవ్వారం 'నేటి సాక్షి' ద్వారా వెలుగులోకి వచ్చింది. తమ పథకంలో భాగంగా 'నేటి సాక్షి' దినపత్రికను ఇరికించబోయి.. వారే పకడ్బందీగా ఇరుక్కుపోయిన వైనమిది. ఆ ప్రాంతానికి చెందిన కొందరు.. దళితుల భూమిని కబ్జా చేసి రెండు ట్రాక్టర్లతో చదును చేస్తున్నారని.. ఆ భూమి తనదని.. అడ్డుకున్న దళిత మహిళను కులం పేరిట బూతులు తిట్టాడన్న..' ఘటనకు సంబంధించిన వార్త ఒకటి 'నేటి సాక్షి' దినపత్రికలో వచ్చిందని..'ఆ-కబ్జా రాయుడి' తరపున 'నేటి సాక్షి' యాజమాన్యానికి ఒక 'బెదిరింపు కాల్'.. ఆ వార్తను రాశాడంటూ 'రతన్' అనే రిపోర్టర్ కు.. ఆ వార్తను ప్రచురించారంటూ 'నేటి సాక్షి-ఎడిటర్ ఫరీద్'కు లీగల్ నోటీసులు పంపడంతో అవాక్కవడం 'నేటి సాక్షి' వంతైంది.! ఇంతకూ.. ఆ వార్త 'నేటి సాక్షి' లో వచ్చిందా.? అది రాసిన విలేకరి 'రతనే'నా.? అసలు ఆ 'కథాకమామిషేంటో..' కొద్దిగా చదవండి.. మీరే.!

- (నేటి సాక్షి, ప్రత్యేక బృందం)

## వివాదానికి కారణమైన ఆ 'వార్త' కథనమిదే!

'దళిత మహిళపై చేయచేసుకొని, కులం పేరుతో తిట్టిన భూబకాసూరుడు కోనేరు లడ్డు బాపు ఏ కోనేరు శేషగిరి..'పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి చట్ట పరంగా శిక్షించాలి. ఆంధ్ర నుంచి సిర్పూర్ నియోజకవర్గంలో బ్రతకడానికి ఆంధ్ర నుండి వలస వచ్చి టేకు చెట్ల స్మగ్లింగ్, ఇసుక మాఫియా, రియల్ ఎస్టేట్ వ్యాపారం, గరిబోళ్ల భూములను అక్రమంగా లక్కోవడం, వినకుంటే అధికారులను సైతం డబ్బు తో కొనుక్కొని బలవంతంగా వారి భూములను కబ్జా చేయడమే ఇతని స్పెషలిటీ.. బ్రతకడానికి వచ్చి ఇక్కడి పేద, మధ్యతరగతి ప్రజలకు బ్రతుకు లేకుండా చేస్తున్న వైనం. గరిబోళ్ల భూమి కనిపిస్తే చాలు కబ్జా చేయడమే తన నైజం. సిర్పూర్ నియోజకవర్గం లోని కాగజ్ నగర్ మండలం లో ఇతను అక్రమంగా కబ్జా చేసిన భూములు, ప్లాట్ లు ఎన్నో, ఇతనికి ఒక ముఠా వుంది. ఆ ముఠా కు నాయకుడు లడ్డు బాపు నే అమాయక ప్రజలను వారి ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకొని ఎలాగైనా పేద ప్రజల భూములను అక్రమంగా లాక్కొని కబ్జా చేస్తూ ఉంటాడు. అదే క్రమంలో... కాగజ్ నగర్ మండలం, అంకుసాపూర్ గ్రామలోని.. చూనారకార్ భీమ్ రావ్, మీరా బాయిల భూమిను అక్రమంగా కబ్జా చేసే ప్రయత్నం లో రెండు ట్రాక్టర్లు తన అనుచరులతో, మారణాయుధలతోవచ్చి అక్రమంగా భూమిలో ప్రవేశించి గొడవకు దిగి, మహిళా అని కూడ చూడకుండా ఆమె మీద చేయి వేసి, బూతులు తిడుతు దౌర్జన్యం చేశాడు. ఇది నా భూమి మీరు ఏదురోస్తే చంపుతాను లడ్డు బాపు అని బెదిరించాడు. కీ. శే.చూనార్ కార్ అక్కు బాయి, భర్త కీ. శే. చూనార్ కార్ మళ్ళయ్య గ్రామం అంకుసాపూర్ కాగజ్ నగర్ మండలం ఎస్సీ మాల దళిత కులానికి చెందిన వాళ్ళు వాంకిడి మండలం ఖమాన గ్రామానికి చెందిన కొయ్యల కరు బాయి అనే మహిళా దగ్గర గత 40 ఏళ్ల క్రితం కొనుకుని ఆ భూమిని సాగు చేసుకుంటూ, సాగు చేసుకుంటూ వాళ్ళు మ-రణించిన తరువాత వాళ్ళ వారసులు కూడా ఇదే భూమిని దున్నీ వ్యవసాయం చేసుకుంటూ కబ్జా, కాస్తూ లో వున్నప్పటికిని...'నా భూమి అని గుండాలతో, అనుచరులతో,రౌడీలతో వచ్చి బెదిరిస్తూ భూమి ఖాళీ చేయాలనీ దౌర్జన్యం చేస్తూ బూతులు తిడుతూ రెండు ట్రాక్టర్ లు పెట్టి అక్రమంగా ప్రవేశించి, భూమి యజమాని అయినా... చూనార్ కార్ మీరా బాయి భర్త భీమ్ రావ్ గారిని బండ బూతులు తిడితూ మహిళా పై చేతులు వేస్తు దౌర్జన్యంనికి పాల్పడిన కోనేరు శేష గిరి రావ్ ఏ లడ్డు బాపు ఓసీ.. కాగజ్ నగర్ అనే వ్యక్తి కులం పేరుతొ దుసిస్తూ మీద ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ, ఇతని మీద చట్టపరమైన చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలనీ బాధితులు వాపోయారు.." అన్న ఈ సారాంశం..

'నేటి సాక్షి' దినపత్రికలో ఈ నెల 17 తారీఖున ప్రచురించారని ఎడిటర్ ఫరీద్‌కు, ఈ వార్త 'రతన్' అనే రిపోర్టర్ రాసాడంటూ అతనికీ 'భూబకాసరుడని' సంబోధించబడ్డ కోనేరు శేషగిరి అలియాస్ లడ్డూబాపు తరపున 'రాపర్తి రవీందర్ అండ్ గాయత్రి మధురిమ' అడ్వకేట్ ద్వయం లీగల్ నోటీసులు పంపింది. ఇందులో తమ క్లయింట్ పరువుకు నష్టం వాటిల్లిందని, దానికి రూ.10 లక్షలు చెల్లాంచాలని ఆక్షేపిస్తూ ఆ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఇదీ వివాదం.!

### 'నేటి సాక్షి'ని ఇరికించబోయి.. ఇరుక్కున్న 'బ్లాక్ మెయిల్ టీం'?

### 'నేటి సాక్షి' యాజమాన్యానికి 'బెదిరింపు కాల్'

- 'ఎడిటర్'కు, నేటి సాక్షిలో పనిచేయని విలేకరి పేరిట 'లీగల్ నోటీసు'లు
- రూ.10 లక్షల దావా.. రంగంలోకి దిగిన 'ఎడిటర్ టీం'
- తనదైన శైలిలో విచారణ.. పలువురు ఫేక్‌గాళ్ల గుర్తింపు
- 'కాగజ్ నగర్' పోలీసులకు ఎడిటర్ ఫిర్యాదు
- పోలీసులు తీగలాగితే.. కదలనున్న 'ఫేక్ న్యూస్' ముఠా..
- ఫేక్ న్యూస్‌ను ట్రెండ్‌గా మార్చేసిన 'బ్లాక్ మెయిల్ రిపోర్టర్'లు
- ఇప్పటికైనా పోలీసులు రంగంలోకి దిగకపోతే మరింత ముదరనున్న 'జాడ్యం'

PART #1

## నిజంగా 'ఈ వివాదానికి నేటి సాక్షికి సంబంధమే లేదసలు!

తొలుత ఆ వార్త వచ్చిన మర్నాడు 'నేటి సాక్షి' యాజమాన్యానికి ఒక ఫోన్ కాల్ వచ్చింది. ఈ నిరాధారమైన వార్త ఎలా రాస్తారు. మా పరువుకు భంగం కలిగింది.. మీ మీద రూ.10 లక్షలకు 'పరువునష్టం-దావా' వేస్తున్నాం.. లీగల్ నోటీసులు అందుకోండడంటూ.. ఫోన్ పెట్టేశారు. వెంటనే ఎడిటర్ ఫరీద్ రంగంలోకి దిగారు. నిజంగానే 'ఓవర్ లుక్'లో ఈ వార్త వచ్చిందా? ఏంటని 'క్రాస్ చెక్' చేశారు. అదే విధంగా 'ఫ్యాక్ట్ చెక్' చేశారు. అప్పుడే కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ లీగల్ నోటీసులో పేర్కొన్నట్టు.. ఆ వార్త 'నేటి సాక్షి'లో రాలేదు. అసలు వారు చెబుతున్న 'రతన్' అనే రిపోర్టర్ పేరుగల వారె-వరూ 'నేటి సాక్షి'లో పని చేయట్లేదు. అప్పుడు ఈ వార్త 'నేటి సాక్షి' లోగో పేరిట ఎలా వచ్చిందని 'క్రాస్ చెక్' చేస్తే 'నేటి సాక్షి' కాకుండా ఇతర పేపర్లలో 'సేమ్ సమాచారం.. సేమ్ డిజైనింగ్'లో ప్రచురితమయ్యాయి.


## కాగజ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు

మా పేపర్ లోగో పెట్టి.. న్యూస్ ను ట్యాంపరింగ్ చేసి.. మాకు లీగల్ నోటీసులు ఇచ్చేలా చేసిన దుండగులను శిక్షించాలని కోరుతూ ఎడిటర్ ఫరీద్ కాగజ్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ''నేను 'నేటి సాక్షి' ఎడిటర్ షేక్ ఫరీద్ ను.. నాకు ఈ నెల 20న ఒక లీగల్ నోటీసు వచ్చింది. అందులో మేము ప్రచురితం చేయని వార్తకు లీగల్ నోటీసు వచ్చింది. లీగల్ నోటీసు గురించి ఆరా తీయగా అది. ఎవరో కావాలని మా పేరును ఉపయోగించి, ప్రచురితం కాని వార్తను ప్రచురితం అయినట్టు చేశారని తేలింది. ఆ లీగల్ నోటీసులో నా పేరుతో పాటు రతన్ అనే రిపోర్టర్ కు పంపారు. రతన్ అనే రిపోర్టర్ మా సంస్థలో పని చేయడం లేదు కానీ, అతని పేరు ఎలా వచ్చింది కనుక్కోగలరు. అందులో రూ.10 లక్షల పరువు నష్టం దావా వేశారు. మా వార్తను ఎవరో ట్యాపరింగ్ చేసి, గ్రూపుల్లో వైరల్ చేశారు. కాగజ్ నగర్ కు చెందిన 'ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా జనమైత్రి న్యూస్' గ్రూపులో పోస్టు అయినట్టు నాకు రతన్ అనే కాగజ్ నగర్ కు చెందిన రిపోర్టర్ ద్వారా తెలిసింది. ఇలాంటి 'ఫేక్ న్యూస్' క్రియేట్ చేసి, అక్రమాలకు పాల్పడుతున్న దుండగులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఇలాంటి ఫేక్ న్యూస్ ను 'ప్రముఖ సంస్థల-లోగో' లు పెట్టి పలువురు అక్రమార్కులు దందాలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. వాళ్లే న్యూస్ తయారు చేసి, ప్రముఖ సంస్థల పేర్లు పెడుతూ దురాగతాలకు పాల్పడుతున్నారు. వీరి బాధను తాళలేక పలువురు మనోవేదనకు గురవుతున్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకపోతే, మున్ముందు మరిన్ని అక్రమాలకు పాల్పడే ఆస్కారం ఉంది. అందుచేత అలాంటి దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. దీనిపై పూర్తి దర్యాప్తు చేసి ఈ వార్తను క్రియేట్ చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మా యొక్క మనవి, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు పోల్పడే వారిపై ఒక కన్నేసి పెట్టగలదని మా యొక్క మనవి.. అంటూ ఎడిటర్ ఫరీద్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.




## ఇది..'ఫేక్ న్యూస్-క్రియేట్ ముఠా' పనేనా.?

కొందరు 'బ్లాక్ మెయిల్'నే ప్రధాన వృత్తిగా ఎంచుకుని.. 'విలేకరి ముసుగు'లో 'పంచాయతీ'లు కావాలనే సృష్టిస్తూ.. వాటిని తామే 'సెటిల్మెంట్'లు చేస్తూ.. లక్షల రూపాయలు గడిస్తున్నారని బాధితులు గుండెలు బాదుకుంటున్నారు. వార్తలు 'రాస్తున్నామని.. 'లీకులు ఇస్తూ 'బ్లాక్ మెయిల్' చేయడం.. 'డీల్ కుదరకపోతే' ఆ మర్నాడే పలు పేపర్లలో ఒకే తీరున వార్తలు వచ్చేలా చేసి.. వాటిని 'వాట్సాప్ గ్రూప్'లలో 'వైరల్' చేసి బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నట్టు ఇటీవల సమాజంలో పదుల సంఖ్యలో వెలుగులోకి వచ్చాయి. ఇందులో భాగంగానే..'ఆ దళిత మహిళ-కోనేరు లడ్డు బాపు' భూమి ఉదంతం..' కూడా ఈ కోవలోకే వచ్చి ఉంటుందన్న అనుమానాలున్నాయి. ఎడిటర్ ఆరా తీసిన వివరాల ప్రకారం.. విశ్లేషిస్తే ఏదొక గుర్తు తెలియని కొందరు 'విలేకరుల ముసుగు'లో ఈ 'పంచాయితీ'ని ఆధారం చేసుకుని 'డీల్' ఏదో బెడిసికొట్టి ఉంటది.. ఆ తర్వాత తమ ప్లానింగ్ లో భాగంగా ఈ 'న్యూస్'ను డిజైన్ చేసి పలు పేపర్లలో వచ్చినట్టుగా 'క్లిప్పింగ్'లను 'వాట్సాప్ గ్రూప్' లలో షేర్ చేస్తూ వైరలయ్యేట్టు చేసినట్టు స్పష్టంగా కనిపిస్తోందంటారాయన. ఈ విషయం దిశగా పోలీసులు పకడ్బందీగా తమ దర్యాప్తును నిజాయితీగా చేస్తే.. ఈ 'ఫేక్ న్యూస్-క్రియేట్ ముఠా' యవ్వారం.. వీరు గతంలో చేసిన 'సెటిల్మెంట్' బాగోతాలూ బట్టబయలయ్యే అవకాశాలు ఉన్నాయి.!!



# కోరుట్ల ఠాణాలో పండగ వాతావరణం

## వార్షిక తనిఖీలో జగిత్యాల ఎస్పీ పలు ఆదేశాలు

## మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని పోలీసు అధికారుల హాజరు

## కీలక కేసులపై ఆరా..




నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య) : జగిత్యాల జిల్లాలోని కోరుట్ల పోలీసు స్టేషన్ లో బుధవారం పండుగ వాతావరణం సంతరించుకుంది. పోలీసు స్టేషన్..సర్కిల్ స్టేషన్ లను పూలతో అందంగా అలంకరించారు. కార్యాల యాల గదులను.. షెల్ఫ్‌లను 'దుమ్ము దులిపారు'.! నెలల వారీగా.. నమోదైన కేసులో ఫైళ్లను.. పెండింగ్లో ఉండిపోయిన ఫైళ్లను ఓ క్రమ పద్ధతిలో అమర్చారు. స్టేషన్ లోపల.. బయటా..శుభ్రపరిచి..కార్పెట్లతో అందంగా తీర్చిదిద్దారు.! అదేదో ..'సత్యనారాయణ వ్రతం' చేసుకుంటున్నట్టుగా అలంకరించిన వైనం 'పోలీసులకు' వృత్తిపైన నిబద్ధతను.. పోలీసు స్టేషనే ఓ ఆలయంలా భావించినట్టుగా కనిపించడం విశేషం. ఇటీవలి కాలంలో.. జగిత్యాల జిల్లాలోని దాదాపు అన్ని పోలీసు స్టేషన్ లలో 'వార్షిక తనిఖీ'లన్నీ ఇలా 'పండుగ వాతావరణం' లా కనిపించేలా అలంకరించడాన్నిబట్టి చూస్తే.. పోలీసు స్టేషన్ లను అందులో పని చేసే పోలీసు అధికారులు.. సిబ్బంది ఆలయంలా చూసుకోమని నిర్ణయించినట్టుగా అనిపించింది.. ఇది ఓ రకంగా 'మును పెన్నడూ చూడని ఓ అనూహ్య మార్పు'గా పరిగణించవచ్చు.!!

### పెండింగ్ ఫైళ్ల క్షుణ్ణంగా పరిశీలన.!

వార్షిక తనిఖీల్లో భాగంగా కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం తనిఖీలు చేపట్టారు. రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం రికార్డు , ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రయల్లో ఉన్న సిడి ఫైళ్లను, పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. ఎస్ఓపీ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5.ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని,5.ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు.






### శాంతి పరిరక్షణ బాధ్యత సిఐ దే.!

సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని సిఐ.సురేష్ బాబుకి సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా సి సి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామ%శీ%లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

### గుర్తింపుగా మొక్క నాటిన ఎస్పీ

ఈ సందర్భంగా కోరుట్ల సర్కిల్ ఆవరణలో ఎస్పీ మొక్కను నాటారు. వార్షిక తనిఖీలకు గుర్తింపుగా ఆయన ఈ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీరాములు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల సి.ఐ సురేష్ బాబు..ఎస్సై లు శ్రీకాంత్, శ్యామ్ రాజ్, నవీన్, రామచంద్రం, సత్తయ్య,సుప్రియ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా పోలీస్ సిబ్బందికి 'హెచ్‌పివి'పై సదస్సు




**నేటి సాక్షి, జగిత్యాల:** మహిళలలో వచ్చే రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్‌ను ముందస్తుగా ఏవిధంగా గుర్తించడం, ఈ క్యాన్సర్‌లు రావడానికి గల కారణాలు, ఈ క్యాన్సర్ బారిన పడకుండా ముందస్తుగా తీసుకోవలసిన 'హెచ్‌పివి' వ్యాక్సినేషన్ గురించి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల వారి సహకారంతో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలో మహిళా పోలీస్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి గారు మాట్లాడుతూ.. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చని, అందువల్ల మహిళలు స్వీయ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. తోటి మహిళలకు కూడా క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఉద్యోగ విధుల్లో నిమగ్నమై ఉంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు మహిళల్లో సాధారణంగా వచ్చే రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ల గురించి అవగాహన కల్పించారు. క్యాన్సర్ స్క్రీనింగ్, వ్యాధి గుర్తింపు పద్ధతులు, ఆరోగ్యకర జీవన శైలి గురించి ప్రెజెంటేషన్లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు గూడూరి హేమంత్, ఆకుతోట శ్రీనివాస రెడ్డి, పద్మిని కుమార్, %ణ+ూ%, గూడూరి శ్రీలత, పోలీస్ కార్యాలయంలోని శశికళ, ఎస్.ఐ గీత,మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్టీ తీగ తగిలి యువరైతు మృతి



**నేటి సాక్షి, నేరడిగొండ :** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతు ప్రాణాల మీదకు తెచ్చింది. పొలంలో వెలాడుతున్న విద్యుత్ ఎల్ టి తీగ తగిలి రైతు మృతి చెందిన విషాధకర సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలిసుల వివరాల ప్రకారం.. మండలంలోని లింగట్ల గ్రామానికి చెందిన యువరైతు సాబ్లే సుభాష్(35) తన చేనులో పత్తి పంటకు కలుపు తీస్తున్న క్రమంలో చేనులో వేలాడుతూన్న ఎల్టీ లైన్ విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. కొన్ని నెలల నుండి విద్యుత్ తీగ వేలాడుతున్న విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా దానిని బాగు చేయాలని ఎన్నో సార్లు మొర పెట్టుకున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వహించారని, వారి నిర్లక్ష్యానికి ఒక నిరుపేద యువ రైతు మృతి చెందాడని స్థానికులు అంటున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పీహెచ్‌సీ అద్దె చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం



**నేటి సాక్షి, ఖైరతాబాద్:** జూబ్లీహిల్స్ డివిజన్ జవహర్ నగర్ కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరో గ్య కేంద్రం అద్దె చెల్లింపు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ మండిపడ్డారు. దాదాపు ఏడాది నుంచి అద్దె చెల్లింకపోవడంతో బిల్డింగ్ యాజ మాన్యం అక్కడినుంచి ఆరోగ్య కేంద్రం తీసివేయ్యాలని పట్టుబడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి ఆరోగ్య కేంద్రం నూతన భవనం కట్టేదాకా ఇక్కడే కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవహర్ నగర్, బీజేఆర్ నగర్‌లో కొత్త ఆరోగ్య కేంద్రాలు నిర్మించడానికి రూ.1.43 కోట్లు నిధులు మంజూరయ్యాయని, ఇక్కడ ఉన్న ఖాళీ స్థలంలో ఎమ్మార్వో ఎన్‌వోసీ ఇస్తే, జీహెచ్ఎంసీ భవనాన్ని కట్టడానికి సిద్ధంగా ఉందన్నారు. గతంలో ఎమ్మెల్యే ఇస్తానన్న రూ.2 లక్షలు ఈ బిల్డింగ్ అద్దెకు వినియోగించాలని కోరారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాలు
- వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లు.. సీజనల్ వ్యాధులు.. శానిటేషన్ పై రివ్యూ మీటింగ్




**నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య):** వనమహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వన మహోత్సవం, శానిటేషన్, సీజనల్ వ్యాధులు,ఇందిరమ్మ ఇండ్లు,అదనపు కలెక్టర్ బిఎస్ లత, కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. వన మహోత్సవం కార్యక్రమం క్రింద మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం 48లక్షల పైగా మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామని అన్నారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అన్నారు. ప్రతి శాఖ మొక్కలు నాటడం కొరకు స్థలాల ఎంపిక జూన్ 30 వరకుపూర్తి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు. 2 మీటర్ల ఎత్తు ఉండేటట్లు చూడాలన్నారు.

### విద్యుత్ వైర్ల కింద మొక్కలు నాటొద్దు

అదేవిధంగా విద్యుత్ వైర్లు స్తంభాల కింద మొక్కలు నాటడానికి వీలులేదని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ ఇచ్చిన కొలతల ప్రకారం ఉండేటట్లు ముగ్గులు పోయించాలి పనులు వేగవంతం చేయించాలి రాష్ట్రంలోనే మన జిల్లా ముందుండేలా చూడాలని ఆగస్టు 15 వరకు పూర్తి కావాలని అధికారులకు ఆదేశించారు.

### వైద్యాధికారులు-సిబ్బంది అలెర్ట్ గా ఉండాలి

వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అలాగే గ్రామాలలో ఆశ వర్కర్లకు ఇంటింటి ఫీవర్ సర్వే లు చేయాలని వ్యాధులకు సంబంధిత మెడిసిన్ అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ అధికారులకు వన మహోత్సవం ఇందిర ఇండ్లు శానిటేషన్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించాడు ఆట నిలిచి ఉన్న వార్డులలో ఆయిల్ బాల్స్ శానిటేషన్ తప్పకుండా ఏర్పాట్లు చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

### జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు

**నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య):** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా స్కూల్ విద్యార్థులకు స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా పోలీసులు నిర్వహించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా లో ఉన్న వివిద పోలీస్ స్టేషన్ పరిడీలో ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులకు స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు.విద్యార్థుల మధ్య పోటీలు నిర్వహించడం ద్వారా మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన పెరుగుతుందన్నారు.ఈ స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ విద్యార్థులు మాదక ద్రవ్యాల వినాశక ప్రభావాలపై ప్రబలంగా తమ ఆలోచనలు పోస్టర్ల రూపంలో, నినాదాల ద్వారా వ్యక్తం చేశారు. అవగాహన కలిగించే శైలి, సృజనాత్మకతకు ప్రాధాన్యతనిస్తూ ఈ పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో ప్రతిభ చూపిన ఉత్తమ స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ లను ఆయా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ లు ఎంపిక చేసి జిల్లా కార్యాలయానికి పంపించడం జరుగుతుందన్నారు. ఎంపికైన ఉత్తమ పోస్టర్లు జిల్లాలో నిర్వహించబోయే ముఖ్య కార్యక్రమంలో ప్రదర్శించబడతాయని పేర్కొన్నారు.అంతే కాకుండా జిల్లా ఎస్పి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని ఎస్పీ కార్యాలయం తెలిపింది.







నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 26 జూన్ 2025 హైదరాబాద్



# భారత్ ఓటమికి ఈ 5 తప్పిదాలే కారణం!

ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ తొలి టెస్టులోనే ఊహించని ఓటమిని ఎదుర్కొంది. హెడ్డింగ్లీలో టెస్ట్ ఓటమితో శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో యువ భారత్‌కు కఠిన పరీక్ష ఎదురైంది. బ్యాటింగ్‌లో ఐదు సెంచరీలు వచ్చాయి. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు కూడా చేశారు. అయినా చివరికి విజయం మాత్రం ఇంగ్లాండ్ చేతికి వెళ్లింది. మ్యాచ్ మొత్తాన్ని గమనిస్తే టీమ్‌ఇండియా కొన్ని కీలక దశల్లో చేసిన పొరపాట్లు కూడా ఓటమికి ముఖ్య కారణం. అయితే ఈ మ్యాచ్?లో భారత్ ఓడిపోవడానికి పలు కారణాలున్నాయి. భారత తొలి ఇన్నింగ్స్‌లో 430/3 వద్ద పటిష్టంగా కనిపించింది. ఆ దశలో స్కోరు 600కు తీసుకెళ్లాల్సింది. కానీ, ఒక్కసారిగా కుప్పకూలిపోయి 471 వద్దే ఆగిపోయింది. ఆఖరి ఏడు వికెట్లకు కేవలం 41 పరుగులే రావడం బిగ్ షాక్. రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే కథ. పంత్, రాహుల్ చక్కగా ఆడినా 333/5 వద్ద ఉన్న భారత్, చివరికి 364కే ఆలౌటైంది. సాయి సుదర్శన్ డెబ్యూట్‌లో నిరాశపరిచాడు. మిడిలార్డర్, అలాగే ఆ తరువాత బ్యాటింగ్ లైనప్ విఫలమవడంతో మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేసింది. ఇంగ్లాండ్ బ్యాటర్లు కీలక దశల్లో కొన్ని పొరపాట్లు చేశారు. తొందరపాటులో షాట్స్ అడగా మంచి క్యాచ్‌లు వచ్చాయి. కానీ, భారత ఫీల్డర్లు వాటిని వదిలేశారు. జైస్వాల్ ఒక్కడే నాలుగు క్యాచ్‌లు నేలపాలు చేశాడు. ముఖ్యంగా బెన్ డకెట్ 97 వద్ద ఉన్నప్పుడు వదిలేసిన క్యాచ్ మ్యాచ్‌ను మలుపు తిప్పిందని చెప్పవచ్చు. ఆ లైఫ్ తర్వాత 149 పరుగులు చేసి మ్యాచ్ హీరోగా నిలిచాడు. పంత్ సైతం కీపింగ్‌లో జాగ్రత్త లేకుండా కనిపించడంతో భారత ఫీల్డింగ్ మొత్తం నిలదొక్కుకోలేకపోయింది. బుమ్రా మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసి ఇంగ్లాండ్ బ్యాటర్లకు బ్రేక్స్ వేశాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. సిరాజ్ ప్రభావం చూపలేకపోయాడు. శార్దూల్ అంచనాలను అందుకోలేకపోయాడు. ప్రసీద్ అన్‌ఫిట్‌గానే కనిపించాడు. ఓ లెగ్ స్పిన్నర్ లేదా పేసర్ మించి ఉండాల్సింది కానీ, జట్టు కూర్పులో ఆ లోటు స్పష్టంగా కనిపించింది. ప్రత్యామ్నాయాలు లేకపోవడం భారత్‌కు చిక్కు తెచ్చింది. భారత బౌలింగ్?లో బుమ్రాపై ఆధారపడటం అనేది పెద్ద లోపంగా మారింది. మొదటి ఇన్నింగ్స్‌లో మెరుపులు మెరిపించిన అతను, రెండో ఇన్నింగ్స్‌లో దూకుడు తగ్గింది. ఇంగ్లాండ్ టాపార్డర్ అతడిని ఎదుర్కొన్నాక మిగతా బౌలర్లు పూర్తిగా బలహీనంగా మారిపోయారు. బుమ్రా పని చేయనపుడు భారత్ ఆట వెలవెలబోయింది. ఇంగ్లాండ్ ఈ మ్యాచ్‌ను చాలా బాగా ప్లాన్ చేసుకుంది. టాపార్డర్ నిలకడగా ఆడింది. తొలి ఇన్నింగ్స్‌లో పాప్ సెంచరీ, బ్రూక్ అర్ధ సెంచరీతో 465 పరుగులు చేశాడు. నాలుగో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్? 371 లక్ష్యాన్ని మంచి కాన్ఫిడెన్స్?తో చేధించింది. ఒకవైపు డకెట్ భారీ సెంచరీ, మరోవైపు క్రాలీ, రూట్ హాఫ్ సెంచరీలు మ్యాచ్?కు టర్నింగ్ పాయింట్లు అయ్యాయి. టీమ్‌ఇండియా తడబాటు సమయంలో ఇంగ్లాండ్ సాఫీగా విజయాన్ని అందుకుంది.



ఈ మ్యాచ్ ఓటమి పెద్ద వైఫల్యం కాకపోయినా, చాలా స్పష్టమైన సందేశాలు ఇచ్చింది. యువ టీమ్ ఉన్నా, అవకాశాలు కోల్పోవడంలో అనుభవ లోటు కనిపించింది. ఫీల్డింగ్ మెరుగుపరచాలి. బ్యాటిం గ్‌లో మిడిల్ ఆర్డర్ బలోపేతం చేయాలి. ఒక బౌలర్‌పై ఆధారపడే బదులు, పేస్, స్పిన్ బలాన్ని సమం గా బ్యాలెన్స్ చేయాల్సిన అవసరం ఉంది. ఇక తదుపరి బర్మింగ్హామ్‌లో జరిగే రెండో టెస్టులో భారత్ తిరిగి పుంజుకోవాలంటే ఈ పొరపాట్లు జరగకుండా కాస్త జాగ్రత్తగా ఆడాల్సిందే.

## చెత్తరికార్డును మూటగట్టుకున్న గిల్..!!

లీడ్స్‌లోని హెడింగ్లీలో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ భారత్‌ను ఘోరంగా ఓడించింది. 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లోని ఈ మొదటి మ్యాచ్ చివరి రోజు చివరి సెషన్ వరకు ఉత్కంఠభరితమైన పోటీని చూసింది. ఇంగ్లాండ్ 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి 5 వికెట్లు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఇది ఇంగ్లాండ్ గడ్డపై టెస్ట్ క్రికెట్‌లో రెండవ అత్యధిక విజయవంతమైన పరుగుల వేట అని చెప్పవచ్చు. ఇంగ్లాండ్ ఓపెనర్ బెన్ డకెట్ చివరి రోజున 149 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి ఇంగ్లండ్ విజయానికి పునాది వేశాడు. ఇప్పుడు భారత్ 148 సంవత్సరాల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో ఐదుగురు బ్యాట్స్‌మెన్ నుండి సెంచరీలు సాధించినప్పటికీ ఓటమిని ఎదుర్కొన్న మొదటి జట్టుగా నిలిచింది.రిషబ్ పంత్ రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలు (134, 118) సాధించగా.. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ (147), యశస్వి జైస్వాల్ (101), కేఎల్ రాహుల్ (137) కూడా సెంచరీలు చేశారు. కానీ ఈ సెంచరీలన్నీ కూడా వృధా అయ్యాయి. ఈ ఓటమితో శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా తన తొలి టెస్ట్ మ్యాచ్‌ను కూడా కోల్పోయాడు. ఈ మ్యాచ్ అనేక చారిత్రక రికార్డులను సృష్టించింది. ముఖ్యంగా ఓటమి ఉన్నప్పటికీ భారత బ్యాటింగ్ పరంగా...అత్యధిక వ్యక్తిగత సెంచరీలు చేసిన జట్టుగా భారత్ కొత్త రికార్డును సృష్టించింది. రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు చేసిన యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ లు మంచి ఆటతీరు కనబరిచారు. భారత జట్టు మొత్తం 5 సెంచరీలు చేసింది. ఇది ఓడిపోయిన జట్టు సాధించిన విజయం అని చెప్పవచ్చు.




## చెత్త ఫీల్డింగ్, లోయరార్డర్ వైఫల్యం

### ఏ ఒకరి వల్లో ఈ పరాజయం ఎదురవ్వలేదు

### తొలి టెస్ట్ పరాజయంపై కోచ్ గౌతమ్ గంభీర్

ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్ పరాజయంపై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించాడు. ఇది సమష్టి వైఫల్యమని, ఏ ఒకరి వల్లో ఈ పరాజయం ఎదురవ్వలేదని స్పష్టం చేశాడు. తమ జట్టు ఓడినా.. గెలిచినా.. కలిసికట్టుగానే చేస్తుందని తెలిపాడు. తొలి ఇన్నింగ్స్‌లో 570-580 పరుగులు చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదని అభిప్రాయపడ్డాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లీడ్స్ వేదికగా మంగళవారం ముగిసిన మ్యాచ్‌లో టీమిండియా 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే. చెత్త ఫీల్డింగ్, లోయరార్డర్ వైఫల్యం టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న గౌతమ్ గంభీర్.. ఆటగాళ్లకు అండగా నిలిచాడు.'ఈ మ్యాచ్ ఓటమికి ఏ ఒక్క ఆటగాడిని లేదా జట్టును నిందించడానికి నేను ఇక్కడ లేను. మేం కలిసి గెలుస్తాం. కలిసి ఓడిపోతాం. భారత బౌలింగ్ విభాగం అనుభవం లేనిది. సిరాజ్, బుమ్రా మినహా మిగతా బౌలర్లకు టెస్ట్ క్రికెట్ ఆడిన అనుభవం లేదు. వీరిలో ఒకరు మూడు, మరొకరు ఐదు మ్యాచ్‌లు ఆడితే.. ఇంకొకరు అరంగేట్రమే చేయలేదు. 2022లో జట్టులో 40 మ్యాచ్‌లు ఆడిన అనుభవం కలిగిన పేసర్లు ఉన్నారు కాబట్టి 20 వికెట్లు తీసేవారు. కానీ ప్రస్తుత బౌలింగ్ విభాగానికి అంత అనుభవం లేదు. వారికి తగిన సమయం ఇవ్వాలి. ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్ వంటి బౌలర్లు భవిష్యత్తులో రాణించడానికి తగిన మద్దతు ఇవ్వాలి. కేవలం ఒక టెస్ట్ ఆధారంగా వారిని అంచనా వేయడం సరికాదు.తొలి ఇన్నింగ్స్‌లో 570-580 పరుగులు చేసి ఉంటే మ్యాచ్‌పై పట్టు సాధించేవాళ్లం.లోయరార్డర్ బ్యాటింగ్ వైఫల్యం నిరాశకు గురిచేసింది. యశస్వి జైస్వాల్ వంటి అత్యుత్తమ ఆటగాళ్లు క్యాచ్‌లు వదిలేయడం సరికాదు. కానీ ఏ ఆటగాడు ఉద్దేశపూర్వకంగా అలా చేయరు. వరల్డ్ బెస్ట్ ఆటగాళ్లు కూడా క్యాచ్‌లు వదిలేస్తారు. శార్దూల్ ఠాకూర్‌ను బౌలింగ్ ఆల్‌రౌండర్‌గానే జట్టులోకి తీసుకున్నాం. కానీ రవీంద్ర జడేజా అద్భుతంగా బౌలింగ్ చేయడంతో కెప్టెన్ సహజంగానే తక్కువ ఓవర్లు ఇచ్చి ఉంటాడు. రెండో ఇన్నింగ్స్‌లో శార్దూల్ కీలకమైన రెండు వికెట్లు తీసాడు. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌కు ఇదే తొలి మ్యాచ్. అతనికి కాస్త సమయం ఇవ్వాలి. కెప్టెన్‌గా సక్సెస్ అవ్వడానికి కావాల్సిన అన్ని లక్షణాలు శుభ్‌మన్ గిల్‌లో ఉన్నాయి. కెప్టెన్‌గా అరంగేట్ర మ్యాచ్‌లోనే సెంచరీ సాధించాడు.ఈ సిరీస్‌లో జస్ప్రీత్ బుమ్రా మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడుతాడు. అతను ఆడే తదుపరి రెండు మ్యాచ్‌లు ఏంటా? అనేవి ఇంకా నిర్ణయించలేదు. అతని వర్క్‌లోడ్‌ను మేం పరిశీలించాల్సి ఉంది. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ సెంచరీలు చేయడంతో పాటు రిషభ్ పంత్ రెండు సెంచరీలు చేశాడు. వాస్తవానికి ఇది అద్భుతమైన ఆరంభం.'అని గౌతమ్ గంభీర్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. అనంతరం ఇంగ్లండ్ 465 పరుగులు చేయడంతో భారత్‌కు 6 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 364 పరుగులు చేసింది. దాంతో ఇంగ్లండ్ ముందు 371 పరుగుల భారీ లక్ష్యం నమోదైంది. లక్ష్యఛేధనకు దిగిన ఇంగ్లండ్ 82 ఓవర్లలో 5 వికెట్లకు 373 పరుగులు చేసి గెలుపొందింది. బెన్ డకెట్(170 బంతుల్లో 21 ఫోర్లు, సిక్స్‌తో 149) సెంచరీతో చెలరేగగా.. జాక్ క్రాలీ(126 బంతుల్లో 7 ఫోర్లతో 65), జోరూట్(84 బంతుల్లో 6 ఫోర్లతో 53 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు.

**గౌతమ్ గంభీర్‌పై అభిమానులు ఆగ్రహం**

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లీడ్స్ వేదికగా మంగళవారం ముగిసిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన టీమిండియా 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. 371 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా కాపాడుకోలేకపోయింది. ఐదో రోజు ఆటలో ఫస్ట్ సెషన్‌లో భారత బౌలర్లు ఒక్క వికెట్ తీయలేకపోయారు. ఓపెనర్లు తొలి వికెట్‌కు 188 పరుగులు జోడించారు. ఆ తర్వాత భారత బౌలర్లు వికెట్లు తీసినా.. ఫలితం లేకపోయింది. ఈ పరాజయం నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతని అనాలోచిత నిర్ణయాల కారణంగానే టీమిండియా ఓటమిపాలైందని మండిపడుతున్నారు. టీమిండియా గెలిచినప్పుడు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ని కొనియాడి.. ఓడితే శుభ్‌మన్ గిల్‌ను నిందించడం ఏంటని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. గంభీర్ పర్యవేక్షణలో టీమిండియా టెస్ట్‌ల్లో వరుస పరాజయాలను ఎదుర్కొంటుంది. జట్టు ఎంపిక సరిగ్గా లేకపోవడం, అనుభవం కలిగిన ఆటగాళ్లను తీసుకోకపోవడంతో టీమిండియా ఓటమిపాలైందని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలిచింది. కానీ టెస్ట్‌ల్లో ఘోర పరాజయాలను ఎదుర్కొంది. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో 3-0తో క్లీన్ స్వీప్ అయ్యింది. ఆస్ట్రేలియా గడ్డపై ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 3-1తో కోల్పోయింది. ఈ పరాజయాలతో డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. గంభీర్ పర్యవేక్షణలో భారత్ గెలిచిన టెస్ట్ సిరీస్ ఒక్కటే. అది కూడా పసికూన బంగ్లాదేశ్‌పై 2-0తో గెలుపొందింది.ఇంగ్లండ్ పర్యటనకు ముందు కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించారు. గంభీర్ కారణంగానే ఈ ఇద్దరు తప్పుకున్నారని కూడా ప్రచారం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత్.. తొలి మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో సత్తా చాటింది. 474 పరుగుల భారీ స్కోర్ చేసింది. కానీ బౌలర్ల వైఫల్యం టీమిండియా విజయవకాశాలు దెబ్బతీసింది. లెఫ్టార్మ్ పేసర్ లేకుండా బరిలోకి దిగడం టీమిండియా ఓటమికి కారణమైందని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. ప్రసిధ్ కృష్ణ స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించి ఉంటే ఫలితం మరోలా ఉండేదని అభిప్రాయపడుతున్నారు.విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తీసుకోకుండా అతనిపై ఒత్తిడి చేయాల్సిందని కామెంట్ చేస్తున్నారు. గంభీర్ పెత్తనం కారణంగానే కోహ్లీ తప్పుకున్నాడని మండిపడుతున్నారు. కెప్టెన్‌గా పెద్దగా అనుభవం లేని శుభ్‌మన్ గిల్‌కు టీమిండియా టెస్ట్ సారథ్య బాధ్యతలు ఇవ్వడం కూడా సరికాదని అభిప్రాయపడుతున్నారు. బౌలింగ్ విభాగం మరీ బలహీనంగా ఉందని, బుమ్రా తప్పా అనుభవం కలిగిన బౌలరే లేదని మండిపడుతున్నారు. గంభీర్ తనకు నచ్చిన ఆటగాళ్లను ఎంపిక చేస్తున్నాడని, హర్షిత్ రాణాను తీసుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. గంభీర్ ఇలానే తనకు నచ్చిన నిర్ణయాలు తీసుకుంటే జట్టుకు తీవ్ర నష్టం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు.



## తొలి టెస్టు ఓడినా పంత్ ఆల్‌టైమ్ రికార్డ్

### ర్యాంకింగ్స్‌లో ఏడో ప్లేస్ కు దూసుకొచ్చిన పంత్

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ రిషభ్ పంత్ సత్తా చాటాడు. బుధవారం రిలీజైన టెస్టు ర్యాంకింగ్స్‌లో పంత్ కెరీర్ అత్యుత్తమ స్థానం దక్కించుకున్నాడు. ఒక స్థానం మెరుగుపర్చుకున్న పంత్ ప్రస్తుతం 801 రేటింగ్స్‌తో ఏడో ప్లేస్‌కు దూసుకొచ్చాడు. టీమ్‌ఇండియా ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (851 రేటింగ్స్) నాలుగో ప్లేస్‌లో కొనసాగుతుండగా, ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ (889 రేటింగ్స్) అగ్ర స్థానాన్ని పదిలం చేసుకున్నాడు.రీసెంట్‌గా హెడింగ్లీలో ఇంగ్లాండ్‌తో ముగిసిన టెస్టులో పంత్ అద్భుతంగా ఆకట్టుకున్నాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీ బాది జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 134 రన్స్ చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో 118 పరుగుల సాధించాడు. దీంతో ఒకే మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లోనూ సెంచరీ నమోదు చేసిన రెండో బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. పంత్ కంటే ముందు జింబాబ్వే దిగ్గజ బ్యాటర్ అండీ ఫ్లవర్ ఈ ఫీట్ సాధించాడు. కాగా, టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్?మన్ గిల్ రీసెంట్?గా ఇంగ్లాండ్?పై సెంచరీతో ఏకంగా ఐదు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. గిల్ ప్రస్తుతం 660 రేటింగ్స్‌తో 20వ స్థానంలో ఉన్నాడు. ఇక టాప్ 10లో టీమ్‌ఇండియా నుంచి జైస్వాల్, పంత్ ఇద్దరు బ్యాటర్లే ఉన్నారు. మరోవైపు, బౌలింగ్ విభాగంలో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 903 రేటింగ్స్‌తో టాప్‌లోనే ఉన్నాడు. ఇటీవల ఇంగ్లాండ్?పై తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లతో రాణించిన బుమ్రా అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. టాప్ 10లో టీమ్‌ఇండియా నుంచి బుమ్రా ఒక్కడే ఉండడం గమనార్హం. సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా మూడు స్థానాలు దిగజారి, 13వ ప్లేస్ (706 రేటింగ్స్)కు పడిపోయాడు.

## జోష్ టంగ్ అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతోనే విజయం

### ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్



జోష్ టంగ్ అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతోనే విజయం సాధించామని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అన్నాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లీడ్స్ వేదికగా మంగళవారం ముగిసిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది. ఈ గెలుపుతో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన బెన్ స్టోక్స్.. జోష్ టంగ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. రెండు ఇన్నింగ్స్‌లో జోష్ టంగ్ అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో మ్యాచ్‌ను తమవైపు మలుపు తిప్పాడని కొనియాడాడు.రెండో ఇన్నింగ్స్‌లో అతని స్పెల్ గేమ్ ఛేజింగ్ మూమెంట్‌గా నిలిచిందన్నాడు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడంపై విమర్శలు రాగా.. బెన్ స్టోక్స్ సమర్థించుకున్నాడు. 'లీడ్స్‌లో మాకు మధుర జ్ఞాపకాలున్నాయి. వాటికి మరొకటి తోడైంది. ఆఖరి రోజు ఆటలో భారీ లక్ష్యాన్ని చేధించడం, ఈ గొప్ప టెస్ట్‌లో భాగం కావడం అద్భుతం. బంతి వేయకముందే ఏం జరుగుతుందో ఊహించలేం. మనకు ఏది మంచిదనిపిస్తే ఆ నిర్ణయమే తీసుకుంటాం. బౌలింగ్ ఎంచుకునేటప్పుడు గెలవడానికి మాకు ఏది బెస్ట్ ఆప్షనో దానిపై మాత్రమే ఫోకస్ పెట్టాం.ప్రత్యర్థి మెరుగైన ప్రదర్శన చేసే అవకాశం ఉన్నా.. బౌలింగ్ ఎంచుకోవడమే సరైన నిర్ణయం అనిపించింది. తొలి రోజు మొదటి సెషన్‌లో మేం అద్భుతంగా బౌలింగ్ చేశాం. కానీ భారత్ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ఈ మ్యాచ్ ఆసాంతం ఏ సమయంలోనూ నేను తప్పుడు నిర్ణయం తీసుకున్నానని ఏ మాత్రం అనుకోలేదు.బెన్ డకెట్ అసాధారణ బ్యాటర్. ఛేజింగ్‌లో ఓపెనింగ్ చేయడం చాలా కష్టం. కానీ జాక్ క్రాలీతో కలిసి బెన్ డకెట్ అసాధారణ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అది మా విజయానికి గట్టి పునాదిగా మారింది. జాక్ క్రాలీ కూడా నిలకడగా ఆడి విలువైన 60 పరుగులు చేశాడు. ఇద్దరు సమన్వయంతో అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. లక్ష్యాలను ఛేదిస్తే ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. అనంతరం ఇంగ్లండ్ 465 పరుగులు చేయడంతో భారత్‌కు 6 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 364 పరుగులు చేసింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
8 హైదరాబాద్ గురువారం 26 జూన్ 2025






# భారీ సినిమా నుంచి శ్రీలీల అవుట్

ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ బ్యూటీగా దూసుకుపోతుంది అందాల భామ శ్రీలీల. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసి మెప్పిస్తుంది. పెళ్లి సందడి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయమైంది శ్రీలీల. తొలి సినిమానే దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో చేసింది ఈ చిన్నది. ఆతర్వాత మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన ధమాకా సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. కానీ ఆ తర్వాత శ్రీలీల చేసిన సినిమాలేవీ బాక్సాఫిస్ దగ్గర విజయాన్ని సాధించలేకపోయాయి. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందుకున్నప్పటికీ ఈ అమ్మడి అనుకున్నంత సక్సెస్ మాత్రం రాలేదు. భగవంత్ కేసరి సినిమా హిట్ అయినప్పటికీ ఆ హిట్ బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. మహేష్ బాబు గుంటూరు కారం సినిమాలో నటించినా కూడా ఆ సినిమా కూడా నిరాశపరిచింది. చివరగా నితిన్ తో రాబిన్ హుడ్ సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటిస్తుంది ఈ అమ్మడు. అలాగే అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న లెనిన్ అనే సినిమాలోనూ హీరోయిన్ గా నటిస్తుంది. మొన్నామధ్య ఈ సినిమా నుంచి పోస్టర్ ను కూడా విడుదల చేశారు. అయితే ఇప్పుడు అఖిల్ సినిమా నుంచి శ్రీలీల తప్పుకుందని తెలుస్తుంది.




# సుమంత్ సినిమాను మెచ్చుకున్న మహేశ్

మహేష్ బాబు ఎంత పెద్ద స్టార్ హీరోనో అంతే మంచి మనిషి.. సాయంలోనే కాదు తన సినిమాలతో పాటు పక్కవారి సినిమాలను కూడా ఎంతో సపోర్ట్ చేస్తూ ఉంటారు. చిన్న సినిమా పెద్ద సినిమా అని తేడా లేకుండా తన సపోర్ట్ అందిస్తూ ఉంటారు. ఇప్పటికే మహేష్ బాబు ఎన్నో సినిమాల టైటిల్స్, టీజర్లు, సాంగ్స్ ను రిలీజ్ చేశారు. అలాగే తాను చూసిన సినిమా ఏదైనా మంచిగా అనిపిస్తే వెంటనే సోషల్ మీడియా వేదికగా ఆ సినిమా టీమ్ కు అభినందనలు తెలుపుతారు మహేష్. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆయన ఓ ఎమోషనల్ డ్రామా పై ప్రశంసలు కురిపించారు. ఇటీవలే కుబేర సినిమా పై ప్రశంసలు కురిపించిన మహేష్ తాజాగా మరో సినిమాను అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ సినిమా ఏ దంటే.. ఇటీవల విడుదలై మంచి రెస్పాన్స్ సొంతం చేసుకున్న సినిమాల్లో అనగనగ సినిమా ఒకటి. సుమంత్, కాజల్ చౌదరి జంటగా నటించిన ఈ సినిమా ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కింది. ఈ సినిమాలో సుమంత్ తన నటనతో ఆకట్టుకున్నాడు. ఈ సినిమా డైరెక్ట్ గా ఓటీటీలో విడుదలైంది. తండ్రి కొడుకు మధ్య ఉండే ఎమోషనల్ బాండ్ ను చక్కగా చూపించారు. ఈ సినిమా చూసిన ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా తెలిపారు. తాజాగా మహేష్ బాబు కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపించాడు.




# ఆ స్టార్ హీరోయిన్ బాత్రూమ్‌లో నా ఫొటో ఉండేది : సల్మాన్‌ఖాన్

బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. రీసెంట్ డేస్ లో సల్మాన్ ఖాన్ నటించిన సినిమాలు వందకోట్ల మార్క్ ను దాటేశాయి. కాగా హిట్స్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసి మెప్పిస్తున్నారు. ఇటీవలే మురగదాస్ తో కలిసి సికిందర్ అనే సినిమా చేశాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఊహించని విధంగా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటించింది. అలాగే కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటించింది. ఇప్పుడు సల్మాన్ తన సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడు. 50 వయసు దాటినా కూడా సల్మాన్ ఖాన్ పెళ్లి చేసుకోకుండా బ్యాచిలర్ గా ఉన్నాడు. అంతే కాదు ఈమధ్య సల్మాన్ ఖాన్ ను చంపేస్తామని ఓ గ్యాంగ్ బెదిరిస్తున్న విషయం తెలిసిందే.. ఇదిలా ఉంటే తాజాగా సల్మాన్ ఖాన్ కపిల్ శర్మ షోకు గెస్ట్ గా హాజరయ్యాడు. ఈ షోలో ఆయన ఆసక్తికర కామెంట్స్ చేశాడు. ఈ షోలో సల్మాన్ ఖాన్ ఫోటోలను ఫ్లక్సీల్లో, రోడ్డుపక్కన, సెలూన్ షాప్స్ లో ఎలా వాడుకుంటారో ఫోటోలు వేసి చూపించారు. ఈ ఫోటోలకు స్లామం పడిపడి నవ్వుకున్నాడు. అలాగే ఆయన మాట్లాడుతూ హీరోయిన్ కరీనా కపూర్ బాత్రూమ్‌లో కూడా నా పోస్టర్ ఉందని విన్నాను. నేను ఒకసారి వల్ల ఇంటికి కూడా వెళ్లి చూశా.. అప్పుడు ఆమె వయ-సు 8 ఏళ్ళు ఉంటాయి. ఆతర్వాత ఆమెకు 15 ఏళ్ళు వచ్చాకా నా పోస్టర్ తీసేసి రాహుల్ రాయ్ పోస్టర్ పెట్టుకుంది అని చెప్పుకొచ్చాడు.



# టాలీవుడ్‌లో కనిపించని బేబమ్మ

ఉప్పెన సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది ఈ వయ్యారి. బ్యాక్ టూ బ్యాక్ హిట్ సినిమాలతో ఆకట్టుకుంది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో హ్యాట్రిక్ హిట్స్ ఖాతాలో వేసుకుంది ఈ వయ్యారి. తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. అయితే వరుసగా మూడు హిట్స్ ఖాతాలో వేసుకున్న ఈ వయ్యారి.. ఆ తర్వాత ఆమె కెరీర్ ఊహించని విధంగా మారిపోయింది. వరుసగా హ్యాట్రిక్స్ హిట్స్ అందుకున్న మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, మనమే వంటి సినిమాలు వరుస ప్లాపులు పడ్డాయి. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం జస్ట్ ఫర్ ఛేంజ్ చిత్రంతో మలయాళంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాతో అక్కడ బేబమ్మకు మంచి క్రేజ్ వచ్చేసింది. ఇక ఇప్పుడు తమిళంలోనూ అవకాశాలు అందుకుంటుంది. కార్తీ సరసన వా వాతియార్ సినిమాలో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ విడుదల కావాల్సి ఉ ండగా అనుహ్యంగా వాయిదా పడింది. అలాగే తమిళంలో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ చిత్రంలో నటిస్తుంది. ఈ మూవీ సెప్టెంబర్ 18న అడియన్స్ ముందుకు రానుంది. వీటితోపాటు జీని అనే తమిళంలో చిత్రంలో నటిస్తుంది. ఇవే కాకుండా బేబమ్మకు తమిళంతోపాటు మలయాళంలోనూ మరిన్ని ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా మరో క్రేజ్ ఛాన్స్ కొట్టేసింది. పృథ్వీరాజ్ సుకుమార్ రూపొందిస్తున్న ఖలీఫా చిత్రంలో ఈ అమ్మడు కనిపించే ఛాన్స్ ఉ న్నట్లు టాక్. 2022లోనే ఈ మూవీ ప్రకటన వచ్చినప్పటికీ .. పృథ్వీరాజ్ వరుస సినిమాలతో బిజీగా ఉండడంతో సినిమా ఆలస్యమయ్యింది. ఇక ఇప్పుడు జూలై నుంచి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది.



# పాండ్యతో డేటింగ్‌పై స్పందించిన నటి ఇషా

టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యతో బాలీవుడ్ నటి ఇషా గుప్తా డేటింగ్‌లో ఉన్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలపై ఎట్టకేలకు స్పందించింది నటి ఇషా గుప్తా. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఇషా గుప్తా మాట్లాడుతూ.. అవును, మేమిద్దరం కొంతకాలం మాట్లాడుకున్నాం. కానీ మేము డేటింగ్ చేశామని నేను అనుకోవడం లేదు. కొన్ని నెలల పాటు మా మధ్య సంభాషణలు జరిగాయి. బహుశా ఇది జరగవచ్చేమో, లేదా జరగకపోవచ్చేమో అన్న దశలో ఉ ండేవాళ్లం. మేం డేటింగ్ దశకు చేరుకోకముందే అది ముగిసిపోయింది. కాబట్టి దాన్ని డేటింగ్ అని చెప్పలేం అని వివరించారు. తమ మధ్య ఎలాంటి గొడవలు లేవని, మనస్పర్థలు కూడా రాలేదని.. అయితే మేము కలవడం అనేది రాసిపెట్టిలేదని తెలిపారు. మేమిద్దరూ చాలా భిన్నమైన వ్యక్తులమని, అందుకే విషయాలు ముందుకు సాగలేదని ఇషా చెప్పుకోచ్చారు.

Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...



# ప్రజా సమస్యలపై సమరశీల పోరాటలు నిర్వహించాలి

## పెగడపల్లి మండల నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికలో పాల్గొన్న ఇరుగురాల భూమేశ్వర్



**నేటిసాక్షి పెగడపల్లి కె గంగాధర్ :** పెగడపల్లి మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో సిపిఐ 9వ మండల మహాసభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇరుగురాల భూమేశ్వర్ హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ కార్యాలయాల ముందు సమ-రశీల పోరాటాలు ఉద్యమాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులైన పేదలకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకంలో పారదర్శకతను పాటించాలని. గత ప్రభుత్వాల విధానాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పటిష్టంగా చొరవ తీసుకోవాలన్నారు. ఒక శతాబ్దం పూర్తి చేసుకున్న పార్టీ నాటి నుండి నేటి వరకు ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుంది అన్నారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు చేయాలన్నారు. సిపిఐ పార్టీ సుదీర్ఘ ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు ఎత్తుపల్లాలను చూసిందని. సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజల కోసం పోరాడుతుంది అన్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాట త్యాగాల గుర్తులు ఉన్నాయని అన్నారు.నూతన కార్యవర్గం లో కార్యదర్శి గా శనిగరపు ప్రవీణ్, రాచర్ల సురేష్ సహాయ కార్యదర్శి , గుడ్ల శ్రీనివాస్, కోశాధికారిగా దీకొండ రవికుమార్, ఎన్నుకోబడ్డారు ఈ కార్యక్రమం లో బొమ్మన శంకర్, బొమ్మన బాబు, శ్రీగిరి రాజకుమార్, ఆత్మకూరి రాజేశం, సిపల్లి బాబు, బత్తుల రామకృష్ణ, కోలాపురి హనుమంతు, మల్యాల అంజయ్య, మల్లారపు భూమయ్య, మల్యాల ఎర్రయ్య, నాగవత్ గంగానాయక్, లింగంపల్లి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు

# మాట నిలుపుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- ఇండ్లపై నుండి వెళ్ళిన 11కేవీ కరెంట్ తీగలు తొలగింపు..
- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు




**నేటి సాక్షి పాలేరు , జూన్ 25 :** ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న విద్యుత్ తీగల తొలగింపు సమస్యను ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. వివరాలు ఇలా ఉన్నాయి.. కూసుమంచి మండలం తురకగూడెం గ్రామంలో 1వ వార్డులో ఉన్న ఇండ్లపై నుండి 11 కేవీ వైర్ల తీగను వ్యవసాయ మోటార్ల ట్రాన్స్ఫార్మరంకు అనుసంధానం చేశారు.. దీంతో 11 కేవీ విద్యుత్ తీగలు యమపాశాలుగా మారాయి. గతంలో 11 కేవీ విద్యుత్ తీగలు తగిలి మూగజీవాలు( మేకలు) మృత్యువాత పడ్డాయి.. అదే సమయంలో సదరు మేకలు సాకుతున్న వ్యక్తి ఇంటికి విద్యుత్ సరఫరా అయింది.. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందనే చర్చ గ్రామంలో జరిగింది.. ఇదే విషయంపై గత జనవరిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆరోజు ఇచ్చిన మాటను మర్చిపోకుండా మంగళవారం తురకగూడెంలోని ఇండ్లపై నుండి వెళ్ళిన 11 కేవీ తీగలను తొలగించాడానికి నిధులు మంజూరు చేయించి కొత్తగా విద్యుత్ లైన్లకు శ్రీకారం చుట్టారు.. ఇదే విషయంపై గ్రామస్తులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో కోక్యా నాయక్ , ఏఈ అశోక్ , లైన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు , ఏల్ఏం సంగిశెట్టి గోపి , మల్లెబోయిన సురేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో పూర్తి వివరాలను అందజేయాలి

## పేట డిఆర్డిఏ జిల్లా అధికారి రామకృష్ణారెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 25 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నారాయణపేట జిల్లా డిఆర్డిఏ రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఉపాధి హామీ పనులకు సంబంధించి పలు సమస్యలు 15 దాకా రాసి ఇవ్వాలని ఆయన పంచాయతీ కార్యదర్శులను కోరారు. రెండు రోజుల్లోపు పూర్తిస్థాయిలో నివేదికలను అందజేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆయన కోరారు. ఇట్టి విషయంపై పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ధన్వాడ మండలం ఎంపీడీవో సాయి ప్రకాష్ శెట్టి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పర్యటించిన చెప్కో అడ్వైజరీ కమిటీ బృందం

## మురుగునీటి శుద్ధి విధానాన్ని ప్రశంసించిన బృంద సభ్యులు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి నగరంలో భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారం కొరకు డిల్లీ నుండి తిరుపతికి వచ్చిన కేంద్ర ప్రభుత్వ ప్రజారోగ్య , పర్యావరణ ఇంజనీరింగ్ సంస్థ (చెప్కో) అడ్వైజరీ కమిటీ ప్రతినిధులు బుధవారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్యతో కలసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. అమృత్ లో భాగంగా యుజిడి నెట్వర్క్ ప్రధాన పైప్ లైన్ మెయిన్ లైన్ సమస్యలను పరిష్కరించేందుకు ఢిల్లీ నుంచి మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అర్బన్ అఫైర్స్ అండ్ అమృత్ లోని చెప్కో విభాగం అడ్వైజరీ కమిటీ సభ్యులైన చౌరాసియా, అమిత్ లు తిరుపతికి చేరుకున్నారు. బుధవారం ఉదయం భూగర్భ డ్రైనేజి యుజిడి నెట్వర్క్ ప్రదాన సమస్యగా ఉన్న రేణిగుంట రోడ్డులో భూమిలోకి కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రధాన పైప్ లైన్ చాలా కాలం క్రితం ఏర్పాటు చేశారని, ప్రధానంగా ఉన్న సమస్యలను, తదితర విషయాలను కమిషనర్ అడ్వైజరీ కమిటీ బృందానికి వివరించారు. అనంతరం సభ్యులు నెట్వర్క్ ప్రాబ్లం ఉన్న అన్ని ప్రాంతాల్లో పరిశీలించి సమస్య పరిష్కారం కొరకు చేయాల్సిన ఏర్పాట్లపై నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులతో చర్చించారు. అలాగే తూకివాకం వద్ద నున్న మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. నగరం నుండి మురుగునీరు వస్తున్న విధానం, శుద్ధి చేయడం, పరీక్షలు చేసిన అనంతరం నీటిని తిరిగి వినియోగించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ మురుగునీటి శుద్ధి విధానాన్ని ఇంజినీరింగ్ అధికారులు వివరించారు. ఇక్కడ శుద్ధి చేసిన నీటిని రెండు విధాలుగా వినియోగిస్తామని తెలిపారు. శుద్ధి చేసిన నీటిని కొంత భాగం ల్యాంకో ఫాక్టరీ కి, కొంత నీటిని చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రైతులతో మాట్లాడి పలు విషయాలు తెలుసుకున్నారు. మురుగునీటి శుద్ధి విధానం బాగుందని ఈ మొత్తం విధానాన్ని డాక్యుమెంట్ రూపంలో రూపొందించాలని అధికారులకు సూచించారు. అడ్వైజరీ కమిటీ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ. రమణ, ఏ.ఈ. శిల్ప, మస్తాన్, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్



**నేటి సాక్షి. కొడిమ్యాల 25.జూన్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన నిరుపేదల సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాలన పనులను కొడిమ్యాల మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించి. లబ్ధిదారులను నిర్మిస్తున్న ఇళ్ల కొలతలు. వాటి నాణ్యతలు. పనులు మొదలుపెట్టి ఎన్ని రోజులు అవుతుంది. అని తెలుసుకొని నిర్మాలన పనులు ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారంగానే కట్టుతున్నారా లేదా అని తెలుసుకుని. లబ్ధిదారులందరూ నిర్మాలన పనులు తొందరగా చేపట్టి ముగించుకొని ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులు తీసుకోవాలని సూచించారు. తధానంతరం మోడల్ స్కూల్ ను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పులి మధుసూదన్ గౌడ్. ఎంపీడీవో స్వరూప. ఎమ్మార్వో కిరణ్ కుమార్. ఆర్ ఐ తదితరులు పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ దేవాలయం నిర్మాణానికి విరాళాలు



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 25 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ కట్ట మైసమ్మ అమ్మవారి నూతన పున ప్రతిష్ట దేవాలయ నిర్మాణం కోసం స్వచ్ఛందంగా మరికల్ గాంధీ డాక్టర్ ప్రజా వైద్యశాల రూ,10116/- రూపాయలు , రామకిష్టయపల్లి గోన్ డాల మల్లేష్ రూ, 2016/-రూపాయలు మరికల్ కుర్సలి రఘు అయ్యప్ప టిఫిన్ సెంటర్ అన్నగారు రూ,2016/- రూపాయలు బుధవారం ఇవ్వడం జరిగింది.

# టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిట్టెం పర్ణిక రెడ్డి

## ముఖ్యమంత్రిని కలిసిన పేట ఎమ్మెల్యే



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 25 :** టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం అందుకున్న ఎమ్మెల్యే డా,, చిట్టెం పర్ణిక రెడ్డి బుధవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు మరియు సమస్యల గురించి చర్చించిన పేట ఎమ్మెల్యే వర్ణిక రెడ్డి వివరించారు

# 100 సార్లు దరఖాస్తులు చేసుకున్న ఇల్లు మంజూరు చేయలేదు



**నేటి సాక్షి. నారాయణపేట. జూన్ 25 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని మంది పల్లి గ్రామంలో కులానికి చెందిన కడపయ్య అనే రైతు ఇందిరమ్మ ఇల్లు కోసం గత 100 సార్లు చేసుకున్న తనకు మంజూరు చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే గారు స్పందించి తనకు ఇల్లు మంజూరు చేస్తే అప్పు చేసిన సరే రేకుల షెడ్డు తొలగించి ఇల్లు కట్టుకుంటానని దళిత రైతు కడపయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రేకుల ఇంటిలో నివాసం ఉంటున్నాడని వర్షాకాలంలో కారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోవడం లేదన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి మంజూరు చేయిస్తే అప్పు చేసిన కట్టుకోవడానికి సిద్ధమేనని ఆవేదన వ్యక్తం చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
26 జూన్ 2025


# ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి

## మాదకద్రవ్యాలపై, సైబర్ నేరాల పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి




**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 25 :** బుధవారం రోజు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్, ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశంలో నిర్వహించి జిల్లా పరిధిలో నేరాల నియంత్రణ పై దృష్టి సారించి, పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి సి.సి.టి.యన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,ా ఎండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటి కప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజల కు అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు. మాదకద్రవ్యాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృ ష్టి సారించాలని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లు గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్లను కలుపుతూ ఉండే లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించడం, రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలిగించే విధంగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లో లోపాలున్నట్లయితే నేషనల్ హైవే స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రమాదాల నివారణ కృషి చేయాలని అన్నారు.అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయిని ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా క్రయ విక్రయాల పైన,జూదం,పి.డి.యస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేయాలని సూచించారు. మక్తల్ పోలీసులను అభినందించిన: జిల్లా ఎస్పీ మక్తల్ పరిధిలో పలు దొంగతనం కేసులకు సంబంధించి జూన్ నెలలో ఇద్దరు దొంగలను పట్టుకుని జైలుకు పంపించినందున మక్తల్ పోలీసులకు రివార్డ్ అందజేసి మక్తల్ పోలీసులను ఎస్పి గారు అభినందించడం జరిగింది. ఈ సమావేశంలో డీఎస్పీలు ఎన్ లింగయ్య, మహేష్, సిఐలు శివశంకర్, రామ్లాల్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రాముడు రాజు, రాజా శేఖర్, రాము, భాగ్యలక్ష్మి రెడ్డి, నవీద్, రమేష్, నరేష్, సునీత, పాల్గొన్నారు.

# బిఎంఎస్ పై సిఐటియు జయకేతనం

- టిఐడిసి పరిశ్రమ గుర్తింపు ఎన్నికల్లో
- సిఐటియు వరుసగా 5వ సారి గెలుపు.
- ఈ గెలుపు కార్మికులకు అంకితం
- సీఐటియూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు.



**నేటి సాక్షి జిన్నారం :** పరిశ్రమ ముందు విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన కార్మికులు.కాజిపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని టీఐడీసీ పరిశ్రమ గుర్తింపు ఎన్నికల్లో సిఐటియు గెలుపొందింది. పరిశ్రమలో మొత్తం 161 ఓట్లకు గాను సీఐటీయూ కి 87, బిఎంఎస్ కు 74 ఓట్లు రాగా 13 ఓట్ల తేడాతో బిఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఎస్.మల్లేశంపై సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు విజయం సాధించారు. సిఐటియూ విజయం పట్ల కార్మికులు పరిశ్రమ ఎదుట విజయోత్సవ ర్యాలీ నిర్వహించి స్వీట్స్ పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చుక్కారాములు మాట్లాడుతూ టిఐడిసి పరిశ్రమలో ఐదవ సారి విజయాన్ని అందించిన కార్మికులకు అభినందనలు తెలిపారు, ఈ గెలుపు కార్మికులకే అంకితం అన్నారు. సిఐటియు గెలుపుతో కార్మికుల జీవితాలు బాగుపడతాయని నమ్మిన కార్మికులు భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు సాధించేందుకు ఈ గెలుపు దోహదపడుతుందని అన్నారు. సిఐటియుతోనే కార్మికులకు రక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు భీ మలేషు, జిల్లా కోశాధికారి కే రాజయ్య, యూనియన్ నాయకులు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, శ్రీరాములు ,జగన్ రెడ్డి, ప్రభాకర్, సత్తయ్య, సుధాకర్ గౌడ్ ,వి ఎస్ రాజు, తలారి శ్రీనివాస్ ,సోమన్న, శ్రీధర్ ,మాణిక్యం, నరసింహ గౌడ్, బిలాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి స్విమ్స్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు

## 30 నుంచి నిరవధిక సమ్మెకు నిర్ణయం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** స్విమ్స్ యాజమాన్యం తమ పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నేటి నుంచి (గురువారం నాటి ఉదయం) రిలే నిరాహార దీక్షలు 28న జరిగే చర్చలలో సమస్యలు పరిష్కారం కాకుంటే ఎమర్జెన్సీ విధులు మినహా మిగిలిన అన్ని పనులు చేపట్టకుండా నిరవధిక సమ్మెకు సన్నద్ధం కావాలని స్విమ్స్ ఉద్యోగ కార్మిక సంఘాల సర్వసభ్య సమావేశం నిర్ణయించింది.బుధవారం నాటి ఉదయం స్విమ్స్ ఆసుపత్రి లో జరిగిన సమావేశానికి యూనియన్ అధ్యక్షులు సూరిబాబు అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి రవి కోశాధికారి మారి ముత్తు తదితరులు ఆందోళన ప్రతిపాదనలను సభ్యుల ముందు ఉంచారు.ప్రతిపాదనను కార్మికులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు కందారపు మురళి ప్రసంగిస్తూ ఏడాదిన్నర కాలంగా కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తామని పలుమార్లు ఒప్పందాలను కుదుర్చుకున్నా అమలు చేయడం లేదని టీటీడీ స్విమ్స్ యాజమాన్యాలు కార్మికుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం దారుణమని అన్నారు. కొందరినీ కాంట్రాక్ట్ కార్మికులుగా మరికొందరిని కార్పొరేషన్ ఉద్యోగులుగా వివక్ష చూపుతున్నారని, అందరినీ కార్పొరేషన్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరామని, మూడో తరగతి ఉద్యోగులందరికీ వేతనాలు పెంచి, వార్డుబాయ్ లకి మాత్రం వేతనాలు పెంచలేదని కారణం వారి హెూదాలో శానిటేషన్ అని పేర్కొనడమే కారణమని చెబుతున్నారని, ఇది ఎంతవరకు సమంజసమని తాము ప్రశ్నిస్తే వారం రోజుల్లో సరిదిద్ది వేతనాలు పెంచుతామని ఏడాది కిందట చెప్పారని నేటికీ అమలు చేయకపోతే సామాన్యుడైన పేద కార్మికుడు ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు.సమ్మె నోటీసు ఇచ్చిన తరువాత ఈనెల 18వ తేదీ నుంచి సమ్మెకు వెళ్లాల్సి ఉండగా రోగుల ప్రయోజనాలు దృష్ట్యా వారి ప్రాణాలకు ఇబ్బంది కలుగకూడదని మరో వారం పాటు యాజమాన్యం సమయం కోరితే కార్మిక శాఖ అధికారుల సమక్షంలో అంగీకరించామని వారం తరువాత కూడా అదే పరిస్థితి నెలకొందని అనివార్యమైన పరిస్థితులలో తాము ఆందోళనకి వెళ్లాల్సి వస్తుందని ఆయన వివరించారు.తాజాగా కూడా కార్మికులు విధులు బహిష్కరించడం లేదని విధులు నిర్వహిస్తూనే రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని 29వ తేదీ లోపు సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని కందారపు మురళి ప్రకటించారు.30వ తేదీ నుంచి ఎమర్జెన్సీ విధులు మినహా మిగిలిన అన్ని రకాల విధులను కార్మికులు బహిష్కరించి సమ్మెలో పాల్గొంటారని తెలిపారు ఈ పరిస్థితికి తాము కారణము కాదని యాజమాన్య నిర్లక్ష్యమే ప్రధానమైందని గుర్తు చేశారు. సమ్మె పరిస్థితులు తలెత్తకుండా యాజమాన్యం స్విమ్స్ ఆసుపత్రికి అప్రతిష్ట రాకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకొని కార్మిక సమస్యలను పరిష్కరించాలని కందారపు మురళి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, కార్యనిర్వాహక అధ్యక్షులు కే. వేణుగోపాల్, యూనియన్ నేతలు వేలు, గోపి, జనార్ధన్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్ లతో పాటు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోటి నిధులతో అభివృద్ధి పనులు

## మంత్రివర్యులు వాకిటి శ్రీహరి చొరవతో



**నేటి సాక్షి నారాయణపేట, జూన్ 25 :** మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు మత్స్యశాఖ క్రీడా యోజన శాఖ పశు సంరక్షణ శాఖ వారి ఆదేశాల మేరకు సీసీ రోడ్లు డ్రైనేజీలు మరమ్మతుల పునర్నిర్మాణం గురించి 4 వార్డు లో మండల అధ్యక్షులు ఆర్ పరమేష్, టౌన్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు గారు మాజీ మండల అధ్యక్షులు రైమతుల్లా మాజీ యూత్ ప్రెసిడెంట్ తులసి రాజు యాదవ్, పుల్లరి గణేష్, గడ్డమీది అశోక్ కుమార్, పిట్టల శ్రీనివాసులు, కురుమూర్తి, మాల రఘు, యాదగిరి, కురుమన్న, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీతాలు లేక ఇబ్బంది పడుతున్న 1962 పశు సంచార వైద్య సిబ్బంది




**నేటిసాక్షి,నారాయణపేట జూన్ 25 :** నారాయణపేట జిల్లా:జిల్లా పరిధిలో 2 పశు సంచారా వైద్య సేవలు అందిస్తున్న 1962 సిబ్బంది గత మూడు నెలలుగా జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మేడ్చల్ జిల్లా పశు సంచార వైద్య వాహన సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1962 ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నమెంట్ గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వకున్న కానీ ముగా జీవాలకు తాము వైద్య సేవలు అందిస్తున్నాము అని సిబ్బంది తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1962 పశు సంచార వైద్య సేవల సిబ్బందికి జీతాలు మంజూరీ చేయాలనీ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# అక్రమంగా పట్టా చేసుకున్నారు.




**నేటి సాక్షి, కోటపల్లి :** చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి మండల్ పుల్లగామ గ్రామ శివారులో గల సర్వే నం 167, 68/1, 68/2, 68/3 , 212, 213 జాయింట్ పట్టాకు సంబంధించిన దాదాపు 11 ఎకరాల కి పైన భూమిని దొంగతనంగా దుర్గం శంకర్ ,కావిరి బాపు,దుర్గం అశోక్, దుర్గం రజినీకాంత్ అనే వ్యక్తులు పట్టా చేసుకోవడం జరిగిందని దుర్గం రాజం, దుర్గం శ్రీనివాస్ , దుర్గం సమ్మయ్య ఆరోపించారు.దీనికి సంబంధించిన హక్కు దారులు వాటాదారులు ఉండగా ఎవరికీ తెలియకుండా వారు పట్టా చేసుకోవడం జరిగిందనీ, వీరితోపాటు వీరికి దొంగతనంగా పట్టా చేసిన రెవెన్యూ అధికారుల పైన చట్ట చట్టపరమైన చర్యలు తీసుకొని ఇట్టి పట్టాలను రద్దుచేసి ప్రస్తుతం ఎవరైతే కబ్జాలో ఉంటారో మోక మీద ఉంటారో హక్కుదారులు ఎవరైతే ఉంటారో వారి అందరికీ న్యాయం చేయాలని అన్నారు.అధికార పార్టీకి చెందిన బడా లీడర్ యొక్క హస్తం కూడా ఉంది కాబట్టి ఈ విషయమై మమ్మల్ని చంపడానికి కూడా ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి మాకు వీరి నుంచి రక్షణ కల్పించాలని కోరుతున్నాం అని దుర్గం సమ్మయ్య తెలిపారు. తమకు ఎలాగైనా న్యాయం చేయాలని కోరారు.

# ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించిన పోలీసులు




**నేటిసాక్షి పెగడపల్లి :(కె గంగాధర్ ):** పెగడపల్లి మండలంలో గల మోడల్ స్కూల్ నందు ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆంటీ డ్రగ్ పోస్టర్లను ఆవిష్కరించి, విద్యార్థులు మారకద్రవ్యాలు వాడకుండా వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. తెలంగాణను డ్రగ్ ఫ్రీ తెలంగాణ గా చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఈ కార్యక్రమంలో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్, వారి యొక్క సిబ్బంది వినయ్, శ్రీనివాస్ లు పాల్గొనడం జరిగింది

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పనిచేయాలి-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**




**నేటిసాక్షి, నల్లగొండ :** విద్యార్థులు, యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. అంతర్జాతీయ యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని చిన్న వెంకట్ రెడ్డి పంక్షన్ హాల్‌లో మాదక ద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో, మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడితే అది మెల్ల



మెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సంతోషం కొరకు సేవించడం అలవాటుగా పడి డ్రగ్స్ బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని, డ్రగ్స్ వినియోగా నికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే తెలియజేయాలని సూచించారు. నిషేధిత డ్రగ్స్ వాడకం వలన అనేక నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పని చేయాలని పిలుపునిచ్చారు. నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని, తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక, మానసిక ఆరోగ్య విచ్ఛిన్నం కావడంతో పాటు, ఆర్థిక సమస్యలతో పాటు సమాజంలో గౌరవం లేకుండా పోతుందని అన్నారు. యువత ఒక్కసారి డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదు అయితే భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు మరియు ఏ ఇతర దేశాలకు కూడా వెళ్ళే అవకాశం దొరకక జీవితం అంధకారంలోకి వెళ్తుందని తెలియజేశారు. ఎవరైనా గంజాయి డ్రగ్స్ సేవిస్తే NDPS చట్టం-1985 తో పాటు ఇతర చట్టాల ప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నెంబర్ 8712670266 కు సమాచారం తెలపాలని కోరారు. అనంతరం నేను మాదక ద్రవ్యాల నిరోధకపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ ఎస్సై సైదులు, వివిధ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీశక్తి పీఠం లో వారాహి నవరాత్రులు

**మొట్టమొదటి సారిగా వారాహి దేవీ దీక్షలు**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని రాయలు చెరువు గట్టున వెలసిన శ్రీ శక్తి పీఠం లో వారాహి నవరాత్రులు ఉత్సవాలు ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతూ ఉన్నాయి ప్రతి ఏటా పీఠంలో అనేక భక్తి శ్రద్ధలతో వేడుకగా నవరాత్రి కార్యక్రమాలు జరుగుతున్నాయి అందులో భాగంగా ఆషాడమాసంలో వచ్చేటటువంటి మొదటి తొమ్మిది రోజులను ముక్కు నవరాత్రులని వారాహి దేవి నవరాత్రులు ప్రారంభమవుతున్నాయి మీడియాతో శ్రీశక్తి పీఠం మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు శ్రీకాంత్ , ప్రసాద్ , సుధారాణిలు తెలిపారు నేటి నుంచి 26వ తేదీ ప్రారంభమైన ఉత్సవాలు జూలై 5వ తేదీ వరకు అంగరంగ వైభవంగాజరుగుతాయని తెలిపారు ఆఖరి రోజున జూలై 5వ తేదీన 108 రకాల విశిష్టమైనటువంటి ద్రవ్యాలతోటి మహా పూర్ణాహుతి కార్యక్రమం వివాహం జరుగుతుంది ప్రతిరోజు కూడా ఉదయం అభిషేకం నుండి సాయంత్రం దర్బారు సేవ్ వరకు నిర్వహణ చేయడం జరుగుతుంది సాయంత్రం దర్బారు సేవలో పూజ మాదాసి వారి చేతుల మీదుగా అనేక పూజా కార్యక్రమాలు చేసి వచ్చినటువంటి భక్తులు అందరికీ దర్శనార్థం విచ్చేసినటువంటి భక్తులు అందరికీ కూడా వారి స్వర్ణహస్తాల తోటి ప్రసాదం వినియోగం చేయడం,వితరణ చేయడం జరుగుతుందని చెప్పారు అదేవిధంగా మొట్టమొదటిసారిగా శక్తి పీఠంలో శ్రీ వారాహి దీక్ష కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని రేపటినుండి వారాహి దేవి దీక్ష ప్రారంభం తోపాటు తొమ్మిది రోజులపాటు వారాహి దీక్ష ఉంటుందని పదవ రోజున ఐదవ తేదీ జూలై 5వ తేదీన మహా పూర్ణాహుతి అనంతరం దీక్ష విరమణ చేసేటటువంటి కార్యక్రమం కూడా నిర్వహణ చేయడం జరుగుతూ ఉన్నది దీక్ష తీసుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు అదేవిధంగా ప్రతిరోజు కూడా అనేకమైనటువంటి కార్యక్రమాలు అభిషేకము హోమము ధర్మానసేవ ఏకాదశి సేవా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నామన్నారు

# అక్రమ అరెస్టులతో రాజ్యాంగ ఉల్లంఘనలు




- **మేముసైతం.. చెవిరెడ్డి కోసం..!**
- **నల్ల జెండాలతో నిరసన తెలిపిన పార్టీ శ్రేణులు**
- **అంబేద్కర్ విగ్రహానికి మొరపెట్టుకున్న నేతలు**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** "మేముసైతం చెవిరెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తున్నాం.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు.. అందులో భాగమే చెవిరెడ్డిని లిక్కర్ స్కాం కేసులో ఇరికించడం.. ఆయననే కాదు.. ఆయన బిడ్డను కూడా అందులో కలపడం దుర్మార్గం.. ఇంతకన్నా నీచమైన పని మరొకటి ఉండదు.. అక్రమ అరెస్టులతో రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం కూలిపోక తప్పదు.. చెవిరెడ్డిని, ఆయన బిడ్డను తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపాలని పన్నుతున్న కుట్రలు చాలా కాలం నిలబడవు.. చెవిరెడ్డితో పాటు ఆయన కుటుంబానికి మేమంతా అండగా ఉంటాం.. రెట్టింపు ఉత్సాహంతో పార్టీని ముందుకు నడిపిస్తాం.. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా చేసుకుని మీ కథ తేలుస్తామని హెచ్చరిస్తున్నాం.." అంటూ వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. పాకాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్దనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన పార్టీ నేతలు, కార్యకర్తలు మీరు రాసిన రాజ్యాంగం మరుగునపెట్టి వారు తెచ్చుకున్న రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అమాయకులను జైలు పాలు చేస్తున్నారు.. కూటమి పెద్దల కళ్లు తెరపించడానికి మీరు మళ్లీ పుట్టాలి అంటూ అంబేద్కర్ విగ్రహం ముందు మొరపెట్టుకున్నారు. అంతకు ముందు పార్టీ జెండాలతో పాటు నల్ల జెండాలను చేత బట్టుకున్న పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ, చెవిరెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ కొంత దూరం ర్యాలీ చేశారు. అనంతరం పలువురు పార్టీ నేతలు మీడియాతో మాట్లాడుతూ చంద్రగిరి ప్రజలు అందరికీ చెవిరెడ్డి ఏమిటి..? ఆయన కుటుంబ పరిస్థితులు ఏమిటి..? ఆయన ప్రజలకు చేసిన సేవలు ఎంత..? అన్న విషయాలు తెలుసనన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష కట్టి చెవిరెడ్డితో పాటు ఆయన కుటుంబంపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతోందని, ఇప్పుడు తప్పుడు కేసులు పెడుతున్న అధికారులు, పెట్టిస్తున్న నాయకులు భవిష్యత్తులో అంతకు అంత అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజలకు ఇస్తామన్న సంక్షేమ పథకాలను పక్కదారి పట్టించి ప్రతిపక్షం లేకుండా చేయడానికి అన్ని రకాల కుట్రలు చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు దగ్గరలోనే వున్నాయన్నారు. చెవిరెడ్డి వంటి ప్రజల మనిషిని జైలు పాలు చేసిన వీరికి పాలించే అర్హత లేదన్నారు. పోలీసులు కూడా కూటమి పెద్దలు చెప్పినట్టల్లా ఆడుతున్నారని, చట్టాన్ని న్యాయాన్ని పరిరక్షించడం ఎప్పుడో మరచిపోయారన్నారు. గత ఏడాది కాలంగా ఏపీలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఎక్కడా అమలు కావడం లేదన్నారు. నారా లోకేష్ రాసిన రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుండటం వల్ల ప్రజాస్వామ్యం కనబడకుండా పోయిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం, చెవిరెడ్డిని అక్రమ కేసుల్లో నుంచి త్వరగా బయటకు తీసుకురావడం కోసం నిరతరం పోరాడుతామన్నారు. కూటమి ప్రభుత్వం చెవిరెడ్డికి, ఆయన కుటుంబానికి చేసిన ద్రోహాన్ని చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ తెలియపరుస్తామన్నారు. చెవిరెడ్డి కుటుంబంకు తాము తోడుగా నిలబడతామని, తప్పులు చేస్తున్న పోలీసులు సైతం ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. చెవిరెడ్డికి, ఆయన కుమారుడు మోహిత్‌రెడ్డికి సంబంధం లేని కేసుల్లో అరెస్టులు చేస్తూ ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమన్నారు. ఈ నిరసన ర్యాలీలో చంద్రగిరి, పాకాల, చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం, రామచంద్రాపురం, తిరుపతి రూరల్ మండలాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలి

**అమెజాన్ కంపెనీని సందర్శించిన ఐఎన్టీయూసీ కార్మిక శాఖ అధ్యక్షులు**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కందుకూరు మండలం, బేగరి కంచ గ్రామంలో అమెజాన్ కంపనీలో భూములు కోల్పోయిన కుటుంబాల నిరుద్యోగ, యువతీ, యువకులకు, అమెజాన్ కంపనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అమెజాన్ కంపనీ యాజమాన్యానికి మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టీ యు సి కార్మిక శాఖ అధ్యక్షులు నడికూడ శివ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కంపెనీ ఎచ్ ఆర్ స్పందించి రెండు రోజుల్లో ఉద్యోగ నియామకాలు చెపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువతీ, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ సేన్ రావు ను పరామర్శ



**నేటి సాక్షి నారాయణపేట, జూన్ 25 :** నారాయణపేటకు చెందిన సీనియర్ రిపోర్టర్ కే. భీంషేన్ రావు సతీమణి కే. నాగమణి ( 49) గుండెపోటుతో మృతి చెందగా బుధవారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నారాయణపేట అశోక్ నగర్ ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. భీంషేన్ రావు తో పాటు ఇద్దరు కుమారులు రఘుప్రేమ్, వేంకటేష్ ప్రసాద్ లను ఒదార్శి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఆ భగవంతుడు బాధిత కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని ఆకాక్షించారు మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ మార్కెట్ చెర్మన్ నరసింహ గౌడ్, సుదర్శన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు గందె రవికాంత్, శర్నపల్లి రవికుమార్, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవితను కలిసిన గౌని శ్రీనివాసులు



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 25 :** నిజమాబాద్ ఏమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారిని తన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని గున్ముకుల మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గవినోళ్ల శ్రీనివాస్, మాజీ . సర్పంచ్, గౌని శ్రీనివాస్, మాజీ. ఎంపీటీసీ కలవడం జరిగింది బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని దీనికోసం పార్లమెంట్లో బిల్లు పెట్టాలని పోరాడుతున్న కవిత గారికి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

**పోస్టర్లను ఆవిష్కరించిన పోలీసులు**




**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బుధవారం మాదక ద్రవ్యాల నివారణపై ఎస్ఐ సుధీర్రావు ఆధ్వర్యంలో ఆవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మాదక ద్రవ్యాల నిర్మూలనపై తయారు చేసిన నినాదాలు, పోస్టర్లను పోలీసులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జె తిరుపతి రావు పాల్గొన్నారు. కాగ విద్యార్థులు తయారుచేసిన పలు రకాలైన స్లొగన్స్ మరియు చిత్రాలను ఎస్సై ప్రదర్శన నిమిత్తం తీసుకెళ్లారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
గురువారం
26 జూన్ 2025


# సమాజ అభివృద్ధికి పాటుపడుతున్న పాత్రికేయులు



## లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు

**నేటిసాక్షి, రాయికల్ :** ప్రజలకు ప్రభుత్వానికి స్వచ్ఛంద సంస్థలకు వారధిగా పనిచేస్తూ సమాజ అభివృద్ధికి పాత్రికేయులు పాటుపడుతున్నారని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ (జేఏసీ) కార్యాలయానికి అందించిన వాటర్ డిస్పెన్సరీ ని పాత్రికేయులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను గుర్తించి వార్త రూపంలో క్రోడీకరించి అటు ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకులు అవుతున్నారని పాత్రికేయులను కొనియాడారు. లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వార్తగా మలిచి ప్రజలకు చేరవేస్తూ మరింత మందికి సేవ చేసేందుకు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, మాజీ జడ్ సిలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్, కొమ్ముల ఆది రెడ్డి, వాసం ప్రసాద్, కొత్తపెల్లి రంజిత్, బొడ్డం అంజిరెడ్డి, నవీన్, ఏలిగేటి అనిల్, గంట్యాల ప్రవీణ్, బెక్కం తిరుపతి, జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసవి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగన్,పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

## గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తిరుమల నగర్ పంచాయతీలో వైభవంగా గంగమ్మ జాతరను పంచాయతీ ప్రజలు బుధవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. తిరుమల నగర్ పంచాయతీలోని జాతరకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన స్థానిక ప్రజలు. తిరుమల నగర్ పంచాయతీ ప్రజలు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముందుగా తిరుమల నగర్ పంచాయతీకి విచ్చేసిన ఆయనకు ఘనంగా కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది శాలువతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గంగమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి... ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గంగమ్మ జాతరకు తరలివచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

## ప్రపంచంలో సేవ భావంతో పనిచేస్తున్న సంస్థ లయన్స్ క్లబ్ లయన్స్క్లబ్ 320జి డిస్టిక్ గవర్నర్ ఎన్ వి రావు



**నేటిసాక్షి, రాయికల్ :** ప్రపంచంలోని 210 దేశాలకు పైగా సేవాభావంతో పనిచేస్తున్న సంస్థ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ అని ఆ క్లబ్ 320జి డిస్టిక్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం రాయికల్ లయన్స్ క్లబ్ 2024-, 25 సంవత్సర కాలంలో చేపట్టిన సేవా కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. అనంతరం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ (జేఏసీ) కార్యాలయానికి అందించిన వాటర్ డిస్పెన్సరీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో పేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. లయన్స్ క్లబ్ ప్రధానంగా ఆరోగ్యం, విద్య, పర్యావరణం, విపత్తు సహాయం, మానవతా సహాయం వంటి రంగాలలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. లయన్స్ క్లబ్ అనేది ఒక అంతర్జాతీయ సామాజిక సేవా సంస్థ అని ఇది వివిధ దేశాలలో అనేక క్లబ్‌లను కలిగి సేవ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. లయన్స్ క్లబ్ తమ ప్రాంతంలోని అవసరాలకు అనుగుణంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, మాజీ జడ్ సిలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, కాటిపెల్లి రాంరెడ్డి, క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్, కొమ్ముల ఆది రెడ్డి, వాసం ప్రసాద్, వాసం స్వామి, కొత్తపెల్లి రంజిత్, బొడ్డం అంజిరెడ్డి, కటకం కళ్యాణ్, బొమ్మ కంటి నవీన్, ఏలిగేటి అనిల్, గంట్యాల ప్రవీణ్, కనపర్తి శ్రీనివాస్,బెక్కం తిరుపతి,జిల్లాల సూర్యం రెడ్డి,సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యజమాని వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య

## రాజశేఖర్ మృతి కి కారణమైన రాచకొండ కృష్ణ దంపతులను అరెస్టు చేయాలనీ , ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తుల తో కలిసి యాజమాని ఇంటి ముందు ధర్నా లో సిపిఎం



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి మే 25 :** పెంచికల్ పేట మండలం అగర్ గూడ గ్రామానికి చెందిన రాజశేఖర్ తన యజమాని వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఆయన మృతికి కారణమైన రాచకొండ కృష్ణ దంపతులపై చర్యలు తీసుకోవాలని, కృష్ణతోపాటు ఆయన భార్యను కూడా అరెస్టు చేయాలని కోరుతూ పెంచికల్ పేట మండల కేంద్రంలో గ్రామస్తులతో కలిసి యజమాని ఇంటి ముందు ధర్నాలో సిపిఎం నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న మాట్లాడుతూ రాజశేఖర్ కుటుంబం నిరుపేద కుటుంబమని కుటుంబం గడవడం కోసమే వాసవి ట్రేడర్స్ (ఫర్టిలైజర్ షాప్)లో పనిచేస్తున్నాడని అన్నారు. తన అవసరం నిమిత్తం, తన చెల్లి డెలివరీ ఖర్చుల కోసం పదివేల రూపాయలు అప్పుగా తీసుకున్నాడని, చెల్లి హాస్పిటల్‌లో ఉంటే తను కూడ తోడు ఉన్నాడని కానీ యాజమాని క్రిష్ణ దంపతులు పనికి రాలేదని పేరుతో వేదించడం చాలా దారుణమని అన్నారు. రాజశేఖర్ తల్లితో సైతం ఫోన్ లో తిడుతూ మాట్లాడారని, చివరకు రాచకొండ కృష్ణ దంపతులు చెప్పుతో సైతం కొట్టారని మృతుడు తన వాంగ్మూలంలో తెలిపారని అన్నారు. కృష్ణను రిమాండ్ చేసినట్టుగా వార్తలు వస్తున్నాయి కానీ అదేవిధంగా ఆయన భార్యను కూడా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రెండు రోజులలో ఆస్పత్రి ఖర్చులు దాదాపు 5 లక్షల అయ్యాయని, కేవలం ఇతని మీద ఆధారపడే ఆ కుటుంబం ఉందనీ అన్నారు. కావున యజమాని నుంచి రూ.25 లక్షలు, 5 ఎకరాల భూమి పరిహారంగా ఇప్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జిల్లాలో ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, వర్కర్స్ కూడా ధైర్యం చెప్పే విధంగా కౌన్సిలింగ్‌లు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ ఆనంద్ కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నేర్పల్లి అశోక్ పాల్గొన్నారు.

# బాధితుడి కుటుంబానికి అండగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి మే 25 :** పెంచికల్ పెట్ మండలం అగర్ గూడ గ్రామానికి చెందిన ఓ యువకుడు ఫెర్టిలైజర్ షాప్ యజమాని రాచకొండ కృష్ణ వేధింపులకు గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిన్న చోటు చేసుకుంది. అతని కుటుంబీకులు యువకుడు ఆత్మహత్యానికి కారణమైన ఫెర్టిలైజర్ యాజమాని రాచకొండ కృష్ణ ఇంటిదగ్గర బాధితుడి కుటుంబ సభ్యులతో కలిసి ధర్నాలో కూర్చున్న సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప. బాధితుడి కుటుంబానికి పూర్తి న్యాయం జరగాలని 50 లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

## జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్‌రెడ్డి



**నేటిసాక్షి, రాయికల్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు. రాయికల్ మండలం ఒడ్డేలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. రికార్డులను తనిఖీ చేసి, ఆస్పత్రి ఆవరణను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేసారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశం నిర్వహించి గర్భిణీలకు అవగాహన కల్పించి సాధారణ కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సతీష్ ,హెచ్ఇఓ సాగర్ రావు, సూపర్వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు చేయూతను అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు



**నేటి సాక్షి పాలేరు , జూన్ 25 :** ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి జలగంనగర్ లోని నిరుపేదల పదిహేను కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ యువజన నాయకుడు భూక్యా సురేష్ తన వంతు సహాయంగా నోట్ బుక్స్, ప్యాడ్లు, పలకలు కంబాక్స్ కిట్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, ఎదులాపురం మున్సిపాలిటీ కి మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే చదువు కోవడానికి విద్యార్థులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య, నాగయ్య, అబ్దుల్, కళ్లెం.శేష్ రెడ్డి,ప్రియాంక, నవీన్, మెఫీ వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# సేవ యువత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా బ్యాగులు బుక్కులు పెన్నులు పలకలు పంపిణీ



**నేటి సాక్షి, గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్:** గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి చీమలకుంటపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ సేవ యువత ఫౌండేషన్ సభ్యుల దాతల సహాయంతో ఉచితంగా బ్యాగులు బుక్కులు పెన్నులు పలకలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులందరికీ ఆర్థికంగా ఇలాంటి ఇబ్బంది ఉండకూడదని ఉద్దేశంతో చదువులో రాణించాలని మునుముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు దాతల సహాయంతో ప్రభుత్వ పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహిస్తామని సేవ యువత ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మా స్కూలు మాకు కావాలి

## మా గ్రామంలోనే ఉండాలని కోరుతూ సిపిఎం పార్టీ ర్యాలీ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**తిరుపతి జిల్లాఏర్పేడు మండలంలోని పల్లాం పేట హరిజనవాడలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గత 40 సంవత్సరాలుగా ఉంది. దీనిని ప్రభుత్వం విలీనం చేయడం వ్యతిరేకిస్తూ బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వెంకటగిరి - ఏర్పేడు ప్రధాన రహదారిపై విద్యార్థులు, తల్లిదండ్రులు ర్యాలీ చేపట్టి రోడ్డుమీద బైఠాయించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ విలీనం అంటూ 60 మంది పిల్లలు చదువుతున్న ఈ పల్లంపేట స్కూలును కేవలం 32 మంది చదువుతున్న పల్లం స్కూలులో విలీనం చేయడం దారుణమన్నారు. 1985 నుంచి ఉన్న పల్లంపేట స్కూలు 3,4,5 తరగతులను తీసుకెళ్లి 3 కిలోమీటర్ల దూరంలో హైవే రోడ్డుపై ప్రయాణించి వెళ్లి చదువుకోవడం పిల్లల ప్రాణాలతో చలగాటాలని మండిపడ్డారు. గతంలో నాడు నేడు లో లక్షలు వ్యచించి, అన్ని మౌలిక వసతులతో ఈ స్కూలును పునరుద్ధరించారని ఎటువంటి మౌలిక వసతులు లేని పల్లం స్కూల్లో విలీనం చేయడం పిల్లల జీవితాలతో చెలగాటాలని అభిప్రాయపడ్డారు. స్కూల్ డెవలప్మెంట్ ఇంచార్జ్ సంతకం అనుమతి లేకుండా విలీనం చేయడం హేయమైన చర్యని అన్నారు. గత రెండు రోజుల క్రితమే కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న బడుల విలీన ప్రక్రియను ఆపకపోతే పిల్లలు ప్రభుత్వ బడులు మాని ప్రైవేట్ స్కూల్ బాటను బట్టే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వందవాసి నాగరాజు, సిఐటియు మండల అధ్యక్షులు సెల్వరాజ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగయ్య, సిఐటియు మండల సహాయ కార్యదర్శి రాంబాబు, కెవిపిఎస్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు వెంకటాద్రి, పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా విలేకరిని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల



**నేటి సాక్షి, :** వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు జుపాక కిరణ్ గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్ వారి ఇంటికి వచ్చి అతని ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రామచందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్ పట్టణ శాఖ అధ్యక్షులు రంగు తిరుపతి, విజయలక్ష్మి, లావణ్య, నాయకులు పెద్దూరి భరత్ కుమార్, మూగల సత్యం, కనపర్తి సుధాకర్ రావు, కొప్పుల సురేష్, బందెల రాజయ్యు, బందెల నర్సయ్యా, ధ్యావనపెల్లి శివరాజం, ఎర్రోళ్ల మహేష్ ,నక్క సురేష్, గుమ్ముల అజిత్, మూగల భాను, గౌరీ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వల్ల దృశప్రభావాల గురించి అవగాహన



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండలం మోడల్ స్కూల్ నందు మాదకద్రవ్యాల వాడకం నిషేధ వారోత్సవాలు భాగంగా ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మోడల్ స్కూల్, జడ్.పి.హెచ్.ఎస్ మల్లన్న పేట మరియు జెడ్ పి హెచ్ ఎస్ చిల్వకోడూర్ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు మాదకద్రవ్యాలు వినియోగం వల్ల కలుగు దృశప్రభావాల గురించి డ్రాయింగ్ మరియు స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గొల్లపల్లి ఎస్ఐ సతీష్ , మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి రవి, జెడ్ పి హెచ్ ఎస్ చిల్వకోడూర్ హెడ్ మాస్టర్ లక్ష్మీబాయి, జడ్.పి.హెచ్.ఎస్ మల్లన్న పేట హెడ్ మాస్టర్ జమున దేవి ,పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ వేణు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన రైతు భరోసా పథకం లో భాగంగా రైతుల అకౌంట్లో రైతు భరోసా డబ్బులు జమ చేయడం సందర్భంగా మహేశ్వరం మండల గిరిజన నాయకుల సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సునీత అంధ్యానాయక్ మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నేనావత్ రాజు నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పండు నాయక్ ఝాన్సీరామ్ నాయక్ దసరు నాయక్ హర్యానాయక్ సురేష్ నాయక్ శ్రీను నాయక్ నాగేందర్ సురేష్ రవి నాయక్ లాలూ నాయక్ మున్యా నాయక్ శశికాంత్ పలువురు గిరిజ నాయకులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.

# విలేఖరిపై కాంగ్రెస్ నాయకుల దాడి దుర్మార్గం

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న



**నేటిసాక్షి, ములుగు/మంగపేట :** తాడ్వాయి మండలంలోని ఆంధ్రజ్యోతి విలేఖరి శ్రీకాంత్ రెడ్డి జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తెలిపారు. స్వేచ్ఛాయుతంగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులపై దాడులు జరగడం బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలు, ప్రభుత్వ వైఖరిని వెలుగులోకి తెచ్చే పాత్రికేయులపై దౌర్జన్యం కొనసాగడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా పేర్కొన్నారు.జర్నలిస్టులు భద్రతతో తమ పనులు కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, దాడిలో పాల్గొన్నవారిపై కఠిన చర్యలు అవసరమన్నారు. మీడియా స్వేచ్ఛకు ఇది ఒక సవాలుగా మారితే ఊరుకోబోమన్నారు. పత్రికా స్వేచ్ఛకు పెను ప్రమాదం జనాల సమస్యలు, ప్రభుత్వ నిర్లక్ష్యాలను వెలుగులోకి తెచ్చే విలేఖరులను అణచివేయాలనే దురాలోచనలే ఇటువంటి దాడుల రూపంలో వెలిసే ప్రమాదాన్ని సూచిస్తున్నాయని జంపన్న హెచ్చరించారు. బాధిత విలేఖరికి న్యాయం జరగాలనీ, ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని జంపన్న డిమాండ్ చేశారు.

# గన్నేరువరంలో జాన్డీర్ ట్రాక్టర్ అవగాహన కార్యక్రమం

## అవగాహన కార్యక్రమంలో గ్రామీణ రైతులకు దిశానిర్దేశం



**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్:** ప్రఖ్యాత వ్యవసాయ యంత్రాల తయారీ సంస్థ జాన్డీర్ ట్రాక్టర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు గ్రామీణ రైతులకు ట్రాక్టర్ల వినియోగంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో విశేష కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల కేంద్రంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల ప్రాంతీయ మేనేజర్ ప్రభంజన్ రెడ్డి, డెమో కాసం సతీష్ రెడ్డి లు మాట్లాడుతూ రైతులకు ఆధునిక యంత్రాలపై సరైన అవగాహన ఉండాలని, జాన్డీర్ ట్రాక్టర్లు ఎలా పనిచేస్తాయో ప్రత్యక్షంగా చూపించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. జాన్డీర్ సంస్థ వారి అత్యాధునిక ట్రాక్టర్ల పనితీరు వాటి సాంకేతికత వినియోగ ప్రయోజనాలు లోన్, మైలేజి వంటి విషయాలపై రైతులకు వివరంగా అవగాహన కల్పించారు. జాన్డీర్ ట్రాక్టర్ ప్రత్యక్ష ప్రదర్శనలు, రైతులచే ట్రయల్ డ్రైవింగ్ చేయించడం, రైతుల సందేహాలను నివృత్తి చేయడం ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడ్డాయి. కాగా రైతుల నుంచి ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల జాన్డీర్ ట్రాక్టర్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ రావుల చంద్రారెడ్డి, గన్నేరువరం ట్రాక్టర్స్ యూనియన్ మాజీ అధ్యక్షుడు కూన సంతోష్, తాటికొండ రాజు, బొమ్మ కిషన్, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మతం పేరుతో ఉన్మాదం చేసే ఎవరైనా ఉగ్రవాదే!

- **పదిసార్లు పార్టీ మారిన వారికి మమ్మల్ని విమర్శించే హక్కు లేదు**
- **కూసుమంచి మండల మహాసభలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**




**నేటి సాక్షి పాలేరు , జూన్ 25 :** భారతదేశంలో స్వాతంత్రానికి ముందు స్వాతంత్రం తరువాత కార్మికులకు, కర్షకులకు ప్రజలకు హక్కులు సాధించి పెట్టడంలో భారత కమ్యూనిస్టు పార్టీతో పాటు ఇతర కమ్యూనిస్టు పార్టీలు కీలకపాత్ర పోషించాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు కొనియాడారు. సిపిఐ కూసుమంచి మండల మహాసభ అమరజీవి సంగబత్తుల వెంకటరెడ్డి, పోటు ప్రసాద్ ప్రాంగణం కూసుమంచి మండల కేంద్రంలోని యోగానందం ఫంక్షన్ హాల్లో సంగబత్తుల ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. తోలుత మండల కేంద్రంలో పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాసభల ప్రారంభ సూచకంగా ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని సీపీఐ సీనియర్ నాయకులు భూక్య మంగ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ.. మతం పేరుతో ఉన్మాదం చేసే వాళ్ళు ఉగ్రవాదలతో సమానమని, వంద సంవత్సరాల కాలంలో సిపిఐ పార్టీ లేదా కమ్యూనిస్టు పార్టీలు దేశానికి ఏం చేశాయని కొంతమంది అవివేకులు కళ్ళున్నా చూడలేని కబోదులు మాట్లాడుతున్నారని ప్రస్తుత యువతకు కూడా కమ్యూనిస్టు పార్టీ తెలియజెప్పాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వాతంత్రం అనంతరం కూడా ప్రజల కార్మిక కర్షక హక్కుల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. సిపిఐ తో పాటు ఇతర కమ్యూనిస్టు పార్టీలు కలిసి పోరాటం చేయటం వల్లనే దేశంలో జమీందారులు జాకీర్దారుల పటేల్ పట్వారి ల వ్యవస్థలు రద్దయ్య అన్నారు. ఆ వ్యవస్థలో రద్దవటం కారణంగా ఎంతో మంది భూమిలేని కౌలు రైతులకు భూమి లభించింది అన్నారు. కార్మికులందరూ కమ్యూనిస్టు పార్టీల అందరితో ముఖ్యంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో చెప్పిన పోరాటాల ఫలితంగా 44 కార్మిక హక్కు చట్టాలను సాధించుకున్నాయన్నారు. స్వాతంత్రం అనంతరం కూడా ఇన్ని సంవత్సరాల పాటు దేశంలో రాచరిక వ్యవస్థ నడిచిందనటానికి నాటి నిజాం రాజును అప్పటి కేంద్ర ప్రభుత్వం రాజ్ ప్రముఖ్ గా నియమించటమేనన్నారు. అటువంటి రూపుమాపటానికి సిపిఐ చేసిన పోరాటం అజరామరం అన్నారు. దేశ స్వాతంత్రం తో పాటు దేశంలోని ప్రజల హక్కులను ఆస్తులను పరిరక్షించడానికి సిపిఐ చేసిన పోరాటం నేటి యువత తప్పక తెలుసుకోవాలన్నారు.

**కమ్యూనిస్టుగా ఉంటే గుండెలనిండా గర్వంగా ఉంటుంది:మహమ్మద్ మౌలానా**

కమ్యూనిస్టుగా ఉంటే గుండెల నిండా గర్వంగా ఉంటుందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా అన్నారు. బుధవారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల 6వ మహాసభలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. రాను నా స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ సత్తా చాటాలని, పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలని సూచించారు.

**ఇల్లు కావాలని అడిగింది కమ్యూనిస్టులే: జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**

పేద ప్రజలకు ఇల్లు కట్టించాలని మొట్టమొదటిసారి అసెంబ్లీలో ప్రస్తావించింది కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. 1973వ సంవత్సరంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సిపిఐ శాసనసభ్యులు మహమ్మద్ రజబ్ అలీ అసెంబ్లీలో పేదలకు ఇల్లు కట్టించడానికి 5,000 రూపాయలను మంజూరు చేయాలని అడగగా అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. అలా కమ్యూనిస్టులు అడిగిన 5000 నుండి ఈరోజు 5 లక్షల వరకు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందంటే అది కమ్యూనిస్టులు చలవేనన్నారు. 2006వ సంవత్సరంలో రైతుల రుణమాఫీలు చేయాలని బ్యాంకులు ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో 48 గంటల పాటు ఆందోళన కార్యక్రమం చేస్తే అవహేళన చేశారని, రైతుల రుణాలు మాఫీ ఎలా చేస్తారని అప్పటి ప్రభుత్వ పెద్దలు ఎద్దేవా చేశారన్నారు. బడా పెట్టుబడిదారులకు రుణాల మాఫీ చేసినప్పుడు దేశానికి అన్నం పెట్టే రైతన్న బ్యాంకు రుణమాఫీ ఎందుకు చేయకూడదని ప్రశ్నించగా తోలుత 25 వేల రూపాయల రుణమాఫీ చేయటానికి అప్పటి ప్రభుత్వాలు ముందుకు వచ్చాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీకి గైగోళ్లపల్లి నిలయంగా ఉందన్నారు. ఈ గ్రామాన్ని కమ్యూనిస్టులే పాలించిన సంగతి ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సంగబత్తుల వెంకటరెడ్డి కమ్యూనిస్టు పార్టీని అభివృద్ధి చెందించడంలో కీలక పాత్ర పోషించారని ఆయన కొనియాడారు. ఆయన లేకుండా మండల మహాసభలు జరగటం బాధాకరమైన విషయం అన్నారు. ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రామ్మూర్తి నాయక్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తోటా రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు గుండేపంగు మల్లేష్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ, మండల పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుంది

## కాంగ్రెస్ పార్టీ పాలేరు సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు

**నేటి సాక్షి పాలేరు , జూన్ 25 :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం, ఈ ప్రభుత్వం రైతు సంక్షేమానికే పెద్ద పీట వేసిందని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు పేర్కొన్నారు. బుదవారం ఓ ప్రకటనలో ఆయన రైతు భరోసాను కొనియాడారు.. వానకాలం సీజన్ లో రైతులకు పెట్టుబడి సాయం రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమచేసిందని తెలిపారు. రైతు భరోసా పంపిణీ పై రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా సంబరాలు చేపట్టిందని అన్నారు. రైతులకు ఒకే దఫా 2 లక్షల రూపాయల రుణమాఫీ, వరి ధాన్యం సన్నాలకు క్వింటాకు 500 రూపాయల బోనస్, రైతు భీమా వంటి రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని నాగరాజు అన్నారు. ఈసందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
26 జూన్ 2025



# పగలు రాత్రి తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా

- డబుల్ బెడ్ రూమ్ లోకి కూపన్ ఇస్తే
- మరో రూపంలో వాడుకుంటున్నారు



**నేటి సాక్షి మహబూబాబాద్ నర్సింహులపేట (భూక్యా రవినాయక్) జూన్ 25 :** డోర్నకల్ నియోజకవర్గంలోని నర్సింహులపేట మండలంలో ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. నర్సింహులపేట మండలంలోని కౌసల్యదేవిపల్లి, రామన్నగూడెం, జయపురం గ్రామాల నుండి దందా మాత్రం ఆగడం లేదు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా పగలు, రాత్రి పూట ఇసుక అక్రమార్కులు దర్జాగా వారిదందా కొనసాగిస్తున్నారు. నర్సింహులపేట మండలంలో అడ్డుకునే అధికారులే లేకపోగా ఇసుక ను ఇతర ప్రాంతాలకు ఇందిరమ్మ ఇల్లుకు పర్మిషన్ ఇస్తే ఆదాయాన్ని పోగు చేసుకుంటున్నారు. మండలంలోని ఆకేరు వాగు పరివాహక ప్రాంతాలైన కౌసల్యదేవిపల్లి, కొమ్ములవంచ, బొజ్జన్నపేట జయపురం గ్రామాల నుంచి రాత్రి, పగలు అనే తేడా లేకుండా యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని మండల ప్రజలు చెబుతున్నారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఓ వైపు ఎమ్మెల్యే ఆదేశిస్తున్నా, క్షేత్రస్థాయి లో ఎవరూ పట్టించుకోవడంలేదు. మరోవైపు కొందరు పలుకుబడి కలిగిన నాయకులు రాత్రి వేళల్లో పోలీసులు పట్టుకున్న ట్రాక్టర్లను తెల్లవారే బయటికి తీసుకొస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గ నాయకులుగా చెప్పుకుంటున్న కొందరు ఇసుక అక్రమ రవాణాకు మద్దతు పలుకుతున్నట్లు ట్రాక్టర్ల యజమానులే బహి రంగంగా చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

- వ్యవసాయం రైతాంగానికి 1,05,266 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజులపల్లి నరసింహ గణపురం రాజు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కలుగుదీరిన ఏడాది ఉన్నారా కాలంలోనే అన్నదాతల ఆత్మ గౌరవాన్ని రైతుల చెమట చుక్కలకి ప్రజా ప్రభుత్వం అందించిన భరోసాగా అభివర్తొమ్మిది రోజులలోనే 9 వేల కోట్ల రూపాయలను సుమారు 70 లక్షల పదకొండు వేల 984 మంది రైతుల ఖాతాల్లో జమ చేసినందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి పట్ల ఆశిస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి మహేశ్వరం మండల కేంద్రంలో పాలాభిషేకం చేసిన అనంతరం రైతులకు మిఠాయిలు పంచుతూ రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ, మరియు పెద్దపులి నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు, ఈ యొక్క కార్యక్రమంలో రైతులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# ప్రధాని పిలుపు మేరకు మొక్కలు నాటే కార్యక్రమం

**ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో బూతు అధ్యక్షులు మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది 156 157 బూతుల అధ్యక్షులు సత్యనారాయణ రావు సునంద శక్తి కేంద్ర ఇన్చార్జ్ స్థానిక మాజీ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము న్యూ గాయత్రి నగర్ లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి,స్థానిక మీర్పేట 2 మున్సిపల్ అధ్యక్షులు తులసి మ-ఖేష్ సుల ప్రభాకర్ సోమేశ్వర్ గాజుల మధు సత్తయ్య సుధాకర్ కాశీరాం శ్రీనివాస్ మహాజన్ వేణుగోపాల్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి హైందవి అనిల్ ఈ కార్యక్రమం ఎమినేట్ స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# బి బి రాజుపల్లి మాజీ సర్పంచ్ కి నివాళులు

**శవాల పైన రాజకీయాలు చేయడం మానుకోవాలి- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి**



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఆర్యవైశ్య సంఘ భవనంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం గొల్లపల్లి మండలం బిబి రాజు పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య అతని యొక్క మామిడి తోటలో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. దాసరి శంకరయ్య ఆత్మహత్య చేసుకుని చనిపోతే వారి కుటుంబాన్ని ఆదుకొని చెయుతనియ్యాల్సిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం సరయిన పద్ధతి కాదు. బిబి రాజు పల్లి మాజి సర్పంచ్ అతను గడిచిన 10 సంవత్సరాలలో సర్పంచ్ గా కొనసాగలేదు అంతకంటే ముందుగానే అంటే పది సంవత్సరాల కంటే ముందు అతను తన యొక్క గ్రామానికి సర్పంచిగా సేవలు చేయడం జరిగింది. అదేవిధంగా అతనికి ఏదైతే గ్రామానికి సంబంధించిన పనులు చేశాడో ఆ పనులు కాంగ్రెస్ పార్టీ 2023 వ సంవత్సరంలో అధికారంలో రావడానికి అంటే ముందే అతనికి మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ 2023 అసెంబ్లీ ఎలక్షన్ ని దృష్టిలో ఉంచుకొని ఫేక్ ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. గడిచిన 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని ఆగం చేసింది. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ లోటు చేసి చిన్న బిన్నం చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీపై మాట్లాడే నైతిక హక్కు లేదు.రాష్ట్రంలో బి ఆర్ ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో 25 మంది సర్పంచులు ఆత్మ హత్య చేసుకోవడం జరిగింది,అప్పుడు నిన్న మీడియా సమావేశం నిర్వహించిన మాజీ సర్పంచులు ఎక్కడ ఉన్నారు.?గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులకు సంబంధించి మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ 2023వ ఎలక్షన్స్ ని దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామానికి మరియు గ్రామాలలో ఉన్నటువంటి సంఘ భవనాలకు చాలా ఫేక్ ప్రొసిటింగ్స్ ఇవ్వడం జరిగింది.బిబి రాజ్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులు చేసినప్పుడు గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎందుకు బిల్లులు చెల్లి లేకపోయింది.? గత ప్రభుత్వం యొక్క తప్పిదాన్ని కప్పిపుచ్చుకోవడానికి మరియు కాంగ్రెస్ పార్టీని బదునం చేస్తే ఊరుకునేది లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇట్టి మీడియా సమావేశం ద్వారా వారిని హెచ్చరించడం జరుగుతుంది ఇటువంటి అసత్య ప్రచారాలు మానుకొని ప్రజలకు ఏమైనా ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని వారికి సూచించడం జరుగుతుంది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ వైస్ చైర్మన్ పురాపాటి రాజిరెడ్డి మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్ సరసాని తిరుపతి రెడ్డి పురంశెట్టి వెంకటేశం మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ నాయకులు రాపల్లి గంగన్న, కొండ వెంకటేష్ గౌడ్ కాషా గంగాధర్ నారాయణ చెవులమద్ది గంగాధర్ గడప రవి తడగొండ విజయ్ శివరాజం రాజు రాజేందర్ రామ్మోహన్ రెడ్డి సిరికొండ తిరుపతి కందుకూరు శ్రీనివాస్ అంజి పట్టణ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్ మార్కెట్ డైరెక్టర్ కొక్కుల జలందర్ నల్ల విక్రమ్ రెడ్డి బెక్కెం గంగారం ఎండి ముజ్జు వరద మహేష్ బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకి బహుమతులు

**అందజేసిన మాస్టర్స్ వసంత్ కుమార్, రాజశేఖర్**



**నేటిసాక్షి పెగడపల్లి:(కె గంగాధర్):** పెగడపల్లి మండలకేంద్రంలో ని శ్రీ రాజరాజేశ్వర రెడ్డి కమ్యూనిటీ హాల్ లో మాస్టర్స్ వసంత్ కుమార్, రాజశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా వివిధ భాగాల్లో గ్రీన్, ఆరెంజ్, బ్లూ (బ్రౌన్) బెల్ట్స్ అందజేశారు తరువాత మాస్టర్ వసంత్ కుమార్ మాట్లాడుతూ అడా, మగ అనే బేధం లేకుండా పిల్లలు చిన్ననాటి నుండే కరాటే విద్యలో అరితేరాలన్నారు దీని ద్వారా పిల్లలకి ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు ఈ కార్యక్రమానికి సాయి శ్రీ విద్యమందిర్ అధ్యాపకులు వొళ్ళలా వెంకటరమణ, వైష్ణవి స్కూల్ డైరెక్టర్ వేణు, రిపోర్టర్స్ వేణుగోపాల్ రెడ్డి, మధుసూదన్, గంగాధర్, శ్రీధర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పిల్లల్ని అభినందించారు

## రెండు పంటల రైతు బంధు ఎగ్గొట్టినందుకు రైతు సంబరాల!

**విద్యార్థి విభాగ మండల అధ్యక్షుడు అవారి చందు**



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రం లో నిర్వహించిన రైతు సంబరాలు చూస్తే విడ్డూరంగా ఉంది అని విద్యార్థి విభాగ మండల అధ్యక్షుడు ఆవారి చందు విమర్శించారు.ప్రభుత్వం ఏర్పడిన నుండి ఇప్పటి వరకు ఒక్క దఫా కూడా రైతు భరోసా సరిగా ఇవ్వకుండా, కనీసం గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు బంధు కూడా పూర్తి చేయకుండా రైతు సంబరాలు అంటూ చేసుకోవడం హాస్యాస్పదం అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన తరువాత సాగు భూమి కె రైతు బంధు ఇస్తాం అని చెప్పి బీరాలు పలికి,15 నెలల తరువాత స్థానిక ఎన్నికలు దృష్టి లో పెట్టుకొని అందరికీ రైతు బంధు వేయడం వీరికి రైతుల పట్ల కనీస చిత్తశు ద్ధి లేకుండా కేవలం ఎన్నికల కొరకే రైతు బంధు అనే విధంగా రైతు బంధు పథకాన్ని చేశారు అని ఆరోపించారు.మీరు చెప్పినట్టు రైతు భరోసా 7500 , కౌలు రైతులకు,వ్యవసాయ కూలీలకు ఇచ్చిన తరువాత రైతు సంబరాలు చేసుకోవాలి అని హితవు పలికారు . గతం లో ఉన్న పచ్చి రొట్ట విత్తనాల ధరకి 3 రెట్లు రేటు పెంచినందుకు సంబరాల అని ఎద్దేవా చేశారు.ఈ రైతు బంధు కేవలం ఎన్నికల బంధు అని ప్రతి రైతు కి అర్థం అయిందని రాబోవు స్థానిక ఎన్నికల్లో మీకు రైతులు బుద్ధి చెప్తారని అన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు



**నేటి సాక్షి, బెజ్జంకి:** డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించే క్రమంలో శ్రీ సత్యసాయి విద్యా నికేతన్ హై స్కూల్ బెజ్జంకిలో బుధవారం 9వ మరియు 10వ తరగతుల విద్యార్థుల మధ్య వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలను ఏఎస్ఐ శంకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో 100 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు డ్రగ్స్ వినియోగం%-%ప్రతికూలతలు అనే అంశంపై రాసిన వ్యాసాలను పోలీసులు సమీక్షించి, ప్రతిభ కలిగిన ముగ్గురు విద్యార్థులను ఫస్ట్, సెకండ్, థర్డ్ బహుమతులకు ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు బహుమతులు పోలీస్ శాఖ తరఫున అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా ఏఎస్ఐ శంకర్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్ బారినపడడం వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాక, కుటుంబాలు, సమాజం అంతా నష్టపోతుంది. మానవ మెదడుపై, శరీర వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ఈ మత్తుపదార్థాలు యువత జీవితాలను ధ్వంసం చేస్తాయి. అందుకే, జీవితాన్ని బలంగా నిలబెట్టుకోవాలంటే డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో శ్రీసత్యసాయి స్కూల్ యాజమాన్యం పోలీసులకు పూర్తి సహకారం అందించారు. డ్రగ్స్ నివారణ కోసం విద్యార్థులలో ప్రారంభమైన ఈ అవగాహన కార్యక్రమాలు మండలమంతా కొనసాగనున్నాయని పోలీసులు తెలిపారు.

## అక్రమ మట్టి తరలింపు సమాచారం ఇస్తున్నాడు అనే నెపంతో వ్యక్తిపై దాడి

**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం 24-06-2025 రోజున పైడిపల్లి గ్రామ శివారులోని చెరువులో గల మట్టిని వేముల గురువయ్య మరియు అతని ఇద్దరు కొడుకులైన వేముల మహేష్, వేముల ప్రశాంత్ లు అనువారు అక్రమంగా మట్టి తరలిస్తున్నారు ,ఇట్టి తరలింపు అట్టి చెరువు పక్క భూమి యజమాని అయిన ఎనగందుల రమేష్ యొక్క భూమి నుండి వెళ్తుండగా అతడు అభ్యంతరం వ్యక్తం చేశాడు ఇట్టి విషయం గురించి పై ముగ్గురు మాట్లాడుకుందాం రమ్మని అనగా,రమేష్ పైడిపల్లి లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు రాగ, అప్పుడు వారు అక్రమ మట్టి తరలింపు గురించి అధికారులకు నువ్వే సమాచారం ఇస్తున్నావ్ అని ఆరోపణ చేసి కర్రతో దాడి చేయగా రమేష్ కి తీవ్ర గాయాలు అయినాయి. ఇట్టి సంఘటన పై బాధితుడు రమేష్ పిర్యాదు మేరకు పై ముగ్గురు పై కేస్ నమోదు చేయడం జరిగింది..అని ఇంచార్జ్ ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## కాంగ్రెస్ విస్తృత సమావేశానికి విచ్చేసిన అతిధులకు స్వాగతం

**జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ..**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు హరిత హెూటల్ నందు ఏర్పాటు చేసిన గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత స్థాయి సమావేశానికి విచ్చేసిన ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎంపి విశ్వనాథ్,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్,రాష్ట్ర క్రిష్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మరియు వెంకటేష్ లకు లిజెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్. కేశవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్, ఓబిసి సెల్ అధ్యక్షుడు నల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు...

## బావిలో పడిన పాడి ఆవులు రక్షించిన స్థానికులు



**నేటి సాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలం మైలారంలో పాడి ఆవులు ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడ్డాయి. దొమ్మటి తిరుపతికి చెందిన రెండు పాడి ఆవులు వ్యవసాయ పొలం వద్ద మంగళవారం మేత మేస్తూ బావిలో పడ్డాయి. వెంటనే గమనించిన స్థానిక రైతులు ట్రాక్టర్ సాయంతో ఆవులకు తాళ్లు కట్టి బయటకు తీశారు. ఆవులను బయటకు తీసేందుకు సహకరించిన గ్రామస్తులకు, రైతులకు పాడి రైతు తిరుపతి కృతజ్ఞతలు తెలిపాడు.

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం



**నేటి సాక్షి ప్రతినిది, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** హైదరాబాదులోని హిమాయత్ నగర్‌లో గల రాజబహదూర్ గౌర్ హాల్లో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది.ఈ సమావేశంలో బీసీ వర్గాల హక్కుల సాధన,రాజకీయ ప్రాతినిధ్యం, విద్య,ఉద్యోగాల్లో న్యాయమైన వాటా అంశాలపై విస్తృతంగా చర్చించారు.సభకు శాసనమండలి సభ్యులు కామ్రేడ్ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు,ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ధూళిపాళ ధనుంజయ నాయుడు,రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నేదునూరి రాజమౌళి సమావేశానికి నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఆఫీస్ బేరర్స్ అయిన కామ్రేడ్ పల్నాటి యాదయ్య,కామ్రేడ్ బొడ్డుపల్లి కృష్ణ,కామ్రేడ్ చింతకింది కుమారస్వామి,కామ్రేడ్ ప్రమీల,కామ్రేడ్ పి. బాలయ్య,కామ్రేడ్ బత్తిని సదానందం,కామ్రేడ్ రమేష్ తదితరులు పాల్గొని బీసీల హక్కుల కోసం నడుస్తున్న ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు.సమావేశం అనంతరం భావి కార్యాచరణపై నిర్ణయాలు తీసుకుని,బీసీ వర్గాల ప్రయోజనాలను సాధించేందుకు సమితి ముమ్మరంగా కృషి చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

## మాదకద్రవ్యాల వినియోగం వలన నష్టాలపై అవగాహన



**నేటి సాక్షి జిన్నారం :** బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల వినియోగం వలన జరిగే నష్టాలను దీనిపై అవగాహన కార్యక్రమం. పోలీస్ శాఖ మరియు ఉపాధ్యాయులు ర్యాలీ. అనంతరం పాఠశాలలో సమావేశంలో విద్యార్థులకు దురాలవాట్లకు బానిసలు అయితే జరిగే నష్టం ఏ విధంగా ఉంటుందో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల ఎస్సై శ్రీ భరత్ భూషణ్, మండల ఎంఈఓ శ్రీ డి రాంబాబు, పోలీసు శాఖ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొనారు.

# ఏం సాధించారని రైతు సంబరాలు చేసుకుంటున్నారు..!?

**మహేశ్వరం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి**

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం. రైతుల్ని నిండా ముంచి నమ్మిచ్చి మోసం చేసినందుకు సంబరాలు చేసుకోవాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎం సాధించారని రైతు సంబరాలు చేసుకుంటున్నారు, రైతును రాజును చేయాలన్న ఉద్దేశ్యంతో పంటకు పెట్టు బడి సాయంగా కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారు. కేసీఆర్ గత 9 ఏండ్లలో రైతు బంధు ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో 11 విడతల్లో సుమారు 75,000 కోట్లు జమ చేసాడు.. కానీ ఏనాడు మీలాగ ఇంత హంగామా చేయలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మొదటి సారి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా ఎకరానికి 7500 కాకుండా 5000 ఇచ్చి, రెండో విడత పూర్తిగా ఎగ్గొట్టి,మూడో పంటకు 4 ఎకరాల పైన ఉన్న రైతులందరికీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా ? సగం మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా ? అన్ని రకాల వడ్లకు బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్నాలకు అని మాటమార్చి బోనస్ ఎగ్గొట్టినందుకా? వరంగల్ రైతు డిక్లరేషన్ ఆట కెక్కించినందుకా? రైతు భీమా ప్రీమియం కట్టనందుకా ? కౌలు రైతులకు ఇస్తానన్న రైతు భరోసా ఇంకా అమలు చేయనందుకా? రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయ కుండా రైతు నడ్డి విరుస్తున్నందుకా?నాడు కేసీఆర్ పరిపాలనలో వ్యవసాయం పండగ అయితే... రేవంత్ రెడ్డి పరిపాలన లో వ్యవ సాయం దండగ అయినందుకా? నీ సంవత్సరన్నర పరిపాలన లో 500 పైన రైతులు ఆత్మహత్య చేసు కున్నందుకా? నీ పరిపాలనలో పండించిన ధాన్యం సకాలంలో అమ్ముకోలేక కల్లాల పై పిట్టల్లాగా రైతులు రాలిపోయినందుకా ? ఎందుకు చేసుకోవాలి సంబరాలు రేవంత్ రెడ్డి ? కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని రైతు భరోసా వేసి సంబరాలు చేస్తున్నావు. రైతు సంబరాల్లో పాల్గొనాలని పిలిచిన రైతులెవ్వరు పాల్గొనటం లేదు ఇది ఎన్నికల స్టంట్ గానే రైతులు చూస్తున్నారు ఇప్పటికైనా సంబరాల పేరిట ఎన్నికల డ్రామాలు ఆపి రైతుల కిచ్చిన హామీలు నెరవేర్చు ఎగ్గొట్టిన రైతు భరోసా వెంటనే ఇవ్వాలి. అందరూ



రైతులకు 2 లక్షలు రుణమాఫీ చేయాలి.అన్ని రకాల వడ్లకు పాత సీజన్ లతో సహా రూ. 500 బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి అని రైతుల పక్షాన BRS పార్టీ డిమాండ్ చేస్తోంది.

# అంతరాష్ట్ర కిడ్నీ రాకెట్ గుట్టు రట్టు చేసిన కోదాడ పోలీసులు

- కోదాడలో కిడ్నీ రాకెట్ కలకలం
- పక్కా ప్లాన్తో ఫోర్జరీ పత్రాలు లక్షల్లో మోసం
- బాధితుడి ఫిర్యాదుతో ముఠా అరెస్ట్



**నేటి సాక్షి కోదాడ ప్రతినిధి :** సినిమాలకు దీటైన మోసాలు కోదాడలో వెలుగులోకి రావడంతో ప్రజల్లో భయాం దోళనలు చెలరేగుతున్నాయి. తాజాగా సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో అంతరాష్ట్ర కిడ్నీ రాకెట్ ముఠా ఒకటి పోలీసుల చేతికి చిక్కింది. ఈ విషయాన్ని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన పదిమంది కలిసి ఒక ముఠాగా ఏర్పడి, విజయవాడలోని కిడ్నీ డయాలసిస్ సెంటర్ల వద్ద కిడ్నీ వ్యాధిగ్రస్తులను లక్ష్యంగా చేసుకుని, కిడ్నీ మార్పిడి చేయిస్తామని నమ్మబలికే స్కామ్కు పాల్పడినట్లు తెలిపారు. చికిత్సకు అవసరమైన అనుమతులు, ధృవీకరణలు, రక్త నమూనాలు అన్నీ ఫోర్జరీ పత్రాలతో సిద్ధం చేసి, బాధితులను మరియు దాతలను ఏర్పాటుచేసి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఆపరేషన్ సమయం దగ్గర పడినప్పుడు, ముఠా సభ్యులు బాధితులను వదిలేసి పారిపోతూ, డబ్బులను పంచుకునే కుతంత్రం చేపట్టినట్లు చెప్పారు. గతేడాది డిసెంబరులో కోదాడ శ్రీరంగపురానికి చెందిన నరేష్ అనే వ్యక్తి ఇదే విధంగా మోసానికి గురై, 22 లక్షలు కోల్పోయినట్లు ఫిర్యాదు చేయగా, పోలీసులు దర్యాప్తు చేసి ఈ ముఠా గుట్టు రట్టు చేశారు. ఇప్పటివరకు ఈ ముఠా ద్వారా దాదాపు పదిమందికి పైగా చట్టవిరుద్ధంగా కిడ్నీలు మార్పిడి చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ముఠాలోని ఆరుగురు.. కడుపూరి తాతారావు, కొండం రమాదేవి, బొందిలి పృద్వీరాజు, కొడాలి బాబూరావు, కందుకూరి విష్ణు వర్ధన్ బాబు, మహమ్మద్ సర్దార్ లు ఇప్పటికే అరెస్టుకాగా, మిగిలిన నలుగురు పరారీలో ఉన్నారు. ఈ కేసులో చాకచక్యంగా విచారణ జరిపి నిందితులను పట్టుకున్న సీఐ శివశంకర్, ఎస్ఐ సుధీర్ కుమార్, సీసీఎస్ సీఐ శివకుమార్ మరియు వారి బృందాన్ని డీఎస్పీ అభినందించారు.

# వంద రోజుల ప్రణాళిక ఏమైంది?

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్ వద్ద ఎస్ఎన్డిపి ( ఎస్ ఎన్ డి పి) నాలా పనులను పర్యవేక్షించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:-మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో మొదటి దశ పనులు విజయవంతం గా పూర్తయ్యాయని,rెండో దశకు సంబంధించిన నిధులు కూడా మంజూరు అయ్యాయ ని గుర్తు చేశారు. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తో పనులు ఆగిపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుతం తిరిగి ప్రారంభించిన ఈ పనులు వచ్చే ఆరు నెలల్లో పూర్త వుతా యని అంచనా వేశారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ముంపుకు గురి కాకుండా తాత్కాలికంగా కాంప్లెక్స్ నుంచి అంబేద్కర్ నగర్ నాలాకు కలిపే మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు సంబంధిత అసోసియేషన్ల తో చర్చించి సమ్మతించు కున్నట్టు తెలిపారు. కానీ ప్రధానంగా నాలాలోని చెత్త,మట్టిని తొలగించకుండా వదిలేయడం వల్ల ముంపు పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసారు.100 రోజుల ప్రణాళిక అంటూ ప్రజలను మభ్యపెట్టే బదులు, ప్రజా సమస్యలపై గైడ్లెన్స్ ఏమి ఉన్నాయి? అమలు దిశగా మీరు ఏ విధివిధానాల ను చేపడుతున్నారు?"అంటూ తీవ్రంగా ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో లోకసాని కొండల్ రెడ్డి,ధర్పల్లి అశోక్, ఇంటూరి అంకిరెడ్డి, సుశీల రెడ్డి, గౌని శ్రీనివాస్ గౌడ్, రాజేష్, మహేందర్, రాజు యాదవ్, సునీల్ యాదవ్, అరుణ్ కుమార్, ఉత్తిపల్లి శ్రీనివాస్,హుడా కాంప్లెక్స్ సభ్యులు మల్లారెడ్డి, అనూప్ రాజా, సుధామా, సలీం, కిరణ్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదు



**సిపిఐ నాయకులు డిమాండ్**

**నేటి సాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలం లోని హన్మాజిపల్లి గ్రామంలో బుధవారం రోజున సిపిఐ మండల కార్యదర్శి చోక్కల్ల శ్రీశైలం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చోక్కల్ల శ్రీశైలం మాట్లాడుతు గన్నేరువరం మండలంలోని రైతులకు పూర్తి స్థాయిలో రుణా మాఫీ కాలేదని రుణ మాఫి కాని వారికి ఇంకా ఏ హామి ఇవ్వలేదు వారికీ మేము భరోసా ఇస్తాము అని కూడా అనడం లేదు వారికీ కచ్చితమైన భరోసా ఇవ్వాలని ఇది లేకుండా ,కాంగ్రెస్ పార్టీ సంబరాలు చేసుకోవడం సరి కాదని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంలో కూడ విఫలం అయింది. అని మండల కేంద్రానికి సరియైన రోడ్డు కూడ లేదని మండలం ప్రభుత్వం కార్యాలయాలు నిర్మించాలని మరియు ఆరోగ్యం కేంద్రం పనులు వెంటనే ప్రారంభం చేయాలనీ మండలం లో నిర్మించిన టు వంటి డబుల్ బెడ్ రూములు పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ గన్నేరువరం మండల తహసీల్దార్ కార్యాలయం తేది,30. న సోమవారం నాడు ముట్టడి చేస్తామని పార్టీ కార్యదర్శి చోక్కల్ల శ్రీశైలం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి హాజరు అవుతారు అని సోమవారం నిర్వహించే తహసీల్దార్ అఫీస్ ముట్టడి కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు ,రైతులు ,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చోక్కల్ల శ్రీశైలం, మండల సహాయ కార్యదర్శిలు కూన మల్లయ్య పిప్పల్ల కనకయ్య ,మండల యువజున నాయకుడు మొలుగూరి అంజనేయులు మండల నాయకులు గుండ్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి బోయిని తిరుపతి, గన్నేరువారం గ్రామ శాఖ సహాయకార్యదర్శి బొమ్మకంటి ఆంజనేయులుచారి,నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
26 జూన్ 2025


# భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం

## ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రంలో సంవిధాన్ హత్య దివాస్ సందర్భంగా స్థానిక ఆర్య వైశ్య భవన్లో బీజేపీ మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు కట్ట మహేష్ మాట్లాడుతూ దేశంలో ఎమర్జెన్సీ పాలనకు నేటికి 50 ఏళ్లు 1975 జూన్ 25 నుండి 21 నెలలపాటు ఎమర్జెన్సీ పాలన పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి దేశ ప్రజల గొంతును నొక్కేశరని కాంగ్రెస్ పార్టీ అధికార దాహానికి ఎమెర్జెన్సీ పాలన ఓ నిదర్శనం అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ విరుద్ధంగా ఎన్ని అడ్డదారులైన తొక్కేందుకు చివరకు ప్రజల ప్రాణాలను తీసేందుకు, ప్రజ్వాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వెనుకాడదనే దానికి ఎమర్జెన్సీ పాలనే ఓ ఉదాహరణ ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రతిపక్ష నాయకులను ఆర్ఎస్ఎస్ ఏబీవీపీ జనసంఘ్ నాయకులను మీసా కింద జైళ్లలో పెట్టారన్నారు పత్రికలపై సెన్సార్ విధించారు పౌరుల ప్రాథమిక హక్కులను హరించారు మానవ హక్కులను, స్వేచ్ఛను హరించి వేశారు ప్రశ్నించిన ఎంపీల సభ్యత్వాన్ని కూడా రద్దు చేసిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు తెలుగు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన డీఎస్పీ రెడ్డి జంగారెడ్డి వి.రామారావు జూపూడి యజ్ఞ నారాయణ పీవీ చలపతి రావు వెంకయ్యనాయుడు సీహెచ్ విద్యాసాగర్ రావు ఇంద్రసేనా రెడ్డి అశోక్ యాదవ్ తదితర ఏబీవీపీ జనసంఘ్ కార్యకర్తలతోపాటు చాలా మంది సంఘ్ పరివార్ కార్యకర్తలను అరెస్ట్ చేసిన చరిత్ర కాంగ్రెస్ దే ఎమెర్జెన్సీ కాలంలో సంజయ్ గాంధీ బృందం చేసిన అరాచకాలకు అంతులేదన్నారు ఎమర్జెన్సీ పాలనతో విసిగిన ప్రజలు కాంగ్రెస్ ను ఓడించినా ఆ పార్టీ నేతల్లో మార్పు రాకపోవడం సిగ్గు చేటు కేంద్రంలో అధికారంలో ఉన్నంత కాలం రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను కాంగ్రెస్ కూలదోసింది 1947 నుంచి 2014 వరకు రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కాంగ్రెస్ ఏకంగా 90 సార్లు ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేసింది అన్నారు అబద్ధాలను ప్రజల్లోకి ప్రచారం చేయడం ఎన్నికల యంత్రాంగంపై నిరాధార ఆరోపణలు మైనారిటీల బుజ్జగింపు ఓటుబ్యాంకు రాజకీయాలు విభజన రాజకీయాలు, ఎన్నికల హింస ఓటర్లను ప్రలోభ పెట్టడం రాజ్యాంగం దాని సూత్రాల పట్ల గౌరవం లేకపోవడం వంటివి కాంగ్రెస్ లక్షణాలు అన్నారు బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని తారుమారు చేస్తుందని రిజర్వేషన్లను నాశనం చేస్తుందని ఎస్సీ ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లను బీజేపీ రద్దు చేస్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో తప్పుడు ప్రచారం చేసి ఓట్లు పొందాలని చూసిన కాంగ్రెస్ కు దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పినా ఆ పార్టీ నేతలు మారలేదు ఈ విషయంలో రాహుల్ గాంధీ నానమ్మ ఇందిరాగాంధీని మించి పోయారు భారతదేశాన్ని అస్థిరపరచడంలో బలహీనపరచడంలో విదేశీ శక్తుల పాత్ర ఉందనే సాకుతో అధికారాన్ని నిలుపుకునేందుకు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధిస్తే అధికారం కోసం ఆయన మనవడు రాహుల్ గాంధీ వివిధ దేశాల్లో పర్యటిస్తూ ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది అనే ముసుగులో భారత్ లో పాశ్చాత్య దేశాల జోక్యం అవసరమంటూ నిస్సిగ్గుగా వేడుకుని దేశ ప్రతిష్టను దెబ్బతీసేందుకు యత్నించారు ఇకనైనా కాంగ్రెస్ కుటిల రాజకీయాలను చీకటి ఒప్పందాలను వీడి ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడాలన్నారు ఈ కార్యక్రమంలో సింహాచలం సత్యం ముసలి కొమురయ్య మండల ఉపాధ్యక్షులు కట్ట క్రాంతి మండల ప్రధాన కార్యదర్శులు. లక్కాకుల వెంకటేష్ దూస ప్రశాంత్ ముత్యాల స్వామి మండల కార్యదర్శులు సిద్దుల రాజేష్ మండల కోశాధికారి భీమ జలపతి పట్టణ అధ్యక్షులు సంగం కళ్యాణ్ దళిత మోర్చా అధ్యక్షులు గుంటుకుల జగదీష్ యువ మోర్చా అధ్యక్షులు మారం గణేష్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు వనపర్తి రాజేందర్ మండల ఐటీసీలు కన్వీనర్ ఎదలాపురం సాయికుమార్ .బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# గొల్లపల్లి మండలం బిజెపి నూతన కార్యవర్గం



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఆదేశాల మేరకు గొల్లపల్లి మండలం బీజేపీ నూతన కార్యవర్గాన్ని మండల అధ్యక్షులు చెవుల మద్ది శేఖర్ ప్రకటించారు మండల ఉపాధ్యక్షులుగా బోనాల లక్ష్మీకాంతం గోలి రమేష్ కోట తిరుపతి కస్తూరి స్వామి కట్ట క్రాంతి మండల ప్రధాన కార్యదర్శిగా లక్కాకుల వెంకటేష్ దోష ప్రశాంత్ ముత్యాల స్వామి మండల కార్యదర్శిగా సాయిని రాజకుమార్ సంకటి గంగరాజ్యం సిద్దుల రాజేశం తోగిటి శ్రావణ్ వాసం వినయ్, కొత్తూరు సురేష్ చింతకుంట నాగరాజ్ మండల కోశాధికారిగా భీమ జలపతి మండల కార్యవర్గ సభ్యులుగా ముసలి కొమురయ్య ఇబ్రాజపల్లి మద్దలపురం సతీష్ రాపల్లి పుట్ట చంద్రయ్య వెంగళపూర్ అలిశెట్టి మహేష్ దట్నూర్ దాసరి తిరుపతి భీమ్రాజు పల్లి బలిజపల్లి రాజు లక్ష్మీపూర్ దుంపేటి లింగమూర్తి ఆత్మకూర్ గడ్డి పోశయ్య చిరువకూడు లక్కాకుల స్వామి అప్పాపూర్ భూసర్జియాబి వెంగలాపూర్ రంగు మహేందర్ గుంజపడుగు బాలసాగర్ అగ్గిమల్ల బైన శ్యామ్ తిరుమలాపూర్ బుర్ర పరశురాం శంకర్రావుపేట్ గండికోట దేవేందర్ తిరుమలాపూర్ ప్రేమ్ శివాజీ మల్లన్నపేట్ గురవేణి తిరుపతి మల్లన్నపేట్ గొల్లపల్లి వీర్ల రాయమల్లు గోవిందపల్లి పట్టణ అధ్యక్షులు సంఘం కళ్యాణ్ యువమోర్చా మండల అధ్యక్షులు మారం గణేష్ దళిత మోర్చా మండల అధ్యక్షులు గుంటుకుల జగదీష్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వనపర్తి రాజేందర్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాజన్న మహిళ మో ర్చ అధ్యక్షులు సాల్లూరి శిరీష ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు మానుపాటి రమేష్ మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ఎండి జావిద్ మండల ఐటీ సెల్ కన్వీనర్ ఏదులపురం సాయికుమార్ లను నియమించారు మండల అధ్యక్షులు చెలమద్య శేఖర్ మాట్లాడుతూ ఇట్టి నియామకం ఈ రోజు నుండి తక్షణమే అమల్లోకి వస్తాయి అన్నారు నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని ఇచ్చిన బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు అసెంబ్లీ ఇన్చార్జి అంజన్న అసెంబ్లీ కన్వీనర్ రాంబాబు మాజీ మండల అధ్యక్షులు కట్ట మహేష్ ధన్యవాదాలు తెలిపారు

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే సామాన్యుని పార్టీ

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి సీనియర్ నాయకుడు సుగవాసి సుబ్రమణ్యం చేరిక



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్, ఎంపీ మిథున్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాధ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి తదితర నేతలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, రాజంపేట టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి, జెడ్పీ మాజీ చైర్మన్ సుగవాసి సుబ్రమణ్యం బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో సుబ్రమణ్యానికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. సతీష్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, పుంగనూరు నేత శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పార్టీ తరపున సుగవాసి సుబ్రమణ్యం కు సముచిత గుర్తింపు, స్థానం లభిస్తుందని నేతలు భరోసా ఇచ్చారు. వైఎస్ఆర్ సిపి సీనియర్ నేతలు మాట్లాడుతూ. “వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే సామాన్యుని పార్టీ. కుల, మత, ప్రాంత వివక్షలకు అతీతంగా అన్ని వర్గాలను గౌరవించే పార్టీ. ఇందులో సీనియర్ నేతలకు గౌరవం ఉంటుంది, అభివృద్ధికి అవకాశాలు ఉంటాయి” అని తెలిపారు. సుబ్రమణ్యం లాంటి నేతల చేరికతో పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు.సుగవాసి సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాడుతున్న వైఎస్ జగన్ గారి నేతృత్వంపై నాకు విశ్వాసం ఉంది. ప్రజల కోసం పనిచేసేలా, పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తాను. నాకు ఇక్కడ గౌరవం, అవకాశాలు ఉంటాయని నమ్మకం ఉంది” అని అన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**నేటి సాక్షి, వెల్గటూర్ :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వెల్గటూర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో స్తంభంపల్లి లోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల స్తంభంపల్లి లో. అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధి గా వచ్చిన ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.రాం నరసింహ రెడ్డి విద్యార్థులకు స్లోగన్స్ మరియు పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది, తర్వాత సిఐ మాట్లాడుతూ డ్రగ్స్,గంజాయి, మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే అనర్థాల గురించి వివరించడం జరిగింది. మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ క్రైమ్ లాంటి వాటి పై అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వెల్గటూర్ ఇంచార్జి సబ్ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీధర్ రెడ్డి, ప్రొహిబిషనరి సబ్ ఇన్స్పెక్టర్ సతీశ్, వెల్గటూర్ పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయిలు ,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

# పలు పాఠశాలలను సందర్శించిన విద్యాశాఖ అధికారి



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** కేటి దొడ్డి జోగులాంబ గద్వాల్ జిల్లాలోని కేటి దొడ్డి మండల పరిధిలోని జడ్పిహెచ్ఎస్ నందిన్నె ఎంపీహెచ్ఎస్ కుచినేర్ల సిద్ధోనిపల్లి యుపిఎస్ మల్లాపురం పాఠశాలలను బుధవారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు సందర్శించారు ఆయా పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ అదేవిదంగా పుస్తకాల పంపిణీ చేశారు అనంతరం మధ్యాహ్నం భోజనం పరిశీలించారు విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని ఆయా పాఠశాల ప్రధానో పాధ్యాయులకు తెలియ జేశారు అదే విదంగా ప్రతి పాఠశాలలో తరగతి గతికి మధ్యాహ్నం మెనూ కార్డ్ అతికించాలని తెలియజేశారు మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అనంతరం ఎవరైనా బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు స్కూల్ కి వచ్చే టైంలో బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించాలని అన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉదయం ప్రార్థన గీతానికి తప్పకుండా హాజరుకావాలని అన్నారు... ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ నందిన్నె ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఖాతాదారుల డబ్బులను స్వాహా చేసిన బ్రాంచ్ పోస్టుమాస్టర్ అరెస్ట్

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన బ్రాంచ్ పోస్టుమాస్టర్ ఎం.డి. షరీఫ్ ఖాతాదారుల ఖాతాల్లోని రూ.50,600ని అక్రమంగా వాడుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై జగిత్యాల పోస్టాఫీస్ ఇన్స్పెక్టర్ ఎం.డి. సఫియోద్దీన్ చందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణలో నేరం స్పష్టమైన నేపథ్యంలో పోస్టుమాస్టర్ షరీఫ్ను బుధవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ దర్యాప్తులో ఎస్సై జిల్లెల రమేష్ పాల్గొన్నారు.

# మహిళ ఆత్మహత్య

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన కోలుకుల లక్ష్మి(60) గత కొద్ది రోజులుగా బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతుంది. తెల్లవారుజామున వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న కోలుకుల లక్ష్మి.క్యాన్సర్ బారిన పడ్డ లక్ష్మి మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్టు బంధువులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు.కోడలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# నియోజకవర్గ రైతులకు రైతు భరోసా అందించాం



**నేటి సాక్షి జిన్నారం:** తెలంగాణ ప్రభుత్వానికి రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపిన కాట శ్రీనివాస్ గౌడ్ భారీ ర్యాలీ, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాట శ్రీనివాస్ గౌడ్ పటాన్చెరు నియోజకవర్గంలోని అర్హులైన రైతులకు రైతు భరోసా నిధులు విజయవంతంగా జమ కావడాన్ని పురస్కరించుకుని, జిన్నారం మండల కేంద్రంలో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, చిత్రపటానికి పాలభిషేకం చేసిన పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ “రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమణి, ఇచ్చిన మాట ప్రకారం పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన రైతుకు రైతు భరోసా నిధులు అందించామని, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, గారికి రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, KSGయువసేన సభ్యులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు కౌన్సిలింగ్




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హనుమకొండ పోలీస్ స్టేషన్ లో పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి కెయుసి క్రాస్ రోడ్ వరకు రోడ్డుకి ఇరువైపులా ఉండే చిరు వ్యాపారులు పాన్ షాప్, బిర్యాని పాయింట్, మొబైల్, ఇడ్లీ సెంటర్స్ మరియు హొటల్స్ యజమానులను పిలిపించి వారికి హనుమకొండ పోలీస్ వారు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మచ్చ శివ కుమార్ మాట్లాడుతూ రాత్రి 11 గంటల లోపే షాపులు బంద్ చేయాలని లేనిచో వారిపై కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, నయీమ్ నగర్ ఏరియాలో కాలేజీలు హాస్టల్ ఎక్కువగా ఉండటం వల్ల ఆకతాయిలు రాత్రి వేళలో పాన్ షాప్ మరియు బిర్యానీ పాయింట్స్ దగ్గర గుమి కూడకుండా చూసుకోవాలని తెలిపారు. షాపు ముందట వాహనాలు ఆపి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని హెచ్చరించారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

17

గురువారం
26 జూన్ 2025


## హత్య కేసులో ఏడుగురు నిందితులకు జీవిత ఖైదు

**జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్**

**నేటి సాక్షి, జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన హత్య కేసులో జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి రత్న పద్మావతి కీలక తీర్పును వెలువరించారు. ఈ కేసులో మొత్తం ఏడుగురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.కేసు వివరాళ్ళోకి వెళ్తే దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితులైన ఏ1 నుండి ఏ7 వరకు, మృతుడు పడాల రాజారెడ్డి, గాయపడిన పడాల చిన్న రాజారెడ్డి అందరూ ఒకే గ్రామానికి చెందిన మున్నూరుకాపు కులస్థులు. 2021, జూన్ 15వ తేదీ రాత్రి సుమారు 9:40 గంటలకు ఒక వివాహ కార్యక్రమం సందర్భంగా జరిగిన వాగ్వాదం ఈ దారుణ ఘటనకు దారితీసింది. ఏ1 సుంకే రమేష్ తన పరువుకు భంగం కలిగిందని భావించి, పడాల రాజారెడ్డిని చంపాలని నిర్ణయించుకున్నాడు. అతని కుటుంబ సభ్యులైన ఏ2 నుండి ఏ7 వరకు ఉన్న నిందితులు కూడా ఈ దాడిలో పాలుపంచుకున్నారు. ఏ1 సుంకే రమేష్, ఏ2 సుంకే రాజు పార, కర్రలతో పడాల రాజారెడ్డిపై దాడికి పాల్పడగా, మిగిలిన నిందితులు ఏ3 నుండి ఏ7 వరకు వారిని రెచ్చగొట్టి, దాడికి సహకరించారు. ఈ ఘటనలో తొలుత నిందితులు చంపాలనే ఉద్దేశ్యంతో పడాల రాజారెడ్డిపై దాడి చేశారు. అక్కడే ఉన్న పడాల రాజారెడ్డి తమ్ముడు పడాల చిన్న రాజారెడ్డి ఈ దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించగా, అతనిపై కూడా విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన వారిని వెంటనే మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌కు తరలిస్తుండగా, మార్గమధ్యలో ఆర్మూర్ వద్ద అదే రోజు రాత్రి 11:55 గంటలకు పడాల రాజారెడ్డి మరణించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసే దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరచగా ఈరోజు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి రత్న పద్మావతి ఏడుగురు నిందితులకు జీవిత ఖైదీతో పాటు జరిమానాలు విధించడం జరిగింది నిందితుల వివరాలు:( ఏ1 - సుంకే రమేష్, ఏ2 - సుంకే రాజు, ఏ3 - సుంకే రంజిత్, ఏ4 - సుంకే సురేష్ ,ఏ5 - సుంకే లక్ష్మి, ఏ6 - సుంకే రాజేశ్వరి, ఏ7 - సుంకే దశరథ్) వీరందరూ ఇబ్రహీంపట్నం గ్రామం, మండలం వాసులు. ఏ1 నుండి ఏ6 వరకు ఉన్న నిందితులకు ఒక్కొక్కరికి రూ. 3500/- చొప్పున జరిమానా, ఏ7కు రూ. 4000/- జరిమానా విధించబడింది.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని, చేసిన నేరానికి శిక్షలు తప్పవని అందరూ గమనించాలని ఎస్పీ సూచించారు. ఈ కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించి, నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. మల్లికార్జున్ , దర్యాప్తు అధికారులు అప్పటి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. వెంకట్రావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్. శ్రీను, CMS ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ రంజిత్, కానిస్టేబుల్ కిరణ్ కుమార్, లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు

## గుడుంబా స్వాధీనం-ఇద్దరు అరెస్ట్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని శాయంపేట మండలం పత్తిపాక, గీసుకొండ మండలం మనుగొండ వద్ద నిర్వహించిన రూట్ వాచ్ లలో పత్తిపాక కు చెందిన బచ్చల ప్రభాకర్ వద్ద నుండి (20) లీటర్లు గుడుంబా ఒక బైక్, సంగెం మండలం నల్లబెల్లి కి చెందిన గుగులోత్ మోహన్ వద్ద నుండి (10) లీటర్లు గుడుంబా ఒక బైక్ ను స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసి అనంతరం వారిని తహసిల్దార్ వద్ద బైండోవర్ చేయడం జరిగిందని ఎక్సైజ్ ఎస్ఐ లు జ్యోతి, సులోచన తెలిపారు. ఈ రూట్ వాచ్ లో సిబ్బంది శ్రీనివాస్, విజయ్ కుమార్, సత్తయ్య, రవీందర్ పాల్గొన్నారు.

## ఏఐబిఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు గా..



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం( ఏఐబిఎస్ఎస్) మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడిగా దామరచర్ల మండలం గణేష్ పాడ్ గ్రామానికి చెందిన కొర్ర నాగు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని బుధవారం హైదరాబాద్ లో రాష్ట్ర అధ్యక్షుడు సభవత్ రాములు నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా నాగు నాయక్ మాట్లాడుతూ, మిర్యాలగూడ నియోజకవర్గంలో 40వేల గిరిజన జనాభా వున్నదని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. గిరిజనుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉండాలని కోరారు.గిరిజనులపై జరుగుతున్న దాడులను సమర్థవంతంగా తిప్పి కొట్టాల్సిన అవసరం వుందని, ఈనెల 27న నాగు నాయక్ అధ్యక్షతన జరిగే శాసన మండలి సభ్యులు కేతవత్ శంకర్ నాయక్ సన్మాన సభను విజయవంతం చేయాలని బంజారా సంఘం నాయకులు మాజీ ఎంపిపి ధీరావత్ రవితేజ నాయక్, సిద్దు నాయక్ లు కోరారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగు నాయక్ ఎన్నిక పట్ల, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, గోపి నాయక్, మక్ల నాయక్, నెహ్రూ నాయక్, సైదానాయక్, జామ్లు నాయక్ హర్షం వ్యక్తం చేశారు.

## వీఆర్ఏ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఎనిమిది మండలాలు నుంచి గ్రామ సేవకులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొ,సిఐటియుజిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన వీఆర్ఏల సమస్య ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదన్నారు. ఎన్నికల ముందర, సమస్యలు పరిష్కారిస్తామని, చెప్పి ఏడాదైనా, గుర్తు కు రాలేదా అన్న ప్రశ్నించారు. గ్రామ రెవెన్యూ సహాయలకు 8 సంవత్సరాలుగా జీతాలు పెరగలేదు అన్నారు. గత ప్రభుత్వంలో, జగన్మోహన్ రెడ్డి, 18000 పెంచుతానని ఒక్క రూపాయి పెంచలేదన్నారు ప్రక్కన, ఉన్నతెలంగాణరాష్ట్రంలో వీఆర్ఏలకుపేస్కేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.ఇక్కడ మన రాష్ట్రంలో కూడా వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని మంత్రులు అధికారులు చుట్టూ ప్రదక్షణాలు చేస్తున్న కనికరించడం లేదన్నారు.చదువుకున్న వీఆర్ఏలు ఎప్పటికైనా వీఆర్వో ప్రమోషన్ వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం మాత్రం ప్రమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నామినీలుగా గా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించాలన్నారు.ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వీఆర్ఏలకు వయోభారం పెరుగుతుంది. దళిత ,గిరిజన మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు వీఆర్ఏల కుటుంబాలను ఆకలి బాధల నుండి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెరిగిన ధరలకు అనుకూలంగా వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని, కనీస వేతనం 26,000, ఇవ్వాలని డిమాండ్ చేశారు. అటెండర్ ,నైట్ వాచ్మెన్, డ్రైవర్లు, ప్రమోషన్ల శాతాన్ని 20 నుండి 70 శాతం కు పెంచాలని, అక్రమ డ్యూటీలను రద్దుచేసి, అర్హులైన వీఆర్ఏలకు అటెండర్ నైట్ వాచ్మెన్ గా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేల్ రవికుమార్ మాట్లాడుతూ, కనీస వేతనం, అమలు చేయకుండా, గౌరవ వేతనం పేరుతో 10,500తో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని, విమర్శించారు, తల్లికి వందనం, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. నామినేళ్లను, రెగ్యులర్ గా గుర్తించాలన్నారు.ఇంటి స్థలము, భూములు, ఇవ్వాలని, జీవో ఉన్న, అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పోరాడి సాధించుకున్న 8 గంటల పనిని, 10 గంటలకు, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, 12 గంటలకు, పెంచడం, కార్మిక వ్యతిరేకం అన్నారు. దీనికి నిరసనగా, జూలై 9న, సార్వత్రిక సమ్మె చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లా కార్యదర్శిహాపంది కాళ్ళ మణి, పాల్గొని, న్యాయమైన సమస్యల కోసం, సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు, తెలిపారు. వీఆర్ఏ, రాజంపేట డివిజన్, అధ్యక్షులు, మధు, ప్రధాన కార్యదర్శి, కొరముట్ల సుధాకర్, పాల్గొని ప్రసంగించారు. డివిజన్ ఏవో సూపర్డెంట్, శ్రీధర్, గారికి సమస్యలతో కూడిన, వినతి పత్రం ఇవ్వడం జరిగినది. రైల్వే కోడూర్ కార్యదర్శి కలిశెట్టి. లక్ష్మీకర్, కుమార్, బత్తిన. సుబ్రమణ్యం, బి. నాగరాజు, ఈ.బలరాం, ఓబులవారి పల్లి, మండల కార్యదర్శి, మోడీ ప్రసాద్, రాంప్రసాద్, సుబ్రహ్మణ్యం, లావణ్య, పుల్లంపేట, వెంకట సుబ్బయ్య, శివయ్య, హరి, శ్రీను, వెంకటయ్య, చిట్వేలు, సుబ్బరాయుడు, చక్రపాణి, వెంకటరమణ, శివయ్య, పెనగలూరు, మల్లీ, కరిముల్లా, సుమలత, రాజంపేట, నరసింహులు, రమణయ్య, నందలూరు, రత్న, నరసింహులు, హరీష్, శ్రీను, పెంచల ప్రసాద్, సుండుపల్లి, నాగరాజు, అల్లా బకాస్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పేరుకు మాత్రమే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

### పేరుకు మాత్రమే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ఆచరణ మాత్రం శూన్యం



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** సిపిఐ (ఎం ఎల్ )లిబరేషన్ రేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మా ఊరు విశ్వనాథ్ విద్యుత్తు ఏ ఈ డి ఈ ల కు పేదల పట్ల నిర్లక్ష్యం తగదు అని సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ అన్నారు రాయచోటి టౌన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ఎం నాగమ్మ ఇంటి పైన కరెంటు తీగలు ఉన్నాయని గతంలో జనవరి అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లో అర్జీ ఇవ్వడం జరిగింది అన్నారు గౌరవ అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారు విద్యుత్ ఎఇ డీఇ. గారికి సమస్య ను పరిష్కరించాలని ఆదేశించారు. అన్నారు అయితే 17000 రూపాయలు ఖర్చు అవుతుందని ఆ డబ్బులు చెల్లించితే మీ ఇల్లు అనుకొని ఉన్న కరెంటు తీగలను తొలగిస్తామని విద్యుత్ ఏఈ డి ఈ చెప్పడం జరిగిందన్నారు అనంతరం మీ సేవలో అక్షరాల 16730 రూపాయలు మీ సేవలో 24/3/2025. న చెల్లించి రశీదు తీసుకొని విద్యుత్తు ఏఈ గారికి ఇవ్వడం జరిగింది అన్నారు అధికార పార్టీ నాయకులకు అయితే ఆగ మేఘాల మీద పడి పనులు చేస్తారు అని సామాన్య పేదలకు పలకడం లేదన్నారు కానీ కేవలం ఒక కరెంటు ఫోల్ నాటి వదిలేసారని ఆయన ఆరోపించారు గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలను కూడా లెక్కచేయకుండా ఉండడం సరైనది కాదన్నారు ఏఈ గారికి ఎప్పుడు ఫోన్ చేసినా ఈరోజు రేపు విద్యుత్ తీగలు తొలగిస్తామని చెప్తూనే నా ఉన్నారన్నారు ఈ రకంగా అనేకమంది ఇలాంటి సమస్యలు ఎన్ని చెప్పినా ఎన్ని వినతి పత్రాల సమర్పించిన విద్యుత్తు రంగంలో మాత్రం చలనం లేదన్నారు ఇప్పటికైనా విద్యుత్తు సిబ్బందికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఎం నాగులమ్మ ఇంటి పై ఉన్న కరెంటు తీగలు తక్షణమే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో విద్యుత్ ఆవిష్కృత్తుత సిపిఐ (ఎం ఎల్ )లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు అభినందనలతో మావులూరి విశ్వనాథ్ సిపిఐ (ఎంఎల్) లేబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి

## ప్రైవేట్ సంస్థలకు దీటుగా గవర్నమెంట్ సంస్థలు వెళ్లలేకపోతున్నాయి

- **లోపం ఎవరిది? నష్టం ఎవరికి.?**
- **ఈ లోపాన్ని భర్తీ చేస్తూ ఆ నష్టాన్ని భర్తీ చేయలేమా**

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్** :గవర్నమెంట్ సంస్థలు లాగానే ప్రైవేట్ సంస్థలు రావడం జరిగింది. ప్రైవేట్ సంస్థలు లాభదాయకంగా నడుస్తున్నాయి కానీ గవర్నమెంట్ సంస్థలు లాభదాయకం గా నడవ కపోవడానికి కారణాలు ఏమిటి? కారణం ఎవరు? ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర మీడియా జర్నలిజం వైస్ ప్రెసిడెంట్ జెరిపిటి వీరాంజనేయులు టెలి రంగంలో భారత సంచార నిగం లిమిటెడ్ కన్నా పెద్ద సంస్థలు ఏమీ లేవు. అన్ని టెలిరంగ సంస్థల కన్నా ముందు పుట్టిన బిఎస్ఎన్ఎల్ ఎందుకు వెనుకంచిలో ఉంది కారణం ఏమిటి? వైజాగ్ ఉక్కు కర్మాగారం కన్నా వెనుక వచ్చిన కర్మాగారాలు ఎందుకు లాభదాయకంగా నడుస్తున్నాయి మన వైజాగ్ ఉక్కు కర్మాగారం ఎందుకు నష్టాలలో నడుస్తుంది దీనికి కారణం ఏమిటి? కారణం ఎవరు ? గవర్నమెంట్ బ్యాంకు రంగ సంస్థలు కూడా ఇదే విధంగా ఉంటున్నాయి.ప్రైవేట్ బ్యాంకు రంగ వ్యవస్థలు లాభదాయకంగా నడుస్తున్నాయి దానికి కారణం ఏమిటి?గవర్నమెంట్ సంస్థలు ప్రైవేట్ బ్యాంకులంతా లాభదాయకంగా నడవడం లేదు. దీనికి కారణం ఎవరు? కారకుడు ఎవరు? ప్రైవేట్ సంస్థలను కాపాడుతున్నట్లు గవర్నమెంట్ ఆస్తులను ఎందుకు కాపాడలేకపోతున్నాము. దీనికి కారణం ఏమిటి? కారకులు ఎవరు? ఏది ఏమైనప్పటికీ ప్రైవేటు రంగ సంస్థల కన్నా ముందు పుట్టిన ఎంతో అనుభవం ఉన్న వ్యక్తులతో సంస్థను నడిపించడానికి ఎందుకు ప్రైవేట్ రంగ సంస్థలకు దీటుగా గవర్నమెంట్ రంగ సంస్థలు వెళ్లలేక పోతున్నాయి....??? గవర్నమెంట్ రంగ సంస్థల కన్నా వెనక పుట్టిన ప్రైవేట్ రంగ సంస్థలు లాభదాయకంగా ముందు ఉండడానికి కారణం ఏమైనప్పటికీ అందరూ సమిష్టిగా ఉంటూ ప్రైవేట్ రంగ సంస్థల కన్నా గవర్నమెంట్ రంగ సంస్థలు ధీటుగా



ముందుకు నడిచే విధంగా పని చేస్తూ మానవ మరియు ప్రజా అభివృద్ధితో అందరూ చేయి చేయి కలుపుకుంటూ ముందుకు నడుద్దాం ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర మీడియా జెర్నలిజం వైస్ ప్రెసిడెంట్ మీ జెరిపిటి వీరాంజనేయులు

## ప్రజల సంక్షేమ అభివృద్ధి యే మంత్రి లక్ష్యం



**నేటి సాక్షీ చెన్నూర్ టౌన్ :** చెన్నూర్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన కార్మికశాఖ, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చెన్నూర్ మున్సిపాలిటీలో సుమారు 34 లక్షల రూపాయల నిధులతో చేసిన అభివృద్ధి పనులకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కార్మికశాఖ, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చెన్నూర్ పాత బస్ స్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మంత్రి వివేక్ వెంకటస్వామి అనంతరం రైతు భరోసా సంబురాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నాయకులు చెన్నూర్ మండలంలోని సుబ్బరాంపల్లి, కిష్టంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి తర్వాత భీమారంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 66 లక్షల నిధులతో అదనపు డార్మెటరీ గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి నేను గెలుపొందిన తర్వాత మార్నింగ్ వాక్ లో సమస్యలు తెలుసుకొని అన్ని పూర్తి చేస్తున్నాను చెన్నూర్ మున్సిపాలిటీలో ప్రతీ వార్డుకు సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం 30 కోట్ల రూపాయల నిధులతో అమృత్ పథకం ద్వారా మంచి నీటి పంపిణీ కోసం పనులు జరుగుతున్నాయి అర్హులు అయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల ఇచ్చివారికి భూమి పూజ చేయడం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలను అమలు చేస్తున్నాము ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా నిధులు మంజూరు చేయడం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల నిధులతో రైతు భరోసా ఇవ్వడం జరిగింది

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
26 జూన్ 2025



# వెస్ట్‌జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు):** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం వెస్ట్‌జోన్ పరిధిలోని వర్ధన్నపేట, రాయపర్తి, కొడకండ్ల, పాలకుర్తి, జఫర్ ఘడ్ పోలీస్ స్టేషన్ల తో పాటు వర్ధన్నపేట ఏసిపి కార్యాలయమును సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా వెస్ట్‌జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసు కొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికం గా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్ని సెక్టార్లు వున్నాయి, సెక్టార్ వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్ వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పని తీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలు సూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పని సరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితి గతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.

# మహిళలు రాణించినప్పుడే నిజమైన సాధికారిత

## కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ :** మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే నిజమైన దేశాభివృద్ధి అని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం దుబ్బతండ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో మహిళా సాధికారిత అనే అంశంపై జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి సీడీపీఓ మిర్యాలగూడ మమత ఆధ్వర్యంలో "ఆడపిల్లల సాధికారిత" పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్యఅతిథి గా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత విద్య యొక్క ప్రాముఖ్యత ఋతుక్రమ సమస్యలు బాల్య వివాహాల నివారణ మొదలగు అంశాలపైన అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ఆడపిల్లలు 18 సంవత్సరాలు నిండే వరకు, అబ్బాయి లు 21 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేసుకో కూడదని, సమాజంలో సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే విధంగా ఉండాలని వివరించడం జరిగింది. ఆయుర్వేదిక్ డాక్టర్ హేమాంజలి మాట్లాడు తూ బాలికల యొక్క వ్యక్తిగత పరిశుభ్రత గురించి, జంక్ ఫుడ్ తీసుకోవడం వలన కలిగే నష్టాలు, అదేవిధంగా సీజనల్ వ్యాధుల నివారణ పట్ల అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం ఐసీపీస్ వెంకన్న మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాల పైన అవగాహన కల్పించి, హెల్ప్ లైన్ నంబర్స్ (1098) గురించి, పిల్లల పైన లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం పోక్సో యాక్ట్ గురించి,మాదక ద్రవ్యాల నివారణ పైన అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫ్రెషరీ ఆఫీసర్-చరిత మండల విద్యాధికారి బాలు నాయక్ సరస్వతి,డాక్టర్. రవి కుమార్ ఆలగడప పీహెచ్ సి డాక్టర్ మొయిద్ రూప ఐసీడీస్ సూపర్వైజర్ - వాణి, నజీమా బేగం మొహ్మద్ ,పద్మ, లీలా కుమారి, నాగమణి పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి ,ఇతర ఉపాధ్యాయులు గణేష్ రమణి ఆశ్రీత,కవిత,చిన రాయుడు, బ్లాక్ కో ఆర్డినేటర్-కవిత అంగన్వాడి టీచర్స్-సక్కు, భవాని తదితరులు పాల్గొన్నారు

# మత్తు పదార్థాల నివారణే లక్ష్యం : కలెక్టర్ సత్యశారద




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** మత్తు పదార్థాల నివారణే లక్ష్యంగా అధికారులు సమష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ తో కలిసి జిల్లా స్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించి, మాదక ద్రవ్యాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, నషా ముక్త్ భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగిస్తే వాటి వల్ల జీవితం ఏ విదంగా నాశనం అవుతుందనే వీడియోలను పాఠశాల, కళాశాల విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించాలని, ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలలో తప్పని సరిగా తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులను సూచించారు. వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా య-ువతలో చైతన్యం కల్పించాలని అన్నారు. జిల్లాలోని రైల్వే బస్సు స్టాండ్స్ ప్రాంతాల్లో తరచూ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారణపై కలెక్టర్ సత్య శారద సమీక్షిస్తూ, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల అమలు, రహదారి భద్రత చర్యలు, డ్రైవర్లకు అవగాహన కల్పించడం, అత్యవసర వైద్య సదుపాయాల ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నగరంలో ప్రధాన రహదారులకు ఇరు వైపులా ఫ్యూట్పాత్ లపై ఆక్రమణలను తొలగించాలని, పదునైన మలుపులో ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు, పోల్స్ ఏర్పాటు చేయాలని, భద్రకాళి జంక్షన్ నుండి ప్రధాన రహదారి నుండి వరంగల్ చౌరస్తా జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ జరిగిందని, విద్యుత్ స్తంభాలు వెంటనే మార్చాలని జిడబ్ల్యూ ఎంసీ, ఎన్ పిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే గుర్తించిన 33 ప్రాంతాల (బ్లాక్ స్పాట్లు) సరి చేయడానికి మరమ్మతు పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి ఈఈను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అధునాతన సాంకేతికతను ఉపయోగించాలని సూచించారు. వాహనాలకు, రహదారులకు క్రమం తప్పకుండా భద్రతా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు రోడ్ల పైన చిన్న చిన్న గుంతలను పూడ్చి , హెచ్చరిక బోర్డ్స్ ఏర్పాటు చేయాలని హైవేలలో స్పీడ్ కంట్రోల్ సీసీ కెమరాలను ఏర్పాటు చేయాలని, హైవేలలో రోడ్లకు ఇర-ువైపుల బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో జిల్లా లో మరణించిన 24 మంది కుటుంబాలకు భీమా అందేలా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాలు రవాణాపై పెట్రోలింగ్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ లో భాగంగా మాదక ద్రవ్యాల నివారణకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి ట్రాఫిక్ ప్రభాకర్, జెడ్పి సీఈఓ రామి రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డీఈఓ జ్ఞానేశ్వర్, జిడబ్ల్యూ ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డిఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఏసీపీ లు సంబంధిత శాఖల అధికారులు, ఇన్సూరెన్స్ కంపని ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్ఆర్ నాయకత్వంలో పేదలకు న్యాయం

## రైతు భరోసా పథకానికి రైతుల నుండి స్పందన: సిహెచ్ యాదయ్య



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య. యాదయ్య మాట్లాడుతూ:-రైతు భరోసా కార్యక్రమం ద్వారా మహేశ్వరం నియోజకవర్గంలోని అన్నదాతలకు న్యాయం జరుగుతోంది. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మరియు నియోజకవర్గ ఇంచార్జ్ కేఎల్ఆర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కేఎల్ఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేయడంలో ముందుంది. వారి సేవా దృక్పథం ప్రతి పేదవాడికీ సహాయం అందేలా చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని నమ్మకం ఉంది. ఇందిరమ్మ ఇచ్చిన పార్టీ అయిన కాంగ్రెస్ ఇప్పుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంగా మారి రైతులకు గౌరవం కల్పిస్తోంది,అని అన్నారు సిహెచ్ యాదయ్య పేర్కొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



**నేటి సాక్షి,వేమనపల్లి :** మండలంలోని మామడ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఇన్ఫోసిస్ సంస్థ హైదరాబాద్ వారి సహకారంతో స్కూల్ బ్యాగులను మాజీ జడ్పీటీసీ ఆర్.సంతోష్ కుమార్,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ తో కలసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నీల్వాయి మాజీ సర్పంచ్ గాలి మధు నాయకులు కాయిత తిరుపతి, పూర్ణ చందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ ఏసిపి ని కలిసిన రాష్ట్ర కన్వీనర్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ఇటీవలే హైదరబాద్ నుండి బదిలీ పై నూతనంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హనుమకొండ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ (ఏసిపి) గా పదవీ బాధ్యతలు చేపట్టిన నరసింహా రావుని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ముఖ్యంగా యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్, మత్తు పదార్థాలను, ఈ సమాజం నుండి తరిమికొట్టి బంగాళాఖాతంలో కలిపి మన యువతను కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడి పై ఉందని తెలుపుతూ మన కమిషనరేట్ పరిధిలో ఉన్నా యువత జీవితాలను కాపాడుకొనుటకు ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు ఏసిపి ని కలిసిన వారిలో చాతల్ల జ్యోత్స్న-సదానందం, రాష్ట్ర కన్వీనర్ ప్రగతిశీల తల్లితండ్రుల సంఘం (పిపిఎల్), ఎల్తూరి సాయి కుమార్ స్వే రోస్ స్టూడెంట్ యూనియన్ (ఎస్ఎస్యు) హనుమకొండ జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

## అధికారులతో సమీక్ష సమావేశం



**నేటి సాక్షి,వేమనపల్లి :** ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కుమార స్వామి అధ్యక్షతన ఉపాధి హామీ సిబ్బందికి,పంచాయతీ కార్యదర్శులకు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో వన మహోత్సవంపై పలు సూచనలు చేశారు. అన్ని గ్రామ పంచాయతీలలో పీటింగ్ పనులు ప్రారంభించాలని నాటే మొక్కల సంరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని అలాగే గ్రామ పంచాయతీల వారిగా మొక్కలు నాటే స్థలాలను ముందే గుర్తించాలని కోరారు. అదే విధంగా పారిశుధ్య కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి,ఏపీవో సత్య ప్రసాద్,ఈసి మధుకర్,సాంకేతిక సహాయకులు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి పార్టీ తీర్థం పుచ్చుకున్న సుగువాసి బాలసుబ్రమణ్యం



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** ఈరోజు విజయవాడ తాడేపల్లి లో వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి సమక్షంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సుబ్రహ్మణ్యం గారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగినది ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది రాజపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి గారు రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి గారు వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. జిల్లా కార్యవర్గ కార్యదర్శి జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి సుగవాసి శ్యామ్ కుమార్. జిల్లా టూరిజం కౌన్సిలర్ నెంబర్ కొత్తిమీర ప్రసాద్. వైయస్సార్సీపీ నాయకులు మడితాటి మల్ రెడ్డి పలువురు జగన్మోహన్ రెడ్డి గారిని కలవడం జరిగినది..

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## కార్వేటినగరం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గా వెంకటేష్



**నేటి సాక్షి కార్వేటినగరం:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గా యర్రమరాజుపల్లి గ్రామానికి చెందిన దుర్గ సముద్రం వెంకటేష్ (బాబు) నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మండల ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గా నియమించిన రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్వైజరీ కమిటీ సభ్యులు మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కళత్తూరు కృపాలక్ష్మి కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు జన్మ జన్మలకు వారికి రుణపడి ఉంటాను నాకు ఇచ్చిన బాధ్యతను గుర్తెరిగి మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి పార్టీని బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తాను అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో కృపా లక్ష్మి ని గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీతో విజయం సాధించేందుకు నా వంతు కృషి చేస్తానని చెప్పారు వైసిపి నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని తెలిపారు

## ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల ఎస్ఐ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన గీత జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## బొల్లినేని సుభాషిణి మృతి బాధాకరం

### ఎమ్మెల్యే పులివర్తి నాని



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం పరిధిలోని చెర్లోపల్లి పంచాయతీకి చెందిన కాంట్రాక్టర్ బొల్లినేని శుభగిరి భార్య బొల్లినేని సుభాషిణి మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని వారితో కలిసి బొల్లినేని సుభాషిణి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారా స్పోర్ట్స్ క్రీడాకారులుగా ఎదగండి

### దివ్యాంగులకు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గెలుపు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే ఏదైనా సాధించగలరని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగ క్రీడాకారులకు కల్పిస్తున్న ఉద్యోగాలు, రిజర్వేషన్లు, సౌకర్యాలపై దివ్యాంగులకు అవగాహన కల్పించేందుకు వచ్చే పట్టిన అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ఉండాలని అప్పుడే ఏదైనా సాధించగలరని తెలియజేశారు. ముఖ్యంగా దివ్యాంగులు క్రీడాకారులుగా ఎదగడం వలన పారాస్పోర్ట్స్ లో పాల్గొని ఉద్యోగాలు పొందవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం కూడా దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగాలు కల్పిస్తుందని తెలియజేశారు. అవగాహన పెంచుకుని దివ్యాంగులు క్రీడాకారులుగా ఎదగాలని కోరారు. దివ్యాంగులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను అందించడానికి సిద్ధంగా ఉన్నానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అథారిటీ క్రీడాకారులు జీవన్ కుమార్, కృష్ణమూర్తి, సురేష్, రామస్వామి, మోహన్, శ్రీనివాసులు, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ గ్రామీణలో ఉత్తమ ర్యాంకు సాధించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** స్వచ్ఛభారత్ గ్రామీణ్ లో జిల్లా ఉత్తమమైన ర్యాంక్ సాధించుటకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ గ్రామీణ్ జిల్లాస్థాయి శిక్షణకు కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణ త్రాగునీటి పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ ప్రతి సంవత్సరం గ్రామాల స్వచ్ఛత స్థాయిని అంచనా వేయడానికి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 ద్వారా పారిశుద్ధ్య ప్రమాణాల ఆధారంగా జిల్లాలకు ర్యాంకులను ప్రకటిస్తుందని, ఇందులో నాలుగు అంశాల ఆధారంగా పారిశుద్ధ్య అంశాలను సేకరించి జిల్లాల స్వచ్ఛత స్థాయిని సేవ స్థాయి పురోగతి, గ్రామాల్లో స్వచ్ఛత స్థితి , క్షేత్ర స్థాయిలో పరిశీలన, వ్యర్థ కేంద్రాల నిర్వహణ, పౌరుల అభిప్రాయాల సేకరణ వంటి అంశాలపై స్వతంత్ర ఏజెన్సీ సర్వే చేసి ర్యాంకులను ప్రకటిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆయా అంశాలను సమర్థవంతంగా నిర్వహించుటకు రాష్ట్ర స్థాయిలో ఎస్ బి ఎం కన్సల్టెంట్లకు ఇదివరకే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వారు మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బందికి శిక్షణ కల్పించాలన్నారు. ఒక గ్రామాన్ని ఆయా విభాగాల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ఎంపిక చేసుకొని ఆ గ్రామంలో ఆయా పారామీటర్లు అమలయ్యేలా చర్యలు తీసుకుంటూ వెయ్యి మార్కుల ప్రశ్నావళిని పూరించి సమర్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పరిశుభ్రత పెంపొందించడానికి బహిరంగ మల విసర్జనను నిర్మూలించడానికి అవగాహన కల్పించాలని, ఘన, ద్రవ వ్యర్థాలు సమర్థవంతంగా నిర్వహించే విధానాలు పద్ధతులు గ్రామీణ ప్రజలకు వివరించాలని, ప్రజలు పరి శుభ్రమైన జీవన శైలిని అవలంబించే విధంగా పరిశుభ్రత ప్రాముఖ్యత వివరించాలని, పరిశుభ్రత పాటించడానికి ప్రజల్లో మార్పు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత మెరుగు పడడంతో పాటు జిల్లా ప్రజల ఆరోగ్యం జీవన ప్రమాణాలు మెరుగు పడేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు జిల్లాలో ఇసుక సమస్య లేదని, ములుగు జిల్లాలోని ఎటునాగారం మండలం మానసపల్లి ఇసుక రీచ్ నుండి లబ్ధిదారులు మెట్రిక్ టన్నుకు రవాణా చార్జీలతో కలిపి సుమారు 550 రూపాయలతో పొందవచ్చని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 35 వేల తెల్ల రేషన్ కార్డుల సర్వే పక్షం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి డి ఎం హెచ్ ఓ సాంబశివరావు, జ్ఞానేశ్వర్,, డిడబ్ల్యూఓ రాజమణి, డిపిఓ, డి ఎల్ పి ఓ లు ఎంపీడీవోలు, ఏపీవోలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ సన్నబియ్యంలో కల్తీ నివారించాలి

### టిఆర్జిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దీరావత్ రవి నాయక్ డిమాండ్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపులు ద్వారా పేదలకు ఉచిత పంపిణి చేస్తున్న సన్న బియ్యంలో కల్తీ జరుగుతుందని రవినాయక్ విమర్శించారు. బుధవారం స్థానిక పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంవత్సరానికి 13 వేల కోట్ల రూపాయలతో రేషన్ షాపులద్వారా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామని ప్రగల్బాలు పలికే ప్రభుత్వ పెద్దలు, పథకం ఆరంభంలో గొప్పలు చెప్పుకున్నారు కానీ, నేడు సన్న బియ్యం పథకం ద్వారా అందిస్తున్న బియ్యంలో నాణ్యత లోపించిందని, పేదలకు కల్తీ బియ్యం ఇవ్వడంతో అ బియ్యం తినడానికి అనుకూలముగా లేనటువంటి పరిస్థితి నెలకొన్నదని సన్న బియ్యంలో పురుగులు రావడం, అన్నం సరిగా లేకపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిలో పేద ప్రజలు బహిరంగ మార్కెట్ లో అధిక ధరలకు బియ్యం కొనుగోలు చేసి తినవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టిఆర్జిఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధీరావత్ శ్రీను నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనవత్ శ్రీను నాయక్, జిల్లా నాయకులు చిట్టి బాబు, నాగునాయక్, రవీందర్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రం లోని పీఎం ఎంపీపీ ఎస్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు. ముందుగా ప్రాథమిక పాఠశాల లోని తరగతి గదులను సందర్శించి అక్కడున్న ఉపాధ్యాయులు, విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరానికి గాను ఎంత శాతం విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ అయిందని, కొత్త యూనిఫామ్స్ విద్యార్థులకు ఇచ్చారా, ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారనే వివరాలను ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో పాఠ్యాంశాలు చెబుతున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఉన్నత పాఠశాల లోని 6, 9వ తరగతు లను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠశాల ప్రాంగణం లో ని మధ్యాహ్న భోజనం వంట గది వద్ద వంటలు కలెక్టర్ పరిశీలించారు. అక్కడే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారుల హాజరు ను పరిశీలించి కేంద్రంలో అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసు కున్నారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, స్థానిక తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంఈవో రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని గిరిజన హాస్టల్ డార్మీటరీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిలా ఫలకాన్ని ఆవిష్కరించి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన హాస్టల్ భవనం పూర్తిగా నిరుపయోగంగా ఉందని నా దృష్టికి వచ్చిన వెంటనే 63 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయించి పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయించి మళ్ళీ ప్రారంభించుకున్నామని తెలిపారు. అతి త్వరలోనే గిరిజన వసతి గృహాన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రహరీ గోడ, ల్యాండ్ లేవలింగ్ చేయాల్సిన అవసరం ఉందని దీనికి త్వరలోనే ప్రతిపాదనలు పంపి మంజూరు చేయిస్తానని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో ఎక్కడా లేనన్ని గురుకుల పాఠశాలలు ఉన్నాయని అన్నారు. నియోజక వర్గంలోని అన్ని గురుకుల, కస్తూరిభా, మాడల్, ఆశ్రమ పాఠశాలల ప్రిన్సిపాల్స్ తో సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జిలను, కాస్మోటిక్ ఛార్జిలను పెంచిందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు, అధికారులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ఫలితాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు నిబద్ధత తో పని చేసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధించగలమని పేర్కొన్నారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రం శివునిపల్లి లోని వ్యవసాయ మార్కెట్ నందు 2 కోట్ల 12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆధునిక బిగ్ కవర్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తుందని, అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే 1లక్షా 4వేల కోట్లు వ్యవసాయ రంగానికి ఖర్చు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలని, రైతులను రుణ విముక్తులను చేయాలని అనేక రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వెల్లడించారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్, 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల పంట రుణ మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఒకే ఆర్థిక సంవత్సరంలో ఇంత పెద్ద మొత్తంలో రుణ మాఫీ చేయడం రికార్డు అని తెలిపారు. గడిచిన 9రోజులలో సుమారు 60లక్షల మంది రైతులకు 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా పంట పెట్టుబడి సాయన్ని అందించిన ఘనత ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని కొనియాడారు. దింతో పాటు సన్నాలు పండించే రైతులను ప్రోత్సాహించడని క్వింటాకు 500బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. వీటితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల ఉచిత విద్యుత్, రాష్ట్రంలోని పేద కుటుంబాలకు రేషన్ షాప్ ల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. రానున్న రోజులలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటామని, ప్రతిపక్షాల నోరు ముయించే విధంగా చేసి చూపెడుతామని స్పష్టం చేశారు. ఇన్ని రకాల ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు చౌక బారు విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. రైతు రుణ మాఫీ పై బీజేపీ చేస్తున్న విమర్శలు చుస్తే చేతకాని సన్నాసులు మాట్లాడే మాట్లాలాగా అనిపిస్తున్నాయని ఏద్దేవ చేశారు. దేశంలో బీజేపీ అధికారంలో ఉన్న ఒక్క రాష్ట్రంలో రైతు రుణ మాఫీ చేశారా అని ప్రశ్నించారు. బీజేపీ, బిఆరఎస్ పార్టీలు అధికారంలోకి రావాలని ఒకరు, అధికారం కోల్పోయమని ఇంకొకరు అసహనంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో వెంకన్న, డిటిడివో ప్రేమకళ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎమ్మార్వో, ఎంఈవో, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, ప్రజలు కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.